ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురు వారం, మార్చి 25, 2010
పదకొండవ సమావేశము, సంపుటము III, నంబరు.6
వికృతి నామ సంవత్సర చైత్ర శు. 10

**THURSDAY, THE 25TH MARCH, 2010**

**ELEVENTH SESSION, VOLUME III, NO.6**

**4 CHAITRA, 1932 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## గురు వారం, మార్చి 25, 2010

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. ప్రత్యేక ప్రస్తావన ః

4. అర్జీల సమర్పణ ః

5. అర్థ గంట చర్చ ః
   విషయం : రక్షిత నీటి సరఫరా పథకాలకు సంబంధించి.

6. ప్రభుత్వ బిల్లులు ః
   విషయం: i) 2009, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు.
   (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)
   ii) ఆంధ్రప్రదేశ్ క్రీడల అథారిటీల (సవరణ) బిల్లు.
   (ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

7. లఘుచర్చ ః
   విషయం : ఓబుళాపురం, బయ్యారం గనుల ప్రత్యేక నిర్దేశంతో ప్రభుత్వ మైనింగు విధానం గురించి.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010, మార్చి 25 వ తేది, గురువారం**
పదకొండవ సమావేశపు పద్ధెనిమిదవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానం అనుమతి గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని అవుకు మండలం చెర్లోపల్లె గ్రామ రైతుల భూములను పలుకుబడిన వ్యక్తులు అన్యాక్రాంతం చేసిన విషయంపై వాయిదా తీర్మానం క్రింద చర్చకు అనుమతించాలని కోరుతున్నాను. మీ జిల్లాలోనే జరిగింది. I didn't give notice on this point. కాని జనరల్‌గా చెబుతున్నాను.

MR.CHAIRMAN: Yes, I have received an Adjournment Motion from you regarding leasing of lands belonging to ryots without their knowledge in Kurnool District for mining resulting in refusal of loans by the Banks and the same has been disallowed. There is a Short Discussion on Mining Policy today and we will club this subject with it and you can participate in the discussion and you can offer your useful suggestions over the subject to the Government for its consideration.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని అవుకు మండలం చెర్లోపల్లె గ్రామ రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నారు. అన్యాక్రాంతం చేసిన వాళ్లు కాస్త పలుకుబడిన వ్యక్తులు కాబట్టి ఈ అంశాన్ని సభలో చర్చిస్తే కొన్ని విషయాలు వెలుగులోకి రావడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కూడా చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది. Dispel కావాలని నా కోర్కె. ఇటువంటి అంశాలపై చర్చ పత్రికలలో జరుగుతున్నాయి. అలా పత్రికలలో చర్చ జరగకుండా, సభలో చర్చించి పరిష్కార మార్గాన్ని ఎన్నుకుంటే, అటు రైతులకు ఇటు ప్రభుత్వానికి ఉపయోగం కాబట్టి చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు (ఖమ్మం) : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పిన అంశం మీదనే మేము కూడా వాయిదా తీర్మానాన్ని ఇచ్చాం.

(INTERRUPTIONS)

దీని మీద చర్చ జరగాలనీ, ప్రభుత్వం కూడా స్పందించాలని కోరుతున్నాం.

MR. CHAIRMAN: I have already told you that we will club this subject with the Mining Policy. మైనింగ్ మీద చర్చ ఉంది కాబట్టి అప్పుడు మాట్లాడండి.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావుః అధ్యక్షా, దీనిలో లోతైన చర్చ జరగాలి. ఇది మైనింగ్‌కు సంబంధించింది కాదు.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి "బక్క రైతు డొక్క చీల్చిన లీజు మారాజులు" అనే శీర్షిక క్రింద పత్రికలలో వచ్చిన క్లిప్పింగ్‌లను ప్రదర్శించసాగారు)

మిస్టర్ ఛైర్మన్ ః మైనింగ్‌కు సంబంధించినదే ఇది కూడా.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) ః అధ్యక్షా, మైనింగ్ పాలసీ వేరు, భూముల అన్యాక్రాంతం వేరు.

మిస్టర్ ఛైర్మన్ ః రెండు అంశాలను కలిపి చర్చించండి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి ః అధ్యక్షా, మైనింగ్ అనేది చాలా లోతైన సబ్జెక్టు. నిన్న, ఈరోజు దీని మీద పరస్పర విరుద్ధమైన కథనాలు పత్రికలలో వస్తున్నాయి కాబట్టి వీటన్నింటిని పరిశీలించాల్సిన అవసరము ఉంది కనుక మేము ఇచ్చిన వాయిదా తీర్మానం మీద చర్చకు అనుమతించాలని కోరుతున్నాం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, దీని మీద హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావుః అధ్యక్షా, దీనిలో ప్రభుత్వం క్లీన్‌గా ఉందనే విషయాన్ని నిరూపించుకోవాలి కాబట్టి చర్చకు అనుమతించండి.

మిస్టర్ ఛైర్మన్ ః మంచిది.

(ఈ సందర్భంలో తెలుగు దేశం సభ్యులు కర్నూలు జిల్లా రామాపురం భూములపై చర్చ జరగాలంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావుః అధ్యక్షా, తక్షణమే చర్చకు అనుమతించాలి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః (శ్రీ పోట్ల నాగేశ్వర్ రావును ఉద్దేశించి) మైనింగ్ దాని మీద చర్చ జరిగేటప్పుడు దీనిని కూడా కలిపి చర్చించండి.

(రెండు కలిపితే సమయం సరిపోదంటూ శ్రీమతి మసాల పద్మజ, శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి, శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ ఇతర తెలుగు దేశం సభ్యులు దీని మీద హౌస్ కమిటీ వేయాలని కోర సాగారు.)

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు సంబంధిత మంత్రి గారు కూడా సభలో లేరు. ఇప్పుడే అంటే ఎలా?

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: అధ్యక్షా, నాలుగైదు సంవత్సరాలు పడుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : మైనింగ్ గురించి చర్చించే సందర్భంలో సంబంధిత మంత్రి గారు ఉంటారు కాబట్టి అప్పుడు ఈ అంశాన్ని కూడా కలిపి చర్చిద్దాం. సమయాన్ని నేను అడ్జస్ట్ చేస్తాను. అందరూ దయచేసి కూర్చొండి. Let us save the time. సభ్యులందరూ ఇదే విషయాన్ని చెబుతున్నారు కాబట్టి మంత్రి గారు ఉన్నప్పుడు మాట్లాడితే అర్థం ఉంటుంది.

Sri M. Lakshminarayana : Sir, Mining is different from leasing.

మిస్టర్ ఛైర్మన్ : క్లబ్ చేయండి పర్వాలేదు. నేను సమయాన్ని అడ్జస్ట్ చేస్తాను. కర్నూలు లీజు భూముల మీద ఒకళ్లు మాట్లాడండి. ఓఎంసీపై మరొకరు మాట్లాడండి.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

Mr. Chairman : Question No. 161 is postponed at the request of the Member. Now Q.No. (3546) 162

<u>కాకతీయ సిమెంటు వారికి గనుల లీజు</u>

ప్ర. సెం. 162 (3546)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (నల్గొండ, వరంగల్, ఖమ్మం) ;

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాసం, పట్టణ భూగరిష్ట పరిమితి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) నల్గొండ జిల్లాలో గనుల త్రవ్వకం కోసం కాకతీయ సిమెంటు తీసుకున్న అటవీ భూమికి బదులుగా ఇచ్చిన పరిహార భూమి ఇదివరకే అది అసైన్డ్ భూమి అయిన విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, కాకతీయ సిమెంటుకు ఇచ్చిన మైనింగ్ లీజును రద్దు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

రెవిన్యూ శాఖా మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాద రావు) :

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు బాగా ప్రిపేరై వచ్చి చక్కగా మాట్లాడతారనేది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. I am sorry to say that an incorrect information has been furnished to you by your officials. దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి

ఇస్తున్నాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి దయచేసి పరిశీలించమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అప్పుడే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. 1948వ సంవత్సరంలో ఇనాం అబాలిషన్ యాక్ట్ వచ్చిన తరువాత 1381 ఎకరాల నెమలిపురి బ్లాక్‌ను అటవీ భూమి క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. 1955 అటవీ చట్టం వచ్చిన తరువాత that area of 1381 acres is declared as protected forest area under Sec. 24.

ఉ. 10.10

అది పార్ట్ ఆఫ్ నెమలిపురి ఫారెస్ట్ బ్లాక్ రెవెన్యు ఏరియా అది. రెవెన్యూ అధికారులు దానిని ఫారెస్ట్‌కి ఇవ్వడం వల్ల ఫారెస్ట్ బ్లాక్ కింద డిక్లేర్ అయింది. 1980లో Forest Conservation Act వచ్చిన తరువాత అదే ప్రాంతంలో ప్రభుత్వం అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది. అంటే ఇంప్రూవ్‌మెంట్స్ క్వారీ అవుట్ చేశారు, అటవీ ప్రాంతంలో పెర్క్యులేషన్ ట్యాంకులను కట్టారు. అటువంటి ప్రభుత్వ భూమిని కాకతీయ సిమెంట్స్ వారు అఫోర్‌స్టేషన్ భూమికింద మీ భూమిని మీకే అప్పజెప్పారు. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా? 300 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికి అప్పజెపితే ఆ representation మీద ప్రభుత్వం మైనింగ్ లీజును రెక్టిఫై చేసింది. అంటే the renewal itself is void against the procedure. వాళ్లు మీ భూమిని మీదే అని చెప్పే కారణాలేమిటి? అసలా భూమిని రెవెన్యూ రికార్డులలో తారుమారు చేసి, ప్రభుత్వ భూమిని ఇతరుల భూమి అని చెప్పడానికి కారణాలేమిటి? వాస్తవాలను వెలికి తీసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా, ప్రభుత్వం తరఫున ఈ ప్రశ్నలకు తగిన సమాచారం సభముందు ఉంచుతారా అని మంత్రిగారిని కోరుతున్నాను. 1381 ఎకరాల భూమి యొక్క ప్రస్తుత పరిస్థితి ప్రభుత్వానికి తెలుసా అని కూడా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సభ్యుల అభిప్రాయంతో నేను ఏకీభవించడం గానీ, వ్యతిరేకించడం గానీ చెయ్యలేను గానీ, నా వద్ద ఉన్న సమాచారం, సభ్యులు అడిగేదానికి చాలా భిన్నంగా ఉన్నది. కింద స్థాయి అధికారులు తప్పు చేశారని గౌరవ సభ్యుల అభిప్రాయం .

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : గతంలో మంత్రిగారు రికార్డులను కాల్‌ఫర్ చేసినప్పుడు, అప్పుడు ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు అబ్జెక్షన్స్ రేయిజ్ చేశారు. కాకతీయ సిమెంట్స్ వారు ఈ భూమిని తీసుకోవడం కరక్ట్ కాదు, ఫారెస్ట్ భూమి, అని ఫైల్ లో వ్రాయడం జరిగింది. ఏమి జరిగిందనే విషయంలోకి నేను వెళ్లను. మంత్రిగారు సరైన సమాచారము తెప్పించుకొని సమాధానమిస్తారని నాకు తెలుసు. కానీ మీకు సరైన సమాచారం ఇవ్వలేదు. I will not find fault with you, but I am bringing only to your kind notice the vital information which is available with me. I once again appeal to the Government kindly to call for the relevant records and documents, examine and to initiate necessary action thereon.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నా దగ్గర ఉన్న సమాచారమే కరక్ట్ అని నేను సమర్థించుకోను. అల్టిమేట్‌గా మేమందరమూ ప్రభుత్వ భూములను రక్షించుకోవడం అవసరం గనుక, ఇది సిసిఎల్‌ఏ లాంటి వారితో గానీ, లేదా వారు డైరెక్ట్ చేసినటువంటి సీనియర్ అధికారులతో గానీ దర్యాప్తు జరిపించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, మరొక్క మాట మంత్రిగారికి చెప్పదల్చుకున్నాను. నల్గొండ, ఖమ్మం జిల్లాలలోని ఫారెస్ట్ భూములను కూడా ప్రైవేటు వ్యక్తులు ముఖ్యంగా సిమెంటు కంపెనీవారు ఫెన్సింగ్ పెట్టుకొని వాళ్ల భూములని చెబుతున్నారు. మంత్రిగారు దయచేసి ఆ విషయాలను కూడా విచారించవలసిందిగా కోరుతున్నాము. లేదా ఒక సభా సంఘాన్ని వేయండి. మేము మా తరఫున ప్రభుత్వానికి సహాయ సహకారాలను అందచేస్తాము. We will help you in protecting the Government land మేము కోరేదేమంటే దయచేసి ఈ విషయమ్మై ఒక సభాసంఘాన్ని వేయండి, వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తాము.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః గౌరవ సభ్యుల దృష్టిలో ఉన్న విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి మాకు పంపినట్లైతే వెంటనే దర్యాప్తు జరిపిస్తాము. పైన పేర్కొన్న పర్టిక్యులర్ విషయమ్మై వెంటనే సీనియర్ అధికారులను పంపించి దర్యాప్తు జరిపించి, నిజానిజాలు నిర్ధారించిన తదుపరి తగు చర్యలు తీసుకోవడమవుతుంది.

<u>ఇందిరా క్రాంతి పథకం కింద ఋణాలు</u>

ప్ర.నెం. 168 (3766)

సర్వశ్రీ కచ్చా జార్జి విక్టర్ (అసెంబ్లీ), ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ;

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, ఇందిరా క్రాంతి పథకం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఇందిరా క్రాంతి పథకం క్రింద మహిళలకు పావలా వడ్డీ క్రింద ఋణాలను పంపిణీ చేసేందుకోసం నిధులను విడుదల చేయడంలో జాప్యం జరుగుతున్న విషయం వాస్తవ మేనా ;

ఆ) అయితే, విడుదల చేయాల్సిన నిధుల వివరాలు ఏమిటి; ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విడుదల చేసిన నిధుల మొత్తం ఎంత ;

ఇ) మిగిలిన నిధులను ఎప్పటిలోగా విడుదల చేయడమవుతుంది ?

గ్రామీణాభివృద్ధి, ఇందిరా క్రాంతి పథకం శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత కుమార్) :

అ) అవునండీ,

పావలా వడ్డీ పథకం క్రింద, ఆరు నెలలకు ఒక్కసారి వడ్డీ సబ్సిడీని చెల్లించడమవుతుంది. (అంటే సవంత్సరంలో రెండుసార్లు ఏప్రిల్, అక్టోబరు నెలలో బడ్జెటులో నిధుల లభ్యతను బట్టి సక్రమంగా తిరిగి చెల్లిస్తున్న అర్హులైన స్వయం సహాయక బృందాలకు నిధులను విడుదల చేయడమవుతున్నది.)

ఆ) 2009-10 సంవత్సరంలో వడ్డీ సబ్సిడీ నిమిత్తం రూ. 549.49 లక్షల మొత్తాన్ని చెల్లించడమవు తుంది.

2009-10 సంవత్సరంలో పావలా వడ్డీ పథకం క్రింద వడ్డీ సబ్సిడీ నిమిత్తం బడ్జెటులో రూ.200.00 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. ఇందులో డ్వాక్రా బృందాలకు మొదటి అర్థ సంవత్సరం చెల్లింపును చెల్లించే నిమిత్తం ఇదివరకే రూ.100.00 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది.

ఇ) రూ. 449.48 లక్షల మొత్తానికి గాను అత్యవసర ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు ఇదివరకే పంపడ మయింది. (అంటే 2009-10 బడ్జెటు అంచనాల నుండి రూ.100.00 కోట్లు, అదనపు మొత్తం రూ. 349.48 కోట్లు).

శ్రీ కచ్చా జార్జి విక్టర్ : అధ్యక్షా, పావలా వడ్డీ కింద వచ్చే ఏరియర్స్‌ను సంవత్సరానికి రెండు సార్లు చెల్లిస్తున్నామని అన్నారు. అయితే, ఈవిధంగా చేయడం వల్ల సక్రమంగా చెల్లిస్తున్నవారికి కూడా ఆలస్యం అవడం వల్ల బ్యాంకులలో రూపాయి నుండి 1.25పై. వరకూ అదనపు వడ్డీని వసూలు చేస్తున్నారు. దీనిని రెగ్యులర్ చేసి ఏ నెలకు ఆ నెల చెల్లించినట్లైతే అదనపు వడ్డీని వసూలు చేసే అవకాశముండదు. ఇప్పటికే అదనపు వడ్డీలను వసూలు చేయడం జరిగింది. రీయంబర్సుమెంటుకు ఏదైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా, లేదా ఎప్పటికప్పుడు చెల్లించే ఏర్పాటు చేస్తున్నదా అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

ఇప్పటికే సంవత్సరంలో వంద కోట్లు రిలీజ్ చేశామని మంత్రిగారు చెప్పారు. ఇంకా వంద కోట్లు రిలీజ్ చెయ్యవలసి ఉన్నది. ఇంకా మనకు నాలుగు రోజులు ఉన్నది. ఈ ఆర్థిక సంవత్సరం మరో నాలుగు రోజులలో ముగియబోతోంది. ఆ సొమ్మును కూడా త్వరలో రిలీజ్ చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్: ఏఏ సంఘాల వారు సక్రమంగా చెల్లింపులను చేస్తున్నారో వారికే ఈ పావలా వడ్డీ రుణాలను మంజూరు చేయడం జరుగుతున్నది. దీనిలో అమలు జరుగుతున్న తీరుతెన్నులు చూస్తే బ్యాంకు వాళ్లు మామూలుగా ఛార్జ్ చేసే వడ్డీ ఒక బ్యాంకుకు మరో బ్యాంకుకు కొద్దిగా తేడా ఉన్నది. సుమారుగా 9 నుండి12 శాతం వరకు వేరియేషన్ ఉన్నది. స్వయం సహాయక సంఘాలు సక్రమంగానే కడుతున్నాయి. పావలా వడ్డీకి సంబంధించినంతవరకూ ఆలస్యం కావడం లేదు. సబ్సిడీ అమౌంట్‌కి సంబంధించి పదకొండు శాతం వాళ్లు కడితే, మూడు శాతానికి ఎంతయితే ఎక్కువవుతోందో దానిని ప్రభుత్వం రీయంబర్సుమెంట్ చేయడం జరుగుతోంది. ఈ మధ్యకాలంలో కొన్ని విషయాలు మా దృష్టికి వచ్చిన మేరకు గడచిన మాసం నుండి ఆన్‌లైన్ ఎస్ఎమ్ఎస్ ద్వారా చేయడం జరిగింది. ఇంతకుముందు పావలా వడ్డీకి సంబంధించిన సబ్సిడీలను గ్రామ సంఘాలను in total ఇస్తూ ఉండేవాళ్లము. దానిని గ్రామ సంఘం ఆయా స్వయం సహాయక గ్రూపులకు ఇస్తూ ఉండేది. ఆ రకంగా కాకుండా ఏఏ SHGలు సక్రమంగా పనిచేస్తున్నాయో వాళ్ల అకౌంట్‌కి డైరెక్ట్‌గా సబ్సిడీ చేరేలాగా ఆన్‌లైన్ విధానాన్ని ఇప్పటికే చేపట్టడం జరిగింది. సభ్యులు అడిగిన మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే మిగతా వంద కోట్ల రూపాయలను కూడా జమ చేయడం జరుగుతుంది. 2009-10 ఆర్థిక సంవత్సరంలో దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ఇవ్వాలని స్వర్గీయ డా. రాజశేఖర రెడ్డి టార్గెట్ పెట్టడం జరిగింది. 2004 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నుండి ఎన్నికలు అయ్యేవరకు దాదాపు రూ.1800 కోట్లను స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ఏర్పాటయితే , కేవలం 2009-10 సంవత్సరానికే తొమ్మిది వేల కోట్ల రూపాయలను టార్గెట్ పెట్టుకోవడం జరిగింది. సెప్టెంబరులో రాజశేఖరరెడ్డి గారు చనిపోవడం, తరువాత వరదలు, ప్రాంతీయ విభేదాలు, కరవు పరిస్థితులు వంటి పలు కారణాలవల్ల బ్యాంకు లింకేజీ బాగా వెనుకబడింది. జనవరి,

ఫిబ్రవరి, మార్చి మాసాలను ఒక డ్రైవ్ కింద చేపట్టి, జనవరి వరకూ తీసుకుంటే కేవలం నలభై శాతం మాత్రమే ఈ టార్గెట్‌ను ఎఛీవ్ చేసుకోవడం జరిగింది. ఈ మూడు మాసాలలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టి దాదాపు డెబ్భై ఎనిమిది శాతానికి పెంచడం జరిగింది. రాబోయే నాలుగు రోజులలో చూస్తే ఈ టార్గెట్ ఎనభై శాతం కంటే పెరిగే పరిస్థితి కనబడుతోంది. దాదాపు నాల్గైదు వేల కోట్ల రూపాయలు ఈ ఫిబ్రవరి, మార్చి మాసాలలో ఇచ్చిన లింకేజి కూడా కనబడుతోంది. ఆరు మాసాలలోపు అంటే – వారికి ఇచ్చిన గడువు లోపల సక్రమంగా తిరిగి కట్టిన తరువాత పావలా వడ్డీ సబ్సిడీ ఎలిజిబిలిటీ వస్తుంది. It is a continuous process. ఇందులో ఎక్కడా అలసత్వం, అలక్ష్యం చేసే ప్రసక్తే లేదని ఛైర్మన్ గారి ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

**VACANT POSTS IN IRRIGATION DEPARTMENT**

Q. No. 163 (3988)

SRI GUNDUMALA THIPPE SWAMY (ANANTHAPUR),

Will the Minister for Major and Medium Irrigation be pleased to State:

A) Whether it is a fact that there are number of vacant posts in the Engineering and Technical Divisions of the Irrigation Department;

B) if so, the details thereof;

C) the action being taken to fill-up the above vacant posts; and

D) whether there is any proposal to sanction additional posts in the same Divisions?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI P. LAKSHMAIAH) :

A) Yes Sir,

B) The vacancies in the cadre of Chief Engineers 2, Superintending Engineers 23, Executive Engineers 103, Deputy Executive Engineers 40, Assistant Executive Engineer/Assistant Engineers 2517 and Technical Officers 226.

C) The vacant posts of Chief Engineers, Superintending Engineers, Executive Engineers and Deputy Executive Engineers are proposed to fill up by way of promotions and action is being taken to fill up the vacant posts of Assistant Executive Engineers/Assistant Engineers by direct recruitment through APPSC.

D) No Sir.

ఉ. 10.20

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, చాలా ఖచ్చితమైన సమాచారం ఇచ్చారు. సి.ఇ.లు, ఎస్.ఇ.లు, డి.ఇ.లు మొదలైన పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? అదేవిధంగా, గత 15 సంవత్సరముల నుంచి, ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఎన్ని పోస్టులను భర్తీ చేశారు, ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారో వివరించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా సుదీర్ఘమైన అనుబంధ ప్రశ్న వేశారు ప్రతి సంవత్సరం ఎన్ని పోస్టులను భర్తీ చేశారని. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు, 1978 - 84 సంవత్సరముల మధ్య కాలంలో 3,971 పోస్టులు ఎంపిక చేయబడగా 2,481 మంది మాత్రమే విధులకు హాజరయ్యారు. 1985 - 89 నాలుగు సంవత్సరములకు 353ని నియమించగా ఇందులో 270 మంది విధులకు హాజరయ్యారు. 1993-94 సంవత్సరంలో 299 మందిని నియమించగా 230 మంది మాత్రమే విధులకు హాజరయ్యారు. అదేవిధంగా 1995-2001 ఈ మధ్య కాలంలో 299 ని నియమించగా ఇందులో 230 మంది విధులకు హాజరయ్యారు. 2004-08 నుంచి ఈ నాలుగు సంవత్సరాలలో 2,240 మందిని నియమించగా 1,971 మంది విధులకు హాజరయ్యారు. దీనితోపాటుగా దాదాపు ప్రభుత్వం 2,233 పోస్టులను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నది. దీనిలో 3-06-2008న అదేవిదంగా 18-09-2007న 661, 136 ఈ ఉద్యోగాలకు సంబంధించి మొత్తం 797 పోస్టులకు నోటిఫికేషన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా ఇవ్వబడింది. అదేవిధంగా 04-07-2009న 136 అన్‌ఫిల్డ్ వేకెన్సీస్ ఫిలప్ చేయడానికి నోటిఫికేషన్ ఇచ్చారు, మొత్తం పోస్టులు 933. మరొక 1300 ఉద్యోగాలను నియమించడానికి the file is under circulation and we will fill up 2233 posts as against the vacancies of 2500.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, ప్రస్తుత ప్రశ్నకు సంబంధించినది కాదు కానీ, గతంలో మంత్రిగారికి ఒక ప్రశ్న వేసినప్పుడు వివరాలతోపాటు, నీటిపారులదలకు సంబంధించి 1957 నుంచి, ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమ జిల్లాలకు సంబంధించిన వివరాలన్నీ పంపిస్తామన్నారు. అవి నాకు రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : వారికి కూడా ఒక కాపీ ఇవ్వండి. Kindly send a copy to Sri Krishna Reddy, Sri P. Nageswara Rao and other members also.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మా లక్ష్మయ్యగారు చాలా ధైర్యంగా ఉన్నారు because I know him since quite a long time. కనీసం జలయజ్ఞం వంటి ప్రోగ్రామును పెట్టుకుని ఆయన ఇచ్చిన సమాధానంలోనే చూడండి, ఇద్దరు చీఫ్ ఇంజనీర్లను, 23 ఎస్.ఇ.లు, ఆల్‌మోస్ట్ పెద్ద పెద్ద ప్రాజెక్టులకు సంబంధించి 103 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేరు. డిప్యూటీ ఎఇలు కూడా లేరు. ఇవన్నీ ప్రమోషన్ల ద్వారానే కావాలి. ఇన్ని పోస్టులను పెట్టుకుని, ఇంత పెద్ద జలయజ్ఞం కార్యక్రమానికి సంబంధించి, ఇన్ని వేల కోట్ల రూపాయలు అవినీతి జరగకుండా, దుర్వినియోగం జరగకుండా ఖర్చు పెట్టవలసి ఉంటుంది. కానీ గ్రౌండ్ లెవెల్‌లో సూపర్ వైజింగ్ స్టాఫ్, అడిషనల్ స్టాఫ్, సూపరింటెండింగు ఇంజనీర్ల దగ్గర నుంచి ఖాళీలు పెట్టుకుని ఉన్నారు. అందుకనే మీ ప్రోగ్రాం నత్తనడకన నడుస్తున్నది, స్పీడప్ కావడం లేదు. ఐదు సంవత్సరాలలో, పది సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామంటే, 20 శాతం, 30 శాతం మాత్రమే అవుతోంది. You are lagging behind. దయచేసి, మీ ధైర్యాన్ని ఇంకా కూడబెట్టుకుని, రిక్రూట్ మెంట్ త్వరగా చేసి, ప్రమోషన్లు ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకుంటే, కొంత న్యాయం జరుగుతుంది. దీనివల్ల వ్యవసాయ రంగంలో రైతాంగానికి నీళ్లు ఎక్కువగా ఇవ్వడానికి, ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయడానికి, ఆందోళనలు తగ్గించడం ఉద్యోగులకు వెంటవెంటనే ప్రమోషన్లు మొదలైన వాటికి సంబంధించి తగిన ప్రయత్నం చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు పెద్ద లిస్టు ఇచ్చారు. ఇందులో అవినీతి ఆరోపణలకు సంబంధించి సస్పెండ్ అయిన వాళ్లు ఉన్నారా, లేకపోతే వదిలి పెట్టి ఇచ్చారా? మొన్న చెప్పిన

సమాధానంలో 80 మందిని సస్పెండ్ చేశాము అనే విధంగా ఉన్నది. మా రిక్వెస్ట్ ఒక్కటే, ఈ రోజున ఎంతో ప్రతిష్టాత్మకమైన జలయజ్ఞం అనే కార్యక్రమాన్ని చేపట్టి, రిక్రూట్‌మెంట్ లేకుండా, ఒక ప్రక్కన అవినీతి ఆరోపణలతోనే చాలామంది అధికారులు సస్పెన్షన్‌లో ఉంటున్నారు. ఈ కార్యక్రమాలు నత్తనడకన నడవడానికి ఇదే కారణం. కాబట్టి వీటివలన ఏ ప్రాజెక్టు పూర్తి అవడం లేదు. పేరుకు ఇన్ని ప్రాజెక్టులు తీసుకున్నారు కానీ, ఏ యొక్క ప్రాజెక్టు పూర్తికాకపోవడం వలన నష్టం జరుగుతున్నదని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ రోజున ఏ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వలన, ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. కావున తక్షణమే ఈ రిక్రూట్‌మెంట్‌ను చేపట్టేందుకు, తగిన చర్యలు తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, ఈరోజున ఇరిగేషన్ డిపార్టుమెంట్లో, మరియు చాలా డిపార్టుమెంట్లో అధికారులు లేరు, ఇరిగేషన్ డిపార్టుమెంట్లో రిక్రూట్‌మెంట్ లేకుండా, వీళ్లు ఇంత జలయజ్ఞం చేసుకుని, కాంట్రాక్టర్లకే అప్పచెప్పి, వాళ్లే ఎస్టిమేట్ వేసుకుని రావడానికి ఇదే కారణం. అందుకని తక్షణమే రిక్రూట్ మెంట్ జరగాలి. లేకపోతే దీని పేరు చెప్పి, కాంట్రాక్ట్ ఎవరికైతే వస్తుందో, వాళ్ళనే ఎస్టిమేట్ వేసుకు రండని, 10 కోట్లు, కానీ, 100 కోట్లు కానీ ఎంతైతే అని చెపుతున్నారు. అంత, కనుకనే ఈ రాష్ట్ర ప్రభుత్వంలో దానిమీదనే ఎక్కువ అవినీతి జరుగుతోంది. తక్షణమే రిక్రూట్‌మెంట్ చెయ్యాలి, ఈ రాష్ట్రంలో అవినీతిని ఆపాలని, జలయజ్ఞం పనులను త్వరితంగా పూర్తి చెయ్యాలని మా డిమాండ్.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా, 'ఇంజనీర్ల ఖాళీ పదవులను పూర్తి చేసేందుకు చర్య తీసుకోవడమవుతున్నది 'ఇది భవిష్యత్ కాలంలో చెప్పారు. వర్తమాన కాలంలోకి రావాలని, ఎప్పటిలోగా ఖాళీలు పూర్తి చేస్తారో, ఖాళీలు పూర్తి చేయకపోతే వచ్చే నష్టం ఏమిటో ఇంతకుముందే గౌరవ సభ్యులు చెప్పారు. కాబట్టి ఈ ఖాళీలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో దయచేసి చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : 'తీసుకోబడుతున్నది' అంటే జరిగింది, జరుగుతున్నది. తీసుకోబడుతుంది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అది కాదు సార్... తీసుకోబడుతున్నది అంటే ఎప్పుడు తీసుకుంటారో.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పువ్వాడ నాగేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు మొదట సమాధానం చెప్పి, ఆ తరువాత మిగతా వాటికి చెపుతాను. ప్రమోషన్లు వెనువెంటనే ఉండాలనే అంశాన్ని గురించి ప్రస్తావించారు. ఇది ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచించే, 2004 నుంచి ఈ ప్రక్రియను గతంలో ఎన్నడూ లేనివిధంగా, సుప్రీంకోర్టులో వున్న అంశాన్ని కూడా దృష్టిలో ఉంచుకని, ఇన్‌ఛార్జ్ ప్రమోషన్ల పేరిట, త్వర త్వరగా ఇచ్చే కార్యక్రమం, ఎలిజిబులిటీ వచ్చిన వెంటనే పదవులు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాము. ప్రస్తుతం ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కోర్టు కేసులు, మిగతా ఇబ్బందులు, ట్రిబ్యునల్‌లో ఉన్న కేసులు మొదలైన వాటి వలన ఉన్నాయి. అయినప్పటికీ ఇన్‌ఛార్జ్ ప్రమోషన్ల పేరిట సుప్రీం కోర్టులో తీర్పు వచ్చేలోగానే, ఇప్పటివరకూ ఈ 5 సంవత్సరాలలో అనేక సందర్భాలలో వారికి న్యాయం చేశాము అనే మాటను మీకు తెలియజేస్తున్నాను. Some technical diversions are there. దాని గురించి ఏ మాత్రము లేదు. ధైర్యంగా ఉండేవిధంగా చేసినట్లయితే, పనులు వేగంగా జరుగుతాయని సభ్యులు చెప్పారు. వారి సూచనను తప్పకుండా పరిగణనలోనికి తీసుకుంటాము. సభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు చెప్పినట్లు సస్పెన్షన్లు ఇందులో ఉన్నాయా అని

అన్నారు. కేవలం రిటైర్‌మెంట్ వేకెన్సీలకే సమాధానం చెప్పాను. In due course of period, soon after the directions have come from various Courts such as Tribunal, Hon'ble Supreme Court of India and other forums, the Government would take necessary action to fill the vacancies.

ఉ. 10.30

అవన్నీ కేవలం రిటైర్‌మెంట్ వెకెన్సీలు అని సమాధానం చెప్పాను . ఈ మధ్యకాలంలో వచ్చిన సంఖ్య 25 నుండి 30 వరకు ఉన్నట్లుగా ఉంది . అది కూడా సబ్జక్ట్ టు వెరిఫికేషన్, అవి ఇందులో ఇన్‌క్లూడ్ చేయబడలేదు . Suspension is not a dismissal. వేకెన్సీ క్రింద చూపించారు . అందువలన ఈ సమాధానంలో చూపించలేదు . నాకు తెలిసిన మేరకు 30, 40 వరకు ఉంటాయని అనుకుంటున్నాను . I can give the total number of suspensions. గౌరవసభ్యులు వెంకటేశ్వర్లు గారు అడిగిన దానికి సమాధానంగా 39 వేకేన్సీలు అని తెలియజేస్తున్నాను . ప్రాజెక్టులు పూర్తి కావడంలేదు, కాస్ట్ పెరుగుతున్నదని అంటున్నారు . తమరు సమయం ఇస్తే చెబుతాను . మనం ఘనత చెప్పుకోవడం కాదుగానీ, అలీసాగర్‌కు ప్రతి సంవత్సరం రెండుపంటలకు నీళ్ల ఇచ్చే అవకాశం ఏఎంఆర్‌టి ద్వారా రూ. 2 వేల కోట్లు ఖర్చుచేయడం జరిగింది . మిగతా ప్రాజెక్టుల వివరాలు ఉన్నాయి, పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము .

( ప్రధాన ప్రతిపక్షం నుండి అంతరాయం )

శ్రీ బి . వెంకటేశ్వర్లు : ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదుసార్ .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని స్వీపింగ్ కామెంట్ పాస్‌చేశారు . ఇక్కడ మీడియా ఉంది . ప్రజలకు సమాచారం పోతుంది . ప్రభుత్వం ఏ ప్రాజెక్టు పూర్తిచేయలేదని ఆరోపణ చేస్తున్నారు. చాలా అవాస్తవమైన విషయం వారు మాట్లాడుతున్నారు . ఇంత స్వీపింగ్ రిమార్కులు చేసే ప్రయత్నం చేయడం సరైనది కాదు . ఆలస్యం అవుతున్నది . ఇక్కడకు వచ్చి ఏదిబడితే అది మాట్లాడితే అది కరక్టు కాదు. మీరు సమయం ఇస్తే నేను మాట్లాడుతాను అధ్యక్షా .

శ్రీ బి . వెంకటేశ్వర్లు : అలీసాగర్ ఎప్పుడయింది సార్ ? ఒక్క చుక్క నీళ్లు కూడా అక్కడ లేవు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రశ్న పూర్తి కాకముందే రిమార్కులు పాస్ చేస్తారా ?

( ప్రధాన ప్రతిపక్షం నుండి అంతరాయం )

MR.CHAIRMAN: Mr.Narsa Reddy please sit down. I am not allowing anybody. Mr. Lakshmaiah garu, you answer to the point. Don't deviate from the subject matter. సమయానుకూలంగా సభ జరగాలి కదా.

SRI PONNALA LAKSHMAIAH: I request the Hon'ble Chairman to make it applicable to every one. సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, ఎప్పటిలోగా పూర్తిచేస్తారని అడిగారు .

భవిష్యత్తు కోసం చెబుతున్నారు . ఇంతకుముందు సమాచారం క్లారిటీ లేదని, తెలియదనే విధంగా అడిగారు . ప్రభుత్వం 2004కు 295 మందిని, 2005 లో 218 మందిని, 2007 లో 572 మందిని, 2008 లో 1098 మందిని నియమించడం జరిగింది . ప్రతి సంవత్సరం చేస్తున్నాము. ఈ సంవత్సరం కూడా 2233 to be exact వాళ్లకు నోటిఫికేషన్ ఇచ్చాము. ఎపిపిఎస్సికి ఇచ్చాము. వాళ్లు నోటిఫై చేస్తున్నారు. సాధారణంగా ప్రభుత్వంలో జరిగే ప్రక్రియ గురించి అందరికి తెలుసు . పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు సమాచారం అందించి వెంటనే నియామకం ప్రారంభించాలని కోరడం జరిగింది. రిటైర్ అయిన వేకెన్సీలు 1998 నుండి ఉన్నవాటిని ఈ సంవత్సరం పూర్తిచేస్తామని తెలియజేస్తున్నాను .

## పాసర్లపూడి – బొడిసకుర్రుల మధ్య వంతెన

ప్రశ్న నెం. 164 (3562)

సర్వశ్రీ నిమ్మకాయల చినరాజప్ప (తూర్పుగోదావరి), బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లీ), గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) ;

అ) పాసర్లపూడి, బొడిసకుర్రుల మధ్య ఎన్ హెచ్-214 పై వంతెన నిర్మాణం, 2010, మార్చి చివరి నాటికి పూర్తి అవుతుందని ఆశిస్తున్నారా ;

ఆ) అయితే, నిర్మాణం పురోగతి కాల అనుసూచి ప్రకారం వున్నదా ;

ఇ) లేనట్లయితే, కాంట్రాక్టర్ల పై తీసుకున్న చర్య, సకాలంలో పని పూరిచేయడానికి తీసుకున్న చర్య ఏమిటి ?

రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి) :

అ) లేదండీ.

ఒప్పందం ప్రకారం 25.4.2010 నాటికి పనిని పూర్తి చేయాలి.

ఆ) లేదండీ.

షెడ్యూలు ప్రకారం 31.1.2010 నాటికి పని పురోగతి 95.527 శాతం చేయవలసి వుండగా, 39.45 శాతం మాత్రమే చేయడమయింది.

ఇ ) అవునండీ.

పని పురోగతి వేగవంతం చేయడానికి కాంట్రాక్టరు, కేంద్ర ప్రభుత్వ షిప్పింగ్, రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖలోని సంబంధిత అధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : అధ్యక్షా, ఎన్‌హెచ్ 214 పై వంతెన నిర్మాణం ప్రారంభించి ఇప్పటికి మూడు సంవత్సరాలయింది . ఎగ్రిమెంట్ చేసుకున్న మూడు సంవత్సరాల కాలపరిమితి ఈ ఏప్రిల్, 25వ తేదీతో ముగుస్తుంది . ఇప్పటికి 40 శాతం మాత్రమే అయింది . అయితే ఇప్పటికి కూడా 1, 2 చోట్ల తప్ప పని జరగడంలేదు . అందులో కూడా 10, 20 మంది పనిచేస్తున్నారు తప్ప పని కనిపించడంలేదు . ఈ విధంగా అయితే పనిపూర్తిచేయడానికి ఇంకా నాలుగు సంవత్సరాలు పడుతుంది. కాబట్టి వెంటనే పని పూర్తిచేయించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ? ప్రాజెక్టు సకాలంలో పూర్తి కావడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా,2008 ఏప్రిల్ 15వ తేదీన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుతూ, వశిష్టనదిపై వంతెన వేయాలనే సదుద్దేశ్యంతో రు . 190 కోట్లు శాంక్షన్‌చేసి సంవత్సరంలోగా పూర్తి చేయాలని స్వర్గీయ డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు శంకుస్థాపన చేశారు . మేటాస్ కంపెనీకి దీని నిర్మాణ బాధ్యతలు అప్పగించారు . వారు కొంతకాలం నిర్వహించినప్పటికీ, ఆ కంపెనీకి ఉన్న కొన్ని ఇబ్బందుల వలన ఆ కార్య క్రమం స్టాల్ చేయబడింది. ఆ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తిచేసేందుకు మీరు ప్రణాళిక సిద్ధం చేశారు ? ఆ ప్రాంతవాసుల చిరకాలవాంఛ తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పాసర్లపూడి – నర్సాపూర్ వంతెన నిర్మాణం కల నెరవేర్చడానికి ఒక దశాబ్దంగా అక్కడ ప్రముఖ నాయకులు ఉద్యమాలుచేశారు. సఖినేటిపల్లి నర్సాపూర్ మధ్య వంతెన నిర్మాణానికి 1985 లో ఎన్‌టిఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శంఖుస్థాపన చేశారు. అది కార్యరూపం దాల్చలేదు . మన హయాములో వై ఎస్ ఆర్‌గారు ఎంతో అభిమానంతో ఆ ప్రాంతప్రజల అభీష్టం మేరకు శంకుస్థాపన చేశారు. ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, ఈ పాశర్లపూడి – బోడిస్కుర్రుల మధ్య నేషనల్ హైవే 214 పైన ప్రాజెక్టు నిర్మించేపని మెసర్స్ గామన్ ఇండియాకు అప్పగించాము . ఎగ్రిమెంట్ ప్రకారం 24 .4 శాతం పనిని 2010 సం. వరకు పూర్తిచేయాలి. 31.1.2010 నాటికి 95 .527 శాతం పని పూర్తి కావలసి ఉండగా 39 . 854 శాతం మాత్రమే పూర్తయింది . ప్రాజెక్టు నిర్మాణం కోసం రెండువైపులా 1.2888 ఎకరాల భూమి రెవిన్యూ శాఖవారు సేకరించి కాంట్రాక్టరుకు ఇప్పించాల్సిన అవసరం ఉంది. దానికి సంబంధించిన యజమాని హైకోర్టుకు వెళ్లి స్టే ఆర్డరు తెచ్చారు. ఈ భూ సేకరణ సమస్య లేకుండా ఆ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు ప్రతిపాదనలు కేంద్ర రవాణా మంత్రిత్వశాఖకు పంపడం జరిగింది. వారి నుండి ఆమోదం రావలసి ఉంది. పని త్వరగా పూర్తిచేయడానికి అదనంగా కార్మికులను, మెషినరీని ఎంగేజ్ చేసి షార్ట్‌ఫాల్ అధిగమించడానికి ప్రయత్నం చేసినపుడు కాంట్రాక్టరు నుండి రెస్పాన్స్ లేదు. పని వేగవంతం చేయడానికి కాంట్రాక్టరు, సబంధిత అధికారులతో, కేంద్ర రవాణా మంత్రిత్వశాఖ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. ఆ శాఖనుండి సమావేశం నిర్వహించే తేదీ ఇంకా రాలేదు. పనిచేయడానికి గడువు 21.1.2011 నాటికి పొడిగించాలని ప్రతిపాదించారు. దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

ఉ.10.40

అగ్రిమెంటు నిబంధనలలోని క్లాజు 28 ప్రకారం గడువును లిక్విడేటెడ్ డేమేజ్‌ను విధించి, లేక విధించకుండానే కాంట్రాక్టరుకు అనుమతి ఇవ్వవచ్చు. ఇంకొక విషయం ఏమిటంటే, గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం చాలా క్లిష్టమైనది. ఈ పనిని రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలవాలంటే కాలయాపన జరుగుతుంది. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను ఎస్‌ఎస్‌ఆర్‌లతోనే పిలవాల్సి వుంటుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అందుకు సుముఖంగా లేదు. ప్రస్తుతం వున్న కాంట్రాక్టరుతోనే పని చేయించాలని తెలుపుతున్నారు. ఈ బ్రిడ్జికి ఎన్‌హెచ్ ప్లాన్‌లో రూ.70 కోట్లను కేంద్ర ప్రభుత్వం చెల్లించడం జరుగుతుంది. ఈ బ్రిడ్జిని రెండు సంవత్సరాలలో పూర్తి చేయడం జరుగుతుంది.

అదే విధంగా గౌరవ సభ్యులు పద్మరాజుగారు అడిగిన ప్రశ్నకు సంబంధించి, వశిష్ట నదిపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి మైటాస్ వారు ఆర్థికపరమైన వివరాలను మనకు ఇవ్వాల్సి వుంది, 1-5-2010 వరకు

టైమ్ అడిగారు. ఇది ఇంకా ప్రపోజల్‌లోనే వుంది. ఇది ఒక సంవత్సరంలో పూర్తి చేయడం జరుగుతుంది. దీనికి అయ్యే అంచనా వ్యయం రూ.192 కోట్లు కాదు, రూ.70 కోట్లు మాత్రమే.

ఎపిఎస్ఆర్‌టిసిలో గుర్తింపు పొందని రిజిస్టర్డ్ యూనియన్లు

165

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
11వ సమావేశం

ప్రశ్న నెం. 3520 శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య,
ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ఏ.పి.ఎస్.ఆర్.టి.సి అధికారులు డిపో స్థాయి నుండి మేనేజింగు డైరెక్టరు స్థాయి వరకు గుర్తింపు లేని రిజిష్టర్డ్ యూనియన్లతో చర్చలు జరపడం లేదన్న విషయం వాస్తవమేనా ;

బి) ట్రేడు యూనియన్ చట్టం, ఐ.డి. చట్టం క్రింద యాజమాన్యానికి అట్టి హక్కులు సంక్రమించాయా ;

సి) అయితే, వాటి వివరాలేమిటి ?

శ్రీ ॥ రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు)

ఎ) గుర్తింపులేని రిజిస్టర్డ్ యూనియన్ యూనిట్‌కు సంబంధించి, పూర్వానుమతి తీసుకున్న మీదట సంబంధిత యూనిట్ యాజమాన్యంతో తమ సభ్యుల తొలగింపు, డిశ్చార్జ్, క్రమశిక్షణా చర్యలు వంటి వ్యక్తిగత సమస్యలను గురించి నివేదించే హక్కును కలిగి ఉంటుంది. ఈ యూనియన్లు విధాన స్వభావం గల ఏదేని అంశాన్ని ప్రస్తావించరాదు. పై మార్గదర్శక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఏవేని చర్చలు జరిపితే, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు పరిగణించడమవుతుంది. ఎపిఎస్ఆర్‌టిసి ప్రవర్తనా నియమావళి స్ఫూర్తిని అనుసరిస్తున్నది.

-2-

అందువల్ల, విధాన స్వభావం గల అంశాలపై యాజమాన్యం ఏ స్థాయిలోను గుర్తింపులేని రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్లతో చర్చలు జరపదు. అట్టి చర్చలను ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లుగా యాజమాన్యం పరిగణిస్తుంది.

బి) గుర్తింపులేని ట్రేడ్ యూనియన్‌తో చర్చలు జరపడానికి ట్రేడ్ యూనియన్ చట్టంలోగాని, పారిశ్రామిక వివాదాల చట్టంలోగాని ఎటువంటి నిబంధన లేదు.

సి) గుర్తింపులేని ట్రేడ్ యూనియన్‌తో చర్చలు జరపడానికి ట్రేడ్ యూనియన్ చట్టం లేదా ఐ.డి. చట్టంలో ప్రతిపాదనలు నిర్దిష్టంగా పేర్కొనలేదు.

( పై సమాధానం గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది. )

రవాణా, రోడ్లు, భవనాలు (రవాణా.II) శాఖ.

[redacted]

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : అధ్యక్షా, ఇక్కడ మెంబర్లు ఏదైనా ప్రశ్న వేస్తే, దానికి వచ్చే జవాబు వల్ల ప్రజలకు కాని, కార్మికులకు కాని ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తాము. కాని ఇక్కడ అట్లా కాకుండా నెగెటివ్‌గా, మేము అడిగిన దానికి రివర్స్ గేర్‌లో వచ్చి, మీ మీద మేము ఎందుకు చర్య తీసుకోకూడదని సమాధానం చెబితే మనకు బాధ కలుగుతుంది.

ఇక్కడ జవాబు చెబుతూనే, '' పై మార్గదర్శక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఏవైనా చర్చలు జరిపితే, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు పరిగణించడమవుతుంది. ఎపిఎస్ఆర్‌టిసి ప్రవర్తనా నియమావళి స్ఫూర్తిని అనుసరిస్తున్నది. '' అంటే బెదిరిస్తున్నారా ? నేను ఒకటే అడుగుతున్నాను. మంత్రి గారికి ఈ సమాచారం ఎవరైతే ఇచ్చారో, ఆ అధికారిని ఇక్కడ చెప్పమనండి. ఐ.డి. యాక్ట్, ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం లేబర్ డిపార్ట్‌మెంట్ వారికి రిఫర్ చేయమనండి. అన్‌రికగ్నైజ్డ్ ట్రేడ్ యూనియన్లు, అంటే రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్లు చర్చలు జరపడానికి అవకాశం వుందని కనుక తేలితే, ఆ సమాచారం ఇచ్చిన అధికారులపై మంత్రి గారు చర్యలు తీసుకుంటారా, చర్య తీసుకుంటానని ప్రకటించగలరా ? హౌజ్‌ను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తున్నారు. '' గుర్తింపు లేని ట్రేడ్ యూనియన్‌తో చర్చలు జరపడానికి ట్రేడ్ యూనియన్ చట్టంలో కాని, పారిశ్రామిక వివాదాల చట్టంలోకాని ఎటువంటి నిబంధనా లేదు. '' అని చెప్పారు. ఒకవేళ అటువంటి నిబంధన వున్నదని రుజువు చేస్తే, మీకు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్య తీసుకుంటారా ?

తరువాత ఇక్కడ తొలగింపు, డిస్‌ఛార్జ్, డిసిప్లయినరీ యాక్షన్, ఈ మూడింటి మీదనే మాట్లాడుతున్నారు. What about the other individual grievances of a Member? వారికి ఇండివిడ్యువల్‌గా లీవ్ శాంక్షన్ చేయాల్సి వుంటుంది, పార్షియల్ యాటిట్యూడ్ వుంటుంది, డిస్క్రిమినేషన్

వుంది, లేకపోతే ఇంకా సర్వీసు కండిషన్స్‌కు సంబంధించి మాట్లాడాల్సి వుంటుంది. చట్టం క్లియర్‌గా చెబుతుంది any registered Trade Union can be dealt with their own Members relating to service matters or any other matters. పాలసీ మేటర్ గురించి అడగడం లేదు. Policy matters can be dealt with by the recognized Unions. What about the individual grievances? చట్టంలో వున్న దానిని లేదని క్లియర్‌గా చెబితే ఎట్లా సర్ ?

శ్రీ ఎస్.విజయరామరాజు : సర్, గౌరవ సభ్యులు రాధాకృష్ణయ్య గారికి కొంచం ఆవేశం ఎక్కువ. ఆ ఆవేశంలో వారు నా సమాధానాన్ని పూర్తిగా వినలేదని అనుకుంటున్నాను. వారికి తమరి ద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ చట్టం ప్రకారం విధానపరమైన అంశాలను మాత్రమే చర్చించకూడదు. ఏవైనా వారికి సంబంధించిన పర్సనల్ గ్రీవెన్సెస్, అంటే డిస్మిసల్స్ కాని, ట్రాన్స్‌ఫర్స్ వంటివి కాని వుంటే, ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని, డిపో లెవెల్ నుంచి హెడ్ ఆఫీసు వరకూ డిస్కస్ చేయవచ్చు. కాదని అనడం లేదు.

ఏ ప్రభుత్వమైనా చట్టానికి అనుకూలంగా, చట్టానికి లోబడి పని చేస్తుంది. చట్టానికి వ్యతిరేకంగా పని చేస్తే, ఈ హౌజ్‌లో మీరే గట్టిగా కేకలు వేస్తారు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : ఎపిఎస్‌ఆర్‌టిసిలో వుండే ఫీల్డ్ ఆఫీసర్లకు డిపో నుంచి ఎం.డి. వరకు అందరు ఆఫీసర్లు కూడా స్పెసిఫిక్‌గా అన్‌రికగ్నయిజ్డ్, రికగ్నయిజ్డ్, రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్లకు సంబంధించి ఏమైనా మేటర్లు వుంటే, వారితో మాట్లాడవచ్చునని ఫీల్డ్‌కు ఇన్‌స్ట్రక్షన్లు ఇస్తారా ?

శ్రీ ఎస్.విజయరామరాజు : తప్పకుండా ఇస్తాము.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : ఒక సంఘం రిజిస్టర్ అయిన తరువాత, యాజమాన్యంతో ఆ సంఘానికి చర్చలు జరిపే హక్కు వుంటుందా లేదా ?

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : రికగ్నయిజ్డ్ యూనియన్ ఒకటే వుంటుంది.

శ్రీ ఎస్. విజయరామరాజు : ఆర్‌టిసిలో అన్ని ట్రేడ్ యూనియన్లు కోడాఫ్ డిసిప్లయిన్‌కు కట్టుబడి పని చేస్తాయి. క్లాజ్ 3 ప్రకారం ఏదైతే మెజారిటీ యూనియన్ వుందో, ఆ మెజారిటీ యూనియన్‌తో మాత్రమే విధానపరమైన చర్చలు చేయాలని వుంది. ఇది లేబర్ డిపార్ట్‌మెంట్ క్లియర్‌గా ఆర్‌టిసి యాజమాన్యానికి ఇచ్చిన గైడ్‌లైన్స్. దానిని గుర్తు చేస్తున్నాను. అన్‌రికగ్నయిజ్డ్ యూనియన్స్‌తో చర్చలు చేస్తే, లేబర్ డిపార్టుమెంటు కోడాఫ్ డిసిప్లయిన్‌ను ఉల్లంఘించారని యాజమాన్యంపై చర్య తీసుకోడానికి కూడా అవకాశం వుంది.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : విధానపరమైన నిర్ణయాల మీద క్లాజు 3 క్రింద recognized Unions can deal. మంత్రి గారు చెప్పిన సమాధానంతో నేను విభేదించడం లేదు. కాని రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్లు వారి వారి ఎంప్లాయీస్‌కు వున్న సమస్యల గురించి వారికి వున్న నిబంధనల ప్రకారం డిఫరెంట్ స్టేజెస్‌లో ఆఫీసర్లను అప్రోచ్ అయితే వారు ఇంటర్వ్యూస్ ఇవ్వాలా లేదా ? ఇప్పుడు గ్రాంట్ చేయడం లేదు.

ఉదాహరణకు ఫలక్‌నుమా డిపోలో రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ ఆఫీసు బేరర్ వెళ్లినపుడు, నువ్వు అన్ రికగ్నయిజ్డ్ ట్రేడ్ యూనియన్ కాబట్టి మేము నీతో మాట్లాడవలసిన అవసరం లేదని డిఎంలు, డివిఎంలు చెబుతున్నారు, ఈ విషయం తమద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. కె. రోశయ్య : సర్, అందరిదీ ఒకటే మాట. కొంచం ఇంటర్‌ప్రెటేషన్‌లో తేడా వస్తోంది. రాధాకృష్ణయ్య గారు చెబుతున్నది, రిప్రజెంట్ చేసుకునే హక్కు వుంటుందా లేదా అని అడుగుతున్నారు. రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ కాని, అన్ రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ కాని, ఒక ఎంప్లాయీ తన గ్రీవెన్సెస్ గురించి పై ఆఫీసర్లకు చెప్పుకునే స్వేచ్ఛ రాజ్యాంగంలోనే వుంది. దానిని కాదనే ప్రశ్నే లేదు. అయితే ఆర్‌టిసి యాజమాన్యం చర్చలకు పిలిచేటపుడు ఒక ఇండివిడ్యువల్‌ను కాని, లేక ఆల్ రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్‌లను కాని పిలవలేరు. కాబట్టి రికగ్నయిజ్డ్ ట్రేడ్ యూనియన్‌ను పిలిచి మాట్లాడతారు. మిగతావారు వుంటే, వారంతట వారు వెళ్లి రిప్రజెంట్ చేసుకోడానికి ఏ విధమైన బ్యాన్ కాని, అనర్హత కాని వుండదు. యాజమాన్యం విధానపరమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చి, చర్చలకు పిలవాల్సి వస్తే, రికగ్నయిజ్డ్ ట్రేడ్ యూనియన్‌తో మాట్లాడతారు. మంత్రి గారు ఒకటికి రెండు సార్లు చెబుతున్నది అదే.

ఉ. 10.50

ఈ విధంగా కేసు రిప్రజెంట్ చేయవలసి వస్తే, లెజిస్లేచర్స్ కాని పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ కానీ ఎవరైనా, ఎక్కడికి వెళ్లి రిప్రజెంటేట్ చేయాలన్నా బ్యాన్ లేదు. సమయం తీసుకొని వెళ్లి ఇవ్వవచ్చు, సమయం లేకుండా ఉంటే మళ్లీ రమ్మని అంటారు. ఒక ఆర్గనైజేషన్‌లో పని చేసే ఎంప్లాయిస్‌కి ఒక యూనియన్ కన్నా హెచ్చు యూనియన్స్ ఉంటాయి. మిగిలిన యూనియన్ వారు వారి ప్రాబల్యం పెంచుకోవడానికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటారు. వారి సభ్యుల సమస్యలు తీర్చడానికి ప్రయత్నం చేస్తూ ఉంటారు. వారు రిప్రజెంట్ చేసే స్వేచ్ఛకు ఏమీ అడ్డు లేదు. కానీ యాజమాన్యం జరిపే చర్చకు పరిమితులు ఉన్నాయి.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: ఆ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమనండి. ఒకసారి ఆర్‌టిసి.,లో రాష్ట్రం అంతా ఫీల్డ్ ఆఫీసర్స్‌కి ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వారు దానిని యాక్సెప్ట్ చేయడం లేదు. డినై చేస్తున్నారు.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: కొత్తగా ఇవ్వవలసిన అవసరం లేదు. ఇంతకు ముందే ఇచ్చాము. స్పెసిఫిక్‌గా ఫలానా డియం, ఆర్ఎం., చేయలేదని తీసుకొస్తే వారి మీద వెంటనే చర్య తీసుకుంటాము.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: ఇవ్వవలసిన అవసరం లేదని ఎందుకు అంటున్నారు. Why the D.M. and R.M are refusing to conduct meetings Sir?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఫలానా డియం, ఆర్ఎం., చేయలేదని తీసుకొస్తే వారి మీద వెంటనే చర్య తీసుకుంటాము.

ఎద్దుల పందాలపై నిషేధం

166

~~ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు~~

~~11వ సమావేశం, 2010~~

ప్రశ్న నెం.3997 (166)

సర్వశ్రీ
బొమ్మడి నారాయణ రావు,
యెల్లమంచిలి వెంకటబాబు
రాజేంద్ర ప్రసాద్,
పొట్ల నాగేశ్వరరావు,
ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) కోడి పందాలు, ఎడ్ల పందాలు, రికార్డింగు డ్యాన్సులు, పేకాటలపై ఏదైనా నిషేధం ఉందా ;

బి) అయితే, కొన్ని చోట్ల పోలీసులు ఉదాశీనంగా వ్యవహరించడానికి, మరి కొన్ని చోట్ల వారిని అరెస్టు చేయడానికి గల కారణాలేమిటి ;

సి) అట్టి కార్యక్రమాలను చట్టబద్ధం చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

**సమాధానం**

గౌ. స హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి)

ఎ) కోడి పందాలు, ఎడ్ల పందాలు చట్ట విరుద్ధమైనవి. 1960, జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం మరియు / లేదా 1974, ఆంధ్రప్రదేశ్ జూద నిరోధక చట్టంలోని నిబంధనలు వీటికి వర్తిస్తాయి. రికార్డింగు డ్యాన్సులు కూడా చట్ట విరుద్ధమయినవి. వీటికి మహిళల అసభ్యకర ప్రాతినిధ్య (నిరోధక) చట్టంలోని నిబంధనలు వర్తిస్తాయ. పేకాట కూడా చట్ట విరుద్ధమయినది. దీనికి 1974, ఆంధ్రప్రదేశ్ జూద నిరోధక చట్టంలోని నిబంధనలు వర్తిస్తాయి.

బి) అట్టి ఉదాశీనత వైఖరిని ఏది చూపడం లేదు.

సి) లేదండీ.

( పై సమాధానం గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది. )

యు.ఓ.నోటు నెం.6235/న్యాయ.II/ఎ.2/2010, తేది: 23-3-2010.

శ్రీ పొట్ల నాగేశ్వరరావు ః ఎడ్ల పందాల మీద నిషేధం పెట్టారు. ఎడ్లు బండ లాగడం అనేది జంతువుల పట్ల క్రూరత్వం క్రిందకు వస్తుందా, రాదా? నిషేధం ఉన్నా, డిసెంబరు, జనవరి, ప్రాంతాలలో కోస్తా, ఆంధ్ర ప్రాంతాలలో కోడి పందాలు జోరుగా జరుగుతున్నాయి. నిషేధం ఉన్నా సంక్రాంతి పండుగలలో పందాలు ఎందుకు జరుగుతాయి? మనము ఎన్ని కేసులు నమోదు చేశాము? పేకాట నిషిద్ధము. కానీ క్లబ్‌లలో లైసెన్స్ కోసం ఎంత మంది దరఖాస్తులు చేస్తే, ప్రభుత్వం వద్ద ఎన్ని పెండింగ్‌లొ ఉన్నాయి? రికార్డింగ్ డాన్స్ విషయం కూడా కోస్తా ఆంధ్ర ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్వదినాలలో జరుగుతున్నాయి. వీటి మీద ఏమయినా, కేసులు నమోదు చేశారా? ఎన్ని కేసులు నమోదు అయ్యాయి? ఎడ్ల పందాలు, పేకాట పందాలు, రికార్డింగ్ డాన్సుల మీద మొత్తం ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి?
పేకాట క్లబ్‌ల కోసం ఎన్ని ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి?

శ్రీ బి. చంగల్‌రాయుడు (అసెంబ్లీ) ః రాజకీయ పార్టీ ప్లీనరీ సెషన్‌లో కోడి పందాలు జరిగిన విషయం వాస్తవమా? అప్పుడు ఎటువంటి చర్యలు తీసుకొన్నారు?

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః కోడి పందాలు, రికార్డింగ్ డాన్సుల విషయంలోతప్ప ఎడ్ల పందాల విషయంలో అవి బండ లాగడం కాకుండా ఎడ్ల ప్రదర్శన చేయడానికి ఆటంకం లేదని ఈ మధ్య కాలంలో రాజమండ్రి దగ్గర రాజానగరంలో ఏర్పాటు చేశారు. అక్కడ మేము పోలీసు వారిని అడిగితే, బండ లాగడం చేస్తే జంతు హింస క్రింద వస్తుంది, అలా కాకుండా ప్రదర్శనలాగా చేస్తే అభ్యంతరం లేదన్నారు. ఆ స్పష్టమైన తేడా ఎమైనా ఉందా? ఆ ప్రకారంగా నడవవచ్చా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం జరిగింది. కోడి,ఎడ్ల పందాలు, పేకాట, రికార్డింగ్ డాన్సుల విషయం మీద నిషిద్ధమైనవని చెప్పాను. ఎడ్ల పందాలు, కోడి పందాలకు సంబంధించి కేసులు పెట్టడం జరిగిందాఅని అడిగారు. కేసులు బుక్ చేయడమే కాదు. వారిని అరెస్ట్ చేసి, పెనాల్టీ వేయడం జరిగింది. 2008లో 1,251 కేసులు కోడి పందాల విషయంలో పెట్టాము. 2009లో 2,280 కేసులు కోడి పందాలపై పెట్టాము. 673 మందిని అరెస్ట్ చేశాము. 2010లో 1,700 కేసులు పెట్టి, 5404 మందిని అరెస్ట్ చేశాము. ఎడ్ల పందాలలో కూడా కేసులు బుక్ చేసి అరెస్ట్ చేయడం జరిగింది. అనుమతి ఉన్న క్లబ్‌లలో పేకాట ఆడడం జరుగుతోంది. అనుమతి లేకుండా ఓపెన్ ప్లేస్‌లలో అక్కడక్కడ జరుగుతున్న దానిలో కేసులు పెట్టడం జరిగింది. 2008లో 1,714 కేసులు, 2009లో 1,769 కేసులు, 2010లో ఇప్పటివరకూ 3,887 కేసులు పెట్టడం జరిగింది. రికార్డింగ్ డాన్సుల విషయంలో కూడా కేసులు పెట్టి బుక్ చేయడం జరిగింది. 2009లో మూడు కేసులు బుక్ చేసి 15 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. ఎడ్ల పందాలు, కోడి పందాలకు సంబంధించి కేసులు పెట్టి కంట్రోల్ చేయడం కాదు. మానవతతో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. జంతువుల పట్ల క్రూరత్వ నిరోధక చట్టం ఉంది. అది అప్లై అవుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డిః కొన్ని మామూలుగా ఆడేటప్పుడు అభ్యంతరాలున్నప్పుడు పండగల్లో ఆడడంలో అభ్యంతరాలు ఏమిటి?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః క్లబ్‌లలో పేకాట ఆడడానికి అనుమతి ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన కోడి, ఎడ్ల పందాలను పర్వదినాన ఆడడానికి నిషేధాలు సడలించే అవకాశం ఉందా?

శ్రీ బి. లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) ః నిషేధం ఉందని ప్రభుత్వం చెబుతోంది. కానీ నిషేధం ఉండగానే ప్రకటనలు, ఇచ్చి సంక్రాంతి ముందు పశ్చిమ గోదావరి జిల్లాలో కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. మనం కూడా చూస్తున్నాము. ప్రతి సంవత్సరం చూస్తున్నాము. సంక్రాంతికి ముందు హెలికాప్టర్లలో, విమానాలలో జనాలు వస్తున్నారు. ఆ విషయం మంత్రిగారికి, అధికారులకు తెలియకపోతే ఎలా? డిజి., ఐజీ., ఎస్పి.,ల సమక్షంలో ఈ పందాలు జరుగుతున్నాయి. నిషేధం ఉందని చెబుతున్నారు. పేకాట క్లబ్‌లకు హైదరాబాదులో అనుమతి ఇస్తున్నారు. పల్లెటూర్లలో మాత్రం ఇద్దరు, ముగ్గురు కూర్చుని ఆడితే వారి మీద కేసులు పెడుతున్నారు. ఇక్కడ ఎందుకు పెట్టడం లేదు? అక్కడ కూడా అనుమతి ఇవ్వాలని కాదు. చూసిచూడనట్లు ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని చెప్పడానికే పరిమితం అవుతోంది తప్ప ఎక్కడ కూడా చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి దీని మీద స్పష్టమైన వైఖరి చెప్పాలి.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ః పేకాటకి సంబంధించి లైసెన్సులు ఉన్న క్లబ్‌లలో అలా చేస్తున్నారు. లైసెన్సులు లేకుండా, చేస్తే సదరు క్లబ్బుల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎన్నింటి మీద చర్య తీసుకొన్నది నంబరు నా వద్ద లేదు. ఆ సమాచారం సేకరించి గౌరవ సభ్యులకు అందచేయడం జరుగుతుంది. కోడి పందాలు, ఎడ్ల పందాల విషయంలో రెండు రకాలుగా అడుగుతున్నారు. 1. సంప్రదాయబద్ధమయిందని అలా చేయమంటున్నారు. 2. వాటిపై అమలు చేయకుండా గట్టిగా చర్యలను తీసుకోవాలని అంటున్నారు. మనం అందరం అనుకొంటే తప్పకుండా అందరం, అన్నింటిని కంట్రోల్ చేయవచ్చు.

శ్రీ సింగం బసవపున్నయ్య (అసెంబ్లీ) ః కోడి పందాలను అవమాన పరచకూడదు, పెట్టడం మంచిదే.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః ప్రభుత్వం అనుమతి ఇచ్చి వాటిని అమలుచేయడం జరగదని తెలియచేస్తున్నాను.

ఉ. 11.00

శ్రీ బి. లక్ష్మీనారాయణ : ఇది ప్రజలకు సంబంధించింది. దీన్ని నిషేధిస్తారా? లేదా లైసెన్సు ఇవ్వండి. కోడి పందేలలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. మామూళ్లు తీసుకుంటున్నారు. ప్రభుత్వానికి రావడం లేదు.

SRI TIRUMALA SRINIVASULU (KURNOOL) : Sir, the cock fights, bullock races, playing cards are more social evils and they cannot be regulated by the Government. Normally as an enforcing authority of my 40 years Police service, I can say that these things cannot be curbed. There is no chance of such things being taken to Law very strictly. Therefore, they can be regulated at festival times and on some other occasions. As far as playing the cards is concerned, it is only a game of skills which is allowed even

in clubs. Rummi is not a game of chance. It is a regular skill. If there is any gambling outside, it should not be the game of skill. On the occasions of marriages and on certain events, the people do play cards. One thing I want to admit is that these are not social evils and they have to be regulated by themselves.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : మినిస్టరు గారు చెప్పాల్సింది ఆయన చెబుతున్నారు. ఎక్స్ట్రా పోర్టుఫోలియో ఏమైనా ఆయనకిచ్చారా?

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి (అనంతపూర్) : ఆయన సలహా ఇచ్చారండీ. ఇవ్వకూడదా?

మిస్టర్ ఛైర్మన్ : వేణుగోపాలరెడ్డీ ఎందుకంత సీరియస్? Take it in lighter veiw.

<u>విశాఖ జిల్లాలోని గిరిజన మహిళలపై అత్యాచారాలు</u>

ప్రశ్న నెం.167 (3926)

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) ;

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. విశాఖపట్టణం జిల్లా, ముంచింగుపుట్టు మండలం, భల్లుగూడ వద్ద కొంత మంది పోలీసు సిబ్బంది గిరిజన మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, పోలీసు సిబ్బంది పై తీసుకున్న చర్య ఏమిటి;

ఇ. పోలీసు సిబ్బంది బాధితులను బెదిరిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ. అయితే, ఆ వివరాలేమిటి; బాధితులకు రక్షణ కల్పించడానికి తీసుకున్న చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబిత ఇంద్రారెడ్డి) :

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. లేదండీ.
ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, జనవరి 22 వ తేదిన విశాఖ జిల్లాలో ముంచింగుపుట్టు మండలం, "భల్లుగూడ వద్ద గొల్లుమన్న" అని పెద్ద కథనం రావడం జరిగింది. పోలీసులు ఆ గ్రామానికి కాపలాగా వెళ్లి ఆ గ్రామంలో ఉన్న మహిళలని రేప్ చేసిన విధానం – ఒక సంవత్సరం వయసున్న పిల్లవాడున్న దొమ్మి

అనే అమ్మాయిని, మూడు నెలల పిల్ల ఉన్న రామి అనే అమ్మాయిని, ఇద్దరినీ పోలీసులు రేప్ చేసి, కిరాతకంగా భయభ్రాంతుల్ని చేసి, గ్రామంలో ఉన్న వారినందరినీ బైటకు తోలేసి, తొమ్మిదవ తరగతి చదువుతున్న పిల్లవాడికి ఐడెంటిటి కార్డు తో ఉన్నప్పటికీ కూడా అతడిని తీసికెళ్లి, చావబాది రోడ్డు మీద వేస్తే, పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చి, రాష్ట్రం అంతా కోడై కూసిన విషయం, స్వయంగా ముఖ్యమంత్రి గారు విచారణ జరపమని ఆ జిల్లా ఎస్‌పి చెప్పిన విధానం, దీని మీద పోలీసులపై ఏమైనా చర్య తీసుకున్నారా? హోం మంత్రి గారైతే లేదండీ, లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నారు. ఈ రోజు కూడా టీవీలో వచ్చింది. ఒరిస్సా బోర్డరులో ఉన్న భల్లుగూడాలో దారుణంగా, కిరాతకంగా గిరిజనుల మీద పోలీసులు చేసిన ఈ పని సభ్య సమాజానికి మొత్తానికి తెలుసు. ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పారు న్యాయ విచారణ చేయమని. ఎస్‌పి గారు విచారణ చేశారా లేదా? ఈ గిరిజన మహిళలకు న్యాయం జరిగిందా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి.వి. సూర్యనారాయణ రాజు (విశాఖపట్నం) : అధ్యక్షా, ఇటీవల ఇటువంటి అత్యాచారాలు బాగా పెరిగిపోయాయి. ఉదాహరణకు 4 రోజుల క్రితం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థునుల్ని ఆటోలో తీసుకువెళ్లి, వాళ్లకి మత్తు పానీయాలు ఇచ్చి, అత్యాచారం చేసినట్లు కూడా ఈ రోజు పేపర్లో వచ్చింది. గిరిజన మహిళలెవ్వరూ పోలీసు స్టేషనుకు వెళ్లి రిపోర్టు ఇవ్వలేకపోతున్నారు. ఇటువంటి వాటి మీద సూమోటాగా తీసుకుని, కేసు బుక్ చేసి, కఠినంగా శిక్షిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పి. సబిత ఇంద్రారెడ్డి : టోటల్ రిపోర్టు చెప్పాలి అధ్యక్షా, కొంత సమయం ఇవ్వమని అడుగుతున్నాను. జనవరి 22 వ తేదీన జిల్లా పోలీసు పార్టీ వారు మావోయిస్టు సభ్యులను పట్టుకొనడానికి ముంచింగ్‌పుట్ మండలంలోని భల్లుగూడా గ్రామానికి వెళ్లారు. పోలీసులు మిలిటెంట్ సభ్యులను అరెస్టు చేసి, సంబంధిత న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు.

జనవరి 23 వ తేదీన, శ్రీ ఎల్. రాజారావు, మాజీ ఎమ్మెల్యే, అరకు మరియు శ్రీ పంగి రాజారావు, బిఎస్‌పి అధ్యక్షుడు వారి అనుచరులతో కలిసి భల్లుగూడా గ్రామంలోని గ్రామస్థులతో మాట్లాడి సమాచారం పేపర్లకి రిలీజు చేశారు అధ్యక్షా, ఈ విధంగా అత్యాచారం జరిగిందని. ఈ విషయం టీవీ ఛానల్సులో కూడా స్క్రోలింగు రావడం జరిగింది. ఆ రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడే వుండటం జరిగింది. ఇమ్మిడియెట్‌గా ఎస్‌పికి ఆదేశాలు జారీ చేసి, న్యాయ విచారణ చేపట్టమని చెప్పడం జరిగింది.

వారి ఆదేశంతో 23 వ తేదీన విశాఖపట్నం జిల్లా ఎస్‌పి గారు – విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి, అత్యాచారం జరిగినట్లు ఆరోపించబడిన మహిళలు కాని, వేరెవరైనా దీనికి సంబంధించిన సమాచారం ఉన్న వారు గాని, నేరుగా పోలీస్ స్టేషనును గాని లేక తనను గాని ఎటువంటి న్యాయ సంస్థను గాని, ఎటువంటి భయం లేక కలవవచ్చునని తెలియజేశారు. బాధిత మహిళలు గాని, వేరెవరు కాని ముందుకు రాలేదు.

అదే రోజు ఒక ఆఫీసరును కూడా ఎపాయింట్ చేయడం జరిగింది. ఎఎస్‌పి, చింతపల్లిని విచారణ అధికారిగా నియమించి. నివేదిక సమర్పించవలసిందిగా కోరడం జరిగింది. దానికి అనుగుణంగా ఎఎస్‌పి, చింతపల్లి విచారణ చేశారు. మరునాడు 24 వ తేదీన అన్ని దిన పత్రికలు అత్యాచారాన్ని గురించి ప్రచురించడం జరిగింది. అనేక పర్యాయాలు తెలియజేసినప్పటికీ, అత్యాచార ఆరోపణకి సంబంధించిన వివరాలను చివరకు విచారణాధికారికి అందజేసేందుకు కూడా ఎవ్వరూ ముందుకు రాలేదు.

మరునాడు 25 వ తేదీన ఆర్‌డివో, పాడేరు, సిఐ పాడేరు, భల్లుగూడా గ్రామానికి వెళ్లి, అత్యాచారానికి గురైనట్టు చెప్పబడుతున్న మహిళలను సమాచారం కోసం అడగటం జరిగింది. కాని ఆరోపణకి గురైన ఆ నలుగురు బాధిత మహిళలు సమాచారం ఇవ్వడానికి నిరాకరించడమే కాక, ఏమీ జరగలేదని చెప్పారు.

తర్వాత ఆ మహిళలు గాని, ఎక్స్ ఎమ్మెల్యే రాజారావు గారు గాని, పంగి రాజారావు గారు గాని ఎటువంటి ఫిర్యాదూ చేయలేదు. పోలీసులు విఆర్‌వోను భల్లుగూడా గ్రామానికి వెళ్లి విచారించమని, గ్రామస్థుల నుంచి ఫిర్యాదు తీసుకోమని చెప్పి పంపడం కూడా జరిగింది. అయినా కూడా ఎవరూ ముందుకు రాలేదు. చివరకు పేపర్లలో వచ్చింది, టీవీ స్క్రోలింగులో వచ్చిన దాని ఆధారంగా విఆర్‌వో ఫిర్యాదును తీసుకుని 25 వ తేదీన రాత్రి పోలీసు స్టేషనులో కేసు నమోదు చేయడం జరిగింది, విఆర్‌వో ఇచ్చిన దానిని బేస్ చేసుకుని. ఎస్‌డిపిఓ, అనకాపల్లిని ఎంక్వయిరీ ఆఫీసరుగా నియమించడం జరిగింది. ఈయన బాధిత మహిళలను విచారించి, వారి నుంచి పూర్తి సమాచారాన్ని, సాక్షులను విచారించి, వారి సమాచారాన్ని సేకరించడం జరిగింది. ఈ సమాచార సేకరణ, సాక్షుల విచారణ అంతా మధ్యవర్తుల సమక్షంలో, వీడియో గ్రాఫ్ చేయడం జరిగింది. బాధిత మహిళలు నలుగురిలో, వంతల దొమ్మి, వంతల రమ్మి మరియు వంతల ముక్తమ్మ పోలీసులు తమపై అత్యాచారం చేశారని, కాని నేరానికి పాల్పడిన పోలీసులను గుర్తించలేమని చెప్పారు. వైద్య పరీక్షల నిమిత్తం బాధిత మహిళలను విశాఖపట్నంలోని కెజిహెచ్ ఆసుపత్రిలో హాజరుపరచమని ఎస్‌డిపివో అనకాపల్లి, సిఐ, పాడేరుకు ఉత్తర్వు లివ్వడం జరిగింది. సిఐ, పాడేరు ఆ నలుగురిని వైద్య పరీక్షల నిమిత్తం విశాఖపట్నం, కెజిహెచ్ ఆసుపత్రికి తగు రక్షణతో తీసుకువెళ్లడం జరిగింది. వైద్య పరీక్షలకు ఆ నలుగురు మహిళలు వ్యతిరేకించడమే కాక మాకు ఏమీ జరగలేదని చెప్పడం జరిగింది. చివరకు 29 వ తేదీన ఆ మహిళలు ఇచ్చిన సమాచారం ఆధారంగా, వైద్యులు ఆ నలుగురు మహిళల నుంచి సమాచారం తీసుకుని, పంపివేయడం జరిగింది అధ్యక్షా. ఆ రిపోర్టుని పోలీసు డిపార్టుమెంటు కివ్వడం జరిగింది.

29 వ తేదీన సుమారు 12 గంటల సమయంలో, రాజకీయ నాయకుల మరియు మహిళ హక్కుల సానుభూతిపరుల కలయికతో, నలుగురిలో ముగ్గురు బాధితులు – వంతల రమ్మి, వంతల దొమ్మి మరియు ముక్తమ్మ వైద్య పరీక్షలు చేయించుకోడానికి అంగీకరించారు.

ఉ. 11.10

కానీ నాల్గవ మహిళా బాధితురాలు కిల్లో బుత్తు తనపై పోలీసులు ఎటువంటి అత్యాచారానికి గాని, దౌర్జన్యానికి గానీ పాల్పడలేదని, వైద్య పరీక్షలను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పింది. SDPO అనకాపల్లి సంబంధిత చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం ఎదుట నాల్గవ బాధితురాలైన కిల్లో బుత్తు సమాచారాన్ని నమోదు చేయడం జరిగింది. ఆ వాంగ్మూలంలో ఆమె ప్రమాణం చేసి పోలీసులు తనపై ఎటువంటి అత్యాచారానికి గానీ, దౌర్జన్యానికి గానీ పాల్పడలేదని చెప్పింది. పరిశోధనలో హైదరాబాదులోని FSL నిపుణుల అభిప్రాయాన్ని కూడా తీసుకోవడం జరిగింది. కె.జిహెచ్. ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీల విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ తన నివేదికలో బాధిత మహిళల్లో ఒకరైన వంతాల దొమ్మి పైన ఈ మధ్య కాలంలో అత్యాచారం జరిగిందనటానికి ఎటువంటి ఆధారాలు లేవని తన ఫైనల్ ఒపీనియన్‌లో పేర్కొన్నారు. మిగిలిన ఇద్దరి వైద్య పరీక్షలకు సంబంధించిన సమాచారం ఇంకా అందవలసియున్నది. ఈ విషయంలో బాధ్యులైన వారు వీరు అని తేలితే, తప్పకుండా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు దాదాపు మంత్రిగారు ఎనిమిది నిమిషాల పాటు సమాధానం చెప్పారు. తొలుత మేము అడిగిన ప్రశ్నకు 'లేదు', 'ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు' అని సమాధానం చెప్పారు. ఇది సున్నితమైన అంశం. అనేక రకాలైన ప్రజా సంఘాలు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, అనేకమైన రాజకీయ పార్టీలు సంబంధిత సంఘటనపై ప్రస్తావించాయి. భారతదేశ వ్యవస్థలో ఒక మహిళపై అత్యాచారం జరిగిన తరువాత 'నా పైన అత్యాచారం కాబడింది' అని ఎవరూ చెప్పలేరు. ఇది బాధాకరమైన విషయం. అనేకమైన అంశాలు ముడిపడి ఉంటాయి. ఎవరైతే దోషులు ఉంటారో, వారిని ఏ విధంగా శిక్షించాలా అని మనం చూడాలి. ఒక కమిటి వేశాం ఆ కమిటి ముందుకు మీరు వచ్చి చెపుతారా? లేదా? అంటే... వారు చెప్పలేదు కాబట్టి ఇది అయిపోయిందని మనం ఎట్లా అనుకొంటాం? కె.జి. ఆసుపత్రికి వచ్చారు, హైదారాబాద్‌కి వచ్చారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్... స్వయంగా ముఖ్యమంత్రి గారే దీనిపైన విచారణ చేయమన్నారు. భయభ్రాంతులైన 76 గిరిజన కుటుంబాలు అక్కడ ఉన్నాయి. పోలీసు ఫోర్సుతో, మిగతా వారితో ఎట్లా వారు చెప్పగల్గుతారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఏదైతే గూడెం పేరు చెప్పారో అక్కడ జరగలేదని మంత్రిగారు చెప్పారనుకుంటాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అక్కడ జరగకపోవడం ఏమిటి? పోలీసులు అదే గ్రామాంలో ఎంటర్ అయ్యారు. పోలీసులు మావోయిస్టుల కోసమో, మరెవరికోసమో, వెతకమనండి. వెతికే సమయంలో ఈ రేప్ లు చేసే విధానం ఏమిటి? అన్నం పెడితే రేప్ చేస్తారా అధ్యక్షా! రేప్ కాబడిన మహిళ బజారులోకి వచ్చి తనను రేప్ చేశారని చెప్పుకొంటుందా? చెప్పుకోలేని వ్యవస్థ మనది. అందులో గిరిజన మహిళ. భాష సరిగా రాదు. వారికి ప్రొటెక్షన్ ఇవ్వడానికి మన పోలీసులు ఉండాలి. ఆ పోలీసులే అలా మింగేస్తే, ప్రభుత్వం ఏమి కావాలి? సభ్య సమాజం ఏమి కావాలి. మన సమాజంలో పార్టీలు, మన వ్యవస్థ ఏమి కావాలి? మేము అడిగిన ప్రశ్నకు ముందు లేదని చెప్పి, తర్వాత ఇంత సమాధానం ఇచ్చిన తరువాత, వీరికి అసలు ఏమైనా న్యాయం జరిగే అవకాశం ఉందా? ఒక మాహిళ హోం మంత్రిగా ఉండి, మరో మహిళకు అన్యాయం జరిగినప్పుడు, నార్మల్ గా మనం న్యాయం జరుగుతుందని ఆశిస్తాం. సభలో ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. I am requesting the Hon'ble Chief Minister to kindly intervene in the subject and do justice to the Tribal people.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : ప్రభుత్వం బాధ్యతగా విలేజీ సెక్రటరీతో కంప్లైంట్ ఇప్పించడం జరిగింది. బాధితులెవ్వరూ ముందుకు రాకపోతే, వి.ఆర్.ఓ. ద్వారా కంప్లైంట్ తీసుకొని, పోలీసులు యిన్క్వైరీ చేయడం జరిగింది. యిన్క్వైరి చేస్తున్నప్పుడు ఒక ఆఫీసర్‌ని యిన్క్వైరీ ఆఫీసర్‌గా వేయడం జరిగింది. నలుగురిలో ఇద్దరిపై అత్యాచారం జరగలేదని వచ్చింది. మరో ఇద్దరి విషయంలో రిపోర్టు రావాల్సి ఉంది. FSL Report వచ్చిన వెంటనే బాధ్యులైన వారిని శిక్షించడం జరుగుతుంది. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారే స్వయంగా చెప్పడం జరిగింది. అదే విషయాన్ని ఈ సభ ద్వారా కూడా మనవి చేస్తున్నాను. ఈ అంశం సున్నితమైంది. డీటేల్స్ చెప్పాల్సిన అవసరం ఉంది, సభ ముందు పెట్టాల్సిన అవసరం ఉంది. అందుకనే ముందు సమయం అడిగాను. దీనికి సంబంధించిన రిపోర్టు వచ్చిన తరువాత, బాధ్యులెవరైనా వారిపై కఠినమైన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : భల్లుగూడెంలో జరిగిందని అన్నారు. అక్కడ జరిగిందా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : భల్లుగూడెంలోనే జరిగిందని ఎక్స్ ఎమ్.ఎల్.ఏ గారు చెపుతున్నారు. అటువంటిది జరుగలేదని, వారి దాంట్లోనే డిఫరెంట్ ఒపీనియన్‌ని నలుగురు మహిళలు చెపుతున్నారు. జరిగిందా, జరుగలేదా అన్నది రిపోర్టు వస్తే గానీ మనం దాన్ని నిర్ధారించలేమని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.వి. సూర్యనారాయణరాజు : అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం రాలేదు.

మిస్టర్ ఛైర్మన్ : ఇన్ఫర్మేషన్ పంపిస్తామని అన్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఒక అభిప్రాయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలను కొంటున్నాను. మంత్రి గారు చాలా కష్టపడి సమాచారాన్ని సేకరించారు. మంత్రి గారి సమాధానం ఈ విధంగా రావడం న్యాయం కాదు. దీంట్లో ఏదో ఒక అనుమానం ఉంది. డాక్టర్ రిపోర్టు రావాల్సిన అవసరం ఉంది. సమాధానం చెప్పేప్పుడు మీ లాంటి వారే ధైర్యంగా ఉన్నది ఉన్నట్లు సమాధాం చెప్పలేకపోతే, సరైన సమాచారం స్ట్రెయిట్‌గా ఇవ్వలేకపోతే.... does not arise అనో, నో సార్ అని చెప్పి మళ్లీ సమాధానం చెప్పడం, ఇటువంటి ఆన్సర్స్ హోం మంత్రి గారు... హోం శాఖ మంత్రి గారంటే నాకు గౌరవం ఉంది. చాలా బాధ్యతతో వ్యవహారం చేస్తోంది. డైరెక్టుగా సమాధానం లేదు, లేదు అని చెప్పడం, అందులో ఏదో ఉంది. No doubt about it. I have some information, but it cannot be proved in some cases. సమాజం అట్లా ఉంది. భయం అట్లా ఉంది. అడవులు అలా ఉన్నాయి. నక్సలైట్స్ ఏరియాలు అలా ఉన్నాయి. వారు బయటకు వచ్చి చెప్పలేరు. That should be understood ప్రాపర్‌గా ఈ సభలో సరైన సమాధానాలు మీ సమక్షంలో చెప్పించేప్పుడు, కొద్దిగా ఫూల్ ఆఫ్ చేయించాలి. బాధాకరమైనా సరే, వాస్తవమైన సమాచారాన్ని వాస్తవంగా ఇచ్చి, అయ్యా, ఫరథర్ ఇన్‌ఫర్మేషన్ రావడం లేదు అని అంగీకరిస్తే మంచిదనే అభిప్రాయంతో నేను ఉన్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు కాబట్టి చెపుతున్నాను.

డా. కె. రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం సమాచారాన్ని దాచిపెట్టడానికి గానీ, దోషులను రక్షించడానికి గానీ ఏ రకమైన ప్రయత్నం చేయడం లేదు. దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. కంప్లైంట్ రాగానే వెంటనే యాక్షన్ తీసుకోడానికి ప్రయత్నం చేశాము. మొత్తం సమాధానం విన్న తరువాత సందిగ్ధం కనబడుతోంది. ఒక ఉదాహరణ మనవి చేస్తున్నాను. అత్యాచారం జరిగిందా లేదా అన్నది డాక్టర్స్ పరీక్ష చేసిన తరువాతే చెప్పాలే తప్ప మనం బయట ఉండి మనం ఔనని కాదని చెప్పలేము. ఒక మర్డర్ కేసు తీసుకొంటే, 'ఎక్స్' అనే అతను మర్డర్ అయిపోయాడు. ఈ విషయం ఊరంతా తెలుసు. దేశం అంతా తెలుసు. కానీ కేసు పెట్టిన తరువాత, సాక్ష్యం సరిగా చెప్పలేకపోతే కేసులు కొట్టేస్తున్నారు. మనిషి చనిపోయాడు. కాకపోతే, కేసు ప్రూవ్ చేసేప్పుడు ఎవరైతే అక్యూజ్డ్ అని పోలీసులు ఇన్‌వెస్టిగేషన్‌లో కేసు పెడుతున్నారో, అతను సరిగా ప్రాసిక్యూషన్ పెట్టిన పోలీసు సరిగా నిర్ధారణ చేయకపోయారు. కాబట్టి, benefit of doubt క్రింద కోర్టులు కేసు కొట్టేస్తున్నాయి. ఇది భారతదేశంలో ఉన్న న్యాయ వ్యవస్థ. కనుక ఇటువంటి వాటిలో most sensitive ఏ స్త్రీ కూడా తనపై అత్యాచారం జరిగిందని చెప్పడానికి ప్రయత్నం చేయదు. కానీ ఈ కేసులో, వారిచ్చిన కంప్లైంట్‌గా కనిపించడం లేదు. Somebodyelse gave the complaint ఏవో జరుగుతున్నాయి. But, the Government attitudeలో విచారణలో దోషి అని తేలితే, ఎలాంటి వారైనా, ఎంత గొప్ప వారైనా ఉపేక్షించే ప్రశ్నే లేదు. తప్పనిసరిగా తగు చర్యలు తీసుకొంటాను.

## నగరి–గాలేరు కాలువ నిర్మాణం

170

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
11వ సమావేశం

ప్రశ్న నెం. 3758 (170) శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి,
ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) నగరి - గాలేరు కాలువ నిర్మాణంలో అక్రమాలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా ;

బి) సదరు నిర్మాణపు పొడవు వివరాలు ఏమిటి ;

సి) విడుదల చేసిన మొత్తం వివరాలతోపాటు ప్రాజెక్టు అంచనా వ్యయమెంత ; ఖర్చు చేసిన మొత్తమెంత ?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)

సమాధానం

ఎ) లేదండీ.

బి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 7216.36 కోట్లు. సంవత్సరంవారీగా విడుదల చేసిన, ఖర్చు చేసిన మొత్తం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | సంవత్సరం | విడుదల చేసిన మొత్తం (రూ. కోట్లలో) | ఖర్చు చేసిన మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 1. | 2004-05 | 70.09 | 35.70 |
| 2. | 2005-06 | 213.93 | 188.13 |
| 3. | 2006-07 | 686.00 | 686.00 |
| 4. | 2007-08 | 1259.57 | 1225.78 |
| 5. | 2008-09 | 1617.18 | 1039.14 |
| 6. | 2009-10 | 870.19 | 580.34 |

( పై సమాధానం గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది. )

సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ,
యు.ఓ. నోటు నెం.3977/భారీ సాగునీటి.VI/2009, తేదీ: 23-3-2010.

ANNEXURE

STATEMENT SHOWING THE LENGTHS OF GNSS CANAL

| Sl. No. | Name of the work | length in Km. |
|---|---|---|
| 1. | Pothiredypadu to Banakacherla | 16.800 Kms |
| 2. | Banakacherla to Gorakallu | 56.775 Kms |
| 3. | Gorakallu to Owk FFC | 55.526 Kms |
| 4. | Owk Tunnel | 6.000 Kms |
| 5. | Owk-Gandikota FFC | 52.184 Kms |
| 6. | Gandikota Tunnel | 5.390 Kms |
| 7. | GNSS Phase.I Canals - KM 0.000 to 32.640 | 32.640 Kms |
| 8. | GNSS Phase.II kM.32.640 TO 240.00 | 207.360 Kms |
| 9. | Balaji Tunnel, 240 - 254 Km | 14.000 Kms |
| 10. | Mallemadugu Reservoir | 0.000 Kms |
| 11. | Balaji Reservoir | 0.000 Kms |
| 12. | GNSS Main Canal Km 254 to 264 | 10.000 Kms |
| 13. | Balaji Tunnel-II 264 to 275 | 11.000 Kms |
| 14. | GNSS Main Canal from Km 275 to 311 Kms | 36.000 Kms |
| 15. | Venugopal Sagar Reservoir | 0.000 Kms |
| 16. | Vepagunta Reservoir & Adavikottur Reservoir & Excavation of GNSS Main Canal from Km 311 to 334 Km | 23.000 Kms |
| | Total | 526.675 Kms |

PONNALA LAKSHMAIAH
MINISTER FOR MAJOR & MEDIUM IR6RIGATION

ఉ.11.20

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మొదటి ప్రశ్నలో అక్రమాలు చోటుచేసుకున్న విషయం వాస్తవమేనా అని అడిగిన దానికి లేదని మంత్రి గారన్నారు. మంత్రి గారి సమాధానంలో లేదంటే ఏమి అడగాలో అర్థం కాలేదు. గాలేరు-నగరి మీద అవకతవకలు జరిగినట్లు జనవరి,23 వ తేదీన ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రత్యక్షంగా చూపబడిన విషయం వాస్తవమా కాదా అనేది తెలుసుకోవలసిందిగా మంత్రి గారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. మొదట ఆమోదించబడిన డిజైన్లను కూడా మార్చారని దానిలో వచ్చింది. టెండర్ వేసినప్పుడు కోట్ చేసిన దాని ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారా లేక డిజైన్ మార్చిన తరువాత వేసిన టెండర్ ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారా అనే విషయం మీద సమాధానం కావాలి. అవకతవకలు జరిగాయనే ఉద్దేశ్యంతో అడిగాం కాబట్టి విచారణ జరిపిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాం. విచారణ జరిపిన తరువాత రిపోర్టును సభకు సమర్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గాలేరు-నగరి ప్రాజెక్టుకు నీరు ఎప్పుడు ఇస్తారో తెలియచేయవలసిందిగా కూడా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్బారెడ్డి గారు ప్రస్తావించినట్లు.. గాలేరు-నగరి మీద అవకతవకలు జరిగినట్లు జనవరి 23, 24 తేదీలలో ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చినదాని మీద నా దగ్గర ఫిర్యాదు కాని, ప్రభుత్వం తరఫున సమాచారం కాని లేదు. తప్పనిసరిగా ఆ వీడియో క్లిప్పింగులను తెప్పించి చూస్తాను. చూచిన తరువాత ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్య ఏమైనా ఉంటే తప్పనిసరిగా తీసుకుంటాను. డిజైన్ మార్చారు కాబట్టి టెండర్ అగ్రిమెంట్ ప్రకారం పేమెంట్ చేస్తున్నారా లేక యాక్చ్యువల్ పేమెంట్ చేస్తున్నారా అని అడిగిన దానికి.. డిజైన్‌లో మార్పులు చేయడంలో నిర్మాణ సంస్థలకు అనుమతి ఇచ్చాం. కాని, పనులు మొదలుపెట్టే ముందే మార్చిన డిజైన్లను రాష్ట్రప్రభుత్వం తరఫున సీ-ఈ-సీడీవో (సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్) నుండి అనుమతి పొందాల్సిన అవసరం ఉంది. ఆ డిజైన్ ఆమోదించబడిన తరువాత మాత్రమే పనులు మొదలు పెట్టాలి. ఒకసారి పనులు మొదలు పెట్టిన తరువాత డిజైన్లు మార్చే అవకాశం లేదు. మొదటిగా ఎన్ని డిజైన్లను ఇచ్చినా మనకు అవసరమైన డిజైన్‌ను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ ఒప్పుకుంటుందనే విషయాన్ని సభ్యులకు తెలియచేస్తున్నాను. టెండర్ సమయంలో కోట్ చేసిన ప్రకారం పేమెంట్ ఒక రకంగా ఉంది, యాక్చ్యువల్ పేమెంట్ మరొక రకంగా ఉంటుందా అని అడిగిన దానికి.. వాస్తవం కాదని తెలియచేస్తున్నాను. మొత్తం జీఎన్ఎస్ఎస్‌లో 27 ప్యాకేజీలున్నాయి. 27 ప్యాకేజీలకు గాను అంచనా వేసిన అమౌంట్ దాదాపు రూ.6215.11 కోట్లు. కంట్రాక్టర్ల మధ్య పోటీ వల్ల ఈ 27 ప్యాకేజీలకు చివరికి ఒప్పందాలు చేసుకున్న విలువ మాత్రం రూ.5125.90 కోట్లు. ప్రభుత్వం వేసిన అంచనా కంటే దాదాపు 17.52 శాతం తక్కువగా కోట్ చేయడం జరిగింది. ఈ పనులు పురోగతిలో ఉన్నాయి. ఒప్పందాల మేరకే చెల్లింపులు జరుగుతున్నాయి. ఒక్కొక్క ప్యాకేజి గురించి చెప్పగలుగుతాను. ఒకటవ ప్యాకేజీలో 96 శాతం పనులు పూర్తయ్యాయి. రెండవ ప్యాకేజీలో 75 శాతం పనులు పూర్తయ్యాయి. ప్యాకేజీ నెం.47లో 80 శాతం మేరకు పనులు పూర్తయ్యాయి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఆ వివరాలను నేను అడగలేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా,ఈ వివరాలన్నింటిని తప్పనిసరిగా సభ్యులకు అందచేస్తాను. ప్రభుత్వం బేషజాలకు పోయేది లేదు. దాచేది లేదు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, టెండర్లు వేసినప్పుడు కంట్రాక్టరు కోట్ చేసిన దాని ప్రకారం చెల్లిస్తున్నారా? లేక డిజైన్లు మార్చిన తరువాత క్రొత్త టెండర్ల రేట్లు ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారా అనేది తెలియచేయాలని కోరుతున్నాను. 2009-10 సంవత్సరానికి మనకు ఎలాట్ చేసిన బడ్జెట్‌లో రూ.3755.09 కోట్లు మాత్రమే ఖర్చు అయింది. మిగిలిన డబ్బుతో పెండింగ్ బిల్లులను చెల్లించేది ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : టెండర్ ప్రకారం చెల్లిస్తున్నారా లేక మార్చిన డిజైన్ ప్రకారం చెల్లిస్తున్నారా అని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, డిజైన్లు ఆమోదం పొందిన తరువాత మాత్రమే పనులు ప్రారంభిస్తారు. పనులు ప్రారంభించిన తరువాత పనులు చేసిన విలువను బట్టి ఒప్పందాల మేరకు మాత్రమే బిల్లులు చెల్లించడం జరుగుతోంది. పనులు మొదలుపెట్టిన తరువాత డిజైన్ మార్చడం కాని, మార్చిన డిజైన్లకు అదనపు చెల్లింపులనేవి ఉండవని చాలా స్పష్టంగా తెలియచేస్తున్నాను. ఇకపోతే, పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయానికి

వస్తే, ఫేజ్-1లో రూ.77కోట్లు, ఫేజ్-2లో రూ.28 కోట్లు ఉంది. మొత్తం రూ.105కోట్లు చెల్లించాల్సి ఉంది. ఆగస్టు మాసం వరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న బిల్లులకు చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: LCQ No. 169 (4015) is postponed at the request of the Member. ఇప్పుడు అర్ధ గంట సేపు రక్షిత మంచి నీటి మీద చర్చ ఉంటుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మొదట మైనింగ్ మీద చర్చకు అనుమతించండి.

MR. CHAIRMAN: We have completed all the questions. After the tea break, I will take up the short discussion on Protected Water Supply Schemes as well as Mining Policy with special reference to Obulapuram and Bayyaram. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.25 a.m., for fifteen minutes tea break)

ఉ.11.50

**( తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉ.11.55 లకు తిరిగి సమావేశమైనది.)**
**( గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)**

<u>ప్రత్యేక ప్రస్తావన</u>

MR. CHAIRMAN: SPECIAL MENTION SHABEER AHMED

جناب حافظ پیر شبیر احمد: عالی جناب چیر مین صاحب! Minority آندھرا پردیش میں، minority میں سب سے زیادہ مسلمان ہے ۱۰ فیصد ہے۔اس کے تعلق سے کچھ بات کرنا چاہتا ہوں، جو آپ نے وقت دیا اس کا شکریہ۔

اردو اکاڈمی ہے، حج کمیٹی ہے، وقف بورڈ ہے، Minority Commission ہے، Minority Finance Commission ہے، لیکن اب تک اس کا کوئی چیر مین نہیں ہے۔تقریباً ایک سال ہوگیا ہے لیکن آج تک اس کا کوئی چیر مین نہیں بنایا گیا اور دوسری بات یہ ہے کہ جب تک اس کا چیر مین نہیں بنایا جائگا، عوامی نمائندہ نہیں آئیگا یعنی ڈسٹرک سے اس کا نمائندہ نہیں بنے گا تب تک جتنے کارپوریشن بنائے جائیگے، کمیٹی بنائنگے وہ سب بیکار رہیگا اور کوئی کام اس میں نہیں ہوگا۔ جیسا اردو اکاڈمی ہے اس کا آج تک کوئی چیر مین نہیں بنا، نہ اس اکاڈمی کا award دیا جارہا ہے، نہ کتابیں شائے ہورہی ہے۔اسی لئے میری گزارش ہے کہ اس کے لئے کچھ کرے۔

اور وقف بورڈ کے تعلق سے میں عرض کرونگا چیر مین صاحب کہ وقف بورڈ کے اندر جیسا Vizag ہے، کرنول ہے، نظام باد ہے، محبوب نگر ہے، وہاں سے جو فنڈس آتا ہے وہ فنڈس اسی ضلہ میں خرچ کرنا چاہئے، وہ فنڈس یہاں اسٹیٹ میں لا لیتے۔ وہ فنڈس جہاں کا ہے وہی خرچ کرنا چاہئے۔

MR. CHAIRMAN: Nobody is there to give reply. You have to just make a mention

جناب حافظ پیر شبیر احمد: ایک بات اور ہے صاحب کہ minority کا دو ہزار کوڈ میں old city میں دئے ہے، وہ ہمارے لئے بڑی خوشی کی بات ہے، اسی طرح ہمارے اور ضلعے ہیں جیسے کرنول ہے وہاں مسلمان زیادہ ہے، نظام باد ہے وہاں پر بھی مسلمان زیادہ ہے، وہاں پر بھی خصوصی packages دینا چاہئے۔

MR. CHAIRMAN: Your mention will go to the Government.

جناب حافظ پیر شبیر احمد: کچھ تو وقت دینا چاہئے۔

## అర్జీల సమర్పణ

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ) : అధ్యక్షా, టిటిడిల్లో శ్రవణం ప్రాజెక్టు ద్వారా 0 - 3 సం. వయసు గల పిల్లలను అడ్మిట్ చేసుకొని వాళ్లకు పూర్తిగా నయమైన తరువాత రెగ్యులర్ స్కూల్స్‌కు పంపించే ఏర్పాటు ఉన్నది. అందులోని ఉపాధ్యాయుల జీతభత్యాల మున్నగు వాటిని గురించి టిటిడి వారు సెలక్ట్ చేసిన థర్డ్ పార్టీకి ఇచ్చారు. థర్డ్ పార్టీవారు జీతాల నిమిత్తం చెక్కులిస్తూ ఉపాధ్యాయుల వద్ద నుండి డబ్బులు తీసుకుంటున్నారు. వారికి తగు న్యాయం చెయ్యవలసిందిగా ఇచ్చినటువంటి పిటీషనును తమకు అందచేస్తున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది.)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, నేను ఇవ్వబోయే పిటీషను తిరుమల తిరుపతి దేవస్థానం లోని కల్యాణకట్టలో ఉన్న బార్బర్స్‌కు సంబంధించినటువంటిది. వీళ్లను టిటిడి వాళ్లు సెలక్ట్ చేసుకొని, కొంతమందిని అపాయింట్ చేసుకున్నారు. మిగతా వాళ్లను అపాయింట్ చేసుకోకుండా వేరే వాళ్లని నియమించుకుంటారేమోననే భయం వారికున్నది. కాబట్టి తమనే అపాయింట్ చేసుకోమని ఒక పిటీషన్ ఇవ్వడం జరిగింది. దీనిని పరిశీలించి, వారికి తగు న్యాయం చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం పది, ఇరవై సంవత్సరాలనుండి నియమించినటువంటి కంటింజెన్సీ స్టాఫ్ కి వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. వాళ్లను రెగ్యులర్ చెయ్యడం లేదు, జీతాలు పెంచడం లేదని వారు ఒక పిటీషనును ఇవ్వడం జరిగింది. దానిని నేను సభకు సమర్పిస్తున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, హైదరాబాదు నడిబొడ్డున లోయర్ ట్యాంకు బండ్ వద్ద డిబిఆర్ మిల్స్ ఉండేది. గతంలో చాలా ప్రిస్టేజియస్ గా నడిచినటువంటి స్పిన్నింగ్ మిల్ అది. దురదృష్టవశాత్తు అది మూతపడింది. 24 ఎకరాల విలువైన భూమి అది. అయితే ఆ కార్మికులకు మిల్స్ క్లోజ్ అయిన తరువాత క్లోజర్ బెనిఫిట్స్ ఇవ్వలేదు. ఆ బెనిఫిట్స్ ఇవ్వడానికి కావలిసినంత ఆస్తి కలిగిన డిబిఆర్ మిల్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ కార్మికులకు వీలుగా ఏదైనా హౌసింగ్ కార్యక్రమం లాంటివి ప్రభుత్వ పరంగా ఇస్తే బాగుంటుంది. డిబిఆర్ మిల్స్‌యొక్క అస్తిని రక్షించి కార్మికులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

శ్రీ కచ్చా జార్జి విక్టర్ : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఏఎన్ఎమ్‌ల సమస్యలను పిటీషను ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వారిని పే స్కేల్ మీద నియమించారు గానీ, వారికి జాబ్ ఛార్ట్ గానీ, ఇన్ని గంటలు పనిచేయాలని గానీ లేదు. హాస్టల్ లో ఉన్న విద్యార్థి అనారోగ్యం పాలైతే, అతను డిశార్జ్ అయ్యేవరకు ఉండవలసి వస్తోంది. వారికి టి.ఎ., డి.ఎలు ఇవ్వడం లేదు. వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంటోంది. వాళ్ల సమస్యల పరిష్కారం కొరకు ఈ పిటీషనును సమర్పిస్తున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

మ. 12.00

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా సోంపేట, కంచలి మండలాలకు చెందిన రైతాంగానికి సంబంధించిన పిటీషన్‌ను తమకు సమర్పిస్తున్నాను. వారికి న్యాయం చెయ్యాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను అందజేయడమైనది)

<u>అర్థ గంట చర్చ</u>

<u>రక్షిత నీటి సరఫరా పథకాలకు సంబంధించిన లఘు చర్చ</u>

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అనేక జిల్లాలలో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. త్రాగునీటి సమస్య అప్పుడే ప్రారంభం అయ్యింది. దీనికి తోడు కరంటు సమస్య కూడా తోడవడంతో అనేక చోట్ల బోర్లలో నీరు తీసే అవకాశం లేకపోతోంది. అవకాశం ఉన్న చోట్ల బోర్లలో ఎక్కువ లోతుకు వెళ్ళినకొద్దీ ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా హైస్కూళ్లు, హాస్టళ్లు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండి మధ్యాహ్న భోజన పథకం అమలు జరిగే ప్రాంతాలలో నీటి సౌకర్యాలకు సంబంధించిన తగిన శ్రద్ధ చూపించడం లేదు. గ్రామ ప్రాంతాలలో సంగతి సరే సరి. అందువల్ల ప్రభుత్వం దీనికి అధిక నిధులను కేటాయించి, పాఠశాలలో, హాస్టళ్ళలో, కాలేజీలలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చెయ్యాలని, అలాగే గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలలో సరైన సూపర్‌విజన్ లేక చాలాచోట్ల దీనికి సంబంధించి కమిటీలు కూడా లేవు. మా ఊరిలోనే ఒకదానికి కమిటీ లేక ఇబ్బంది పడుతున్నారు. అందువలన అందరికీ సంబంధించి మంచినీటి కొరకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈమధ్య జరుగుతున్న ఏ జిల్లా పరిషత్ సమావేశాలలో కానీ, డిడిఆర్‌సిలలో కానీ, జిల్లాలలో ముఖ్యమంత్రిగారితో జరుగుతున్న రెవ్యూ సమావేశాలలో కానీ, అందరూ కూడా చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్న సమస్య ఏదైనా ఉందంటే, అది త్రాగునీటికి సంబంధించినదే. దురదృష్టవశాత్తు, ఏదో మెట్టప్రాంతాలలోనూ, వర్షాభావం తక్కువ ఉండే ప్రాంతాలలోనో కాకుండా ఇది నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాలలో కూడా ఎక్కువగా ఉంటోంది. ఇప్పటికే, తిరుపతిలో మంచి నీళ్ళ బిందె రూ.1-50 పైసలు, రూ.2-00లకు కొనుక్కునే పరిస్థితి వచ్చింది కాబట్టి, పట్టణాల మీద ఎక్కువగా కేంద్రీకరిస్తూ, అదే సందర్భంలో మారుమూల గ్రామాలలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ, ఈ సమస్యను పరిష్కరించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతోపాటు, కలెక్టర్ల చేతులలో పుష్కలంగా నిధులు సమకూర్చాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జల్లీ విల్సన్ (అసెంబ్లీ) : అధ్యక్షా, మంచినీటి సమస్య అనేది ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ అవుతోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వేసవి కాలం ముందే రావడంవల్ల ఈ వేసవి కాలం ఇంకా ఎక్కువగా కొనసాగేటట్లు కన్పిస్తున్నది. ఈ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మంచి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రస్తుతం కృష్ణాజిల్లాలోని రక్షిత నీటి సరఫరా పథకాలను దాదాపు ఎక్కువ భాగాలను నేను పరిశీలించడం జరిగింది. రాబోయే కాలంలో వాటర్ సోర్స్ అనేది లేకుండా పోయే పరిస్థితి కన్పిస్తున్నది. దీనికి సంబంధించిన మార్గాలు సబ్‌సర్ఫేస్, డైకాన్ సిస్టంస్ ఉన్నాయి. కాబట్టి, దానిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా కృష్ణాజిల్లాలోని వీరుల పాడు, ఉయ్యూరు, జుజ్జూరు గ్రామాలకు సంబంధించినటువంటి ఎస్.సి.,లు ఎస్.టి.లకు కేటాయించిన దాదాపు కొన్ని లక్షలాది రూపాయల నిధులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. వారికి ప్రత్యేకంగా వాటర్ సోర్స్ కల్పించాలని, దాదాపు రూ.18 లక్షల వరకూ కేటాయించిన నిధులను ఈనాటికి కూడా ఖర్చు చేయని పరిస్థితి కన్పిస్తున్నది. మరీ ముఖ్యంగా ఈ పథకాలు సక్రమంగా సాగాలంటే కాంట్రాక్టర్ల పెత్తనం పోవాలి. కార్మికులకే కనీస వేతనం, వారిలో కార్మికులను సక్రమంగా చూసే పద్ధతి ఉంటే, కనీస వేతనం అనేది సరిగ్గా అమలు జరిగి ఉంటే, ఈ రోజున నాన్‌స్కిల్డ్ కాంట్రాక్ట్ వర్కర్లకు రూ.4,050 ఇవ్వవలసి ఉంటే, ఈ రోజున రూ.1,500, రూ.1,200 ఇచ్చే పరిస్థితి కన్పిస్తున్నది. ఈ పద్ధతిలో ఈ పథకానికి సంబంధించిన స్కీములు సక్రమంగా జరిగే పరిస్థితి కన్పించదు. కాబట్టి ఈ కార్మికులకు కనీస వేతనాలు అమలు జరిగే పద్ధతి, అలాగే వాటర్ సోర్స్ ఎక్కువగా జరిగే పద్ధతి, అలాగే ఎలక్ట్రిసిటీ లైన్లకు, రక్షిత నీటి సరఫరాల పథకాలకు ప్రత్యేకంగా వెయ్యవలసిన అవసరం ఉంది. ఇప్పటికే సుబాబుల్, జామాయిల్ తోటలలో ఎలక్ట్రిసిటీ లైన్లు వేయడం వలన గాలి వానలు, తుఫానులు వచ్చినప్పుడు ఎలక్ట్రిసిటీ లైన్లు పోయి, చాలా డిస్టబెన్స్ జరుగుతోంది. కాబట్టి రోడ్డు మార్గంలోనే కొంచెం దూరమయినా, రక్షిత మంచి నీటి సరఫరాలకు సంబంధించి ఎలక్ట్రిసిటీ లైన్లు వెయ్యాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈ సంవత్సరం ఈ పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, విశాఖ జిల్లాలో త్రాగు నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉన్నది. గోదావరి జలాలను తరిలించే విశాఖ ఇండస్ట్రియల్ వాటర్ సప్లై కంపెనీ ద్వారా నీటిని సప్లై చేసి, తద్వారా అక్కడ ఉన్నటువంటి రైవాడ, శారదా నదుల నీళ్ళను జిల్లా ప్రజల త్రాగు నీటి అవసరాలకు వాడవచ్చనే ఆలోచనలతో ప్రభుత్వం గతంలోనే కొన్ని చర్యలను తీసుకున్నది. అయితే, ఆ ప్రాజెక్టు మొత్తం అస్తవ్యస్తంగా ఉన్నది. నగర ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది. ఇంకా వేసవి కాలం మొదటి దశలోనే రెండు రోజులకు

ఒకసారి నీరు ఇచ్చే పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే బోర్లు చాలావరకూ ఎండిపోయాయి. ఏజెన్సీలలో ఇంకా మంచినీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది. ఊట గడ్డలు అన్నీ ఎండిపోయాయి. ఆ ప్రాంత ప్రజలు నీళ్ళకోసం ఎక్కడకు వెళ్ళి తెచ్చుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఆ ప్రాంతాన్ని అత్యవసర పరిస్థితిగా పరిగణించి, జిల్లా అధికారులకు ప్రత్యేకమైన వనరులను, అధికారాలను ఆర్థిక వనరులు కూడా అందించే విధంగా సదరు మంత్రిగారు ఆదేశించగలరని నేను కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, వేసవి కాలంలో ప్రతి సంవత్సరంలో వచ్చేటటువంటి త్రాగునీటి సమస్య ఇది. కానీ ప్రత్యేకించి, ఈ సంవత్సరం సంబంధిత మినిస్టర్‌గారు తగిన శ్రద్ధ తీసుకుంటున్నారు కావున మరింత చర్యలు తీసుకున్నట్లయితే, ఈ సమస్యను ముందుగానే పరిష్కరించే అవకాశం ఉంది. మొన్న జరిగిన ప్రశ్నలో ఖాళీలు ఎన్ని ఉన్నాయో మంత్రిగారు చెప్పమన్నారు. గుంటూరు జిల్లాలో ఎ.ఇ. పోస్టులకు సంబంధించి 20 ఖాళీలు ఉన్నాయి. ఆ ఖాళీలను కనీసం తాత్కాలికంగానైనా ఎవరినైనా నియమించి చేసినట్లయితే, త్రాగు నీటి సప్లైకి అందరూ కలిసి పనిచేసే అవకాశం ఉంటుంది. ARWS క్రింద గుంటూరు జిల్లాలో 300 పనులు చేపట్టబడ్డాయి. ఈ పనులు పూర్తి చేయాలంటే దాదాపుగా రూ.30 కోట్ల బడ్జెట్ ఇవ్వవలసి ఉంది. ఇవి చాలా కాలం నుంచి పెండింగులో ఉంటున్నాయి. వీటిని ఎంతవరకూ వీలయితే అంతవరకూ పూర్తి చేసినట్లయితే, త్రాగు నీటి సమస్యను మనము కొంతవరకూ తీర్చినవారమవుతాము. తరువాత కన్‌టిన్‌జెంట్ ప్లాన్ మినిస్టర్ గారు ఇచ్చిన నోట్‌లో అన్ని జిల్లాలకు కలిపి రూ.23 కోట్లు అలాట్ చేశారని చెబుతున్నారు. కానీ అధికారుల యొక్క అంచనా ప్రకారం కన్‌టిన్‌జెంట్ ప్లాన్‌కు గుంటూరు జిల్లాకు కేవలం రూ. 4 కోట్ల డబ్బు అవసరం అవుతుంది. దీనిని సమకూర్చవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడున్నటువంటి మంచినీటి పథకాలకి, విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేకపోవడం ఒకటి, ఇస్తున్న 7 గంటలలో నింపుకోలేక పోవడం సమస్యగా ఉన్నది. గ్రామాలలో ఇప్పుడు మంచి నీటి సప్లైకి సంబంధించిన విద్యుచ్ఛక్తి సరఫరాకి బిల్లుల్ని గ్రామాలలో వాళ్ళనే కట్టుకోమంటున్నారు. గ్రామాలలో అసలు పంచాయతీలకు అంత బిల్లులు కట్టలేని పరిస్థితులు ఉన్నాయి. మరి దీనిని కూడా త్వరలో పరిష్కరించవలసిన అవసరం ఉంటుంది. కనీసం మంచినీటి పథకాలు ఎక్కడెక్కడ అయితే ఉంటున్నాయో, అక్కడ విద్యుత్‌ను 7 గంటలకు మించి, విద్యుచ్ఛక్తి సరఫరా వాటి వరకైనా కనీసం ఇచ్చేటటువంటి ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతూ, ఇక ముందు చేపట్టే మంచి నీటి సరఫరా పథకాలకి విద్యుచ్ఛక్తి బిల్లులను ప్రభుత్వం భరించేటట్లుగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, రూరల్ వాటర్ సప్లైకి సంబంధించి డిపార్టుమెంట్ ఇప్పుడు ఉన్నటువంటి డిపార్టుమెంట్ల అన్నింటికన్నా ముఖ్యమైన డిపార్టుమెంటు. ఇక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులకు ఎవరికైనా ఎదురయ్యే మొట్ట మొదటి సమస్య RWS. అసలు ఆ డిపార్టుమెంట్‌లోనే చాలా సమస్యలు ఉన్నాయి, మన సమస్యలను పరిష్కరించే స్థితిలో ఆ డిపార్టుమెంట్ లేదు. నేను ఎందుకు చెపుతున్నానంటే ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఆ డిపార్టుమెంటులో ఎఇలు కానీ, డిఇలు కానీ లేరు.

మ.12.10

మా నిజామాబాద్ జిల్లాలో ఎఇ, డిఇలు మొత్తం 7 మంది ఉండేవారు. ఇప్పుడుచూస్తే వారంతా పంచాయతీరాజ్ శాఖకు వెళ్లిపోయారు . ముందు డిపార్ట్‌మెంట్‌ను సెట్ చేయాల్సిన అవసరం ఉంది . గ్రామాలలో అనేక సమస్యలు ఉన్నాయి . రెండు సంవత్సరాలుగా ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు . ఎంఎల్ఏలు, ఎంఎల్సిలు గ్రామాలకు వెళ్లినపుడు వారు మాకు సమస్యలు చెప్పడం, మేము

మంత్రులకు, ప్రభుత్వానికి చెప్పడం తప్ప సమస్యలు పరిష్కారం కావడంలేదు . మనం ఆల్‌రడీ దానిని డివైడ్ చేశాము దీనిని పంచాయతీరాజ్‌లో మెర్జ్ చేసినందువలన సమస్య వస్తున్నది . ఆర్‌డబ్ల్యుఎస్, ఎఆర్‌డబ్ల్యుఎస్‌లు పనిచేసే పరిస్థితి లేదు . టెక్నికల్‌గా వారికి ఐడియా లేదు . లక్షలు, వేల కోట్ల రూ.ల ప్రజాధనం వరల్డ్ బ్యాంకు నుండి తెచ్చి గ్రామాలలో పెడుతున్నా, నిరుపయోగంగా ఉంది. ప్రతి గ్రామానికి బోర్‌వెల్స్ సమస్య ఉంది . మనం బోర్స్ వేయడానికి వీలులేదని అంటున్నాము . కానీ వెంటనే మనం బోర్స్ వేస్తేగానీ సమస్య పరిష్కారం కాదు . డబ్బులు మిస్ కావడం తప్ప ఉపయోగం లేదు . బోర్స్ వేసేందుకు పర్మిషన్ ఇవ్వడంతోపాటు చర్యలు కూడా తక్షణమే తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా, తెలంగాణా ప్రాంతంలో వరల్డ్ బ్యాంకు ద్వారా ఫ్లోరైడ్ నివారణ పథకం చేస్తున్నాము. ఇప్పటివరకు మొదటి ఫేజు పూర్తిచేశాము. రెండవఫేజు పూర్తికావాలంటే డబ్బులు కావాలి. వాటర్‌ట్యాంకులు, ఓవర్‌హెడ్‌ట్యాంకులతో పాటు పైప్‌లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్స్ పూర్తయితేగానీ ప్రజలకు మంచినీరు అందించే పరిస్థితి లేదు . కాబట్టి రెండవ ఫేజుకు డబ్బులు పెట్టాలని సూచన చేస్తున్నాను . వాటర్ సప్లయి స్కీములు ఉన్నవి సాగాలంటే కనీసం 24 గంటలు కరంటు సప్లయి ఇస్తే పరిష్కారం అవుతుంది . ఇంత పెద్ద సమస్య ఉన్న డిపార్ట్‌మెంట్‌లో వేల కోట్లు అవసరం ఉంటుంది . ఒక లక్ష కోట్లు బడ్జెటు పెట్టాము, దీనికి రూ. 595 కోట్లు పెట్టామని చెబుతున్నాము . దీంట్లో ఖర్చుచేసేది రూ. 100 కోట్లు కూడా రాష్ట్రప్రభుత్వం వెచ్చించే పరిస్థితి లేదు. రూ. 450 కోట్లు కేంద్రప్రభుత్వం ఇస్తుంది . ఇంత పెద్ద డిపార్ట్‌మెంట్ ఉన్నపుడు, సమస్యలు ఉన్నపుడు కనీసం రెండు మూడు వేల కోట్లు పెడితే నష్టం ఏమిటి ? ఒక లక్ష కోట్లు అని ప్రజలకు చూపించుకుంటున్నాము . మనమంతా సామాన్య ప్రజలకు ఏవిధంగా సేవలు చేయాలనేది ఆలోచించాల్సి ఉంది, అ విధంగా ప్రస్తుతం సమస్యలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఎక్కువ బడ్జెటు పెట్టి సమస్య పరిష్కారం చేయాలి. జిల్లా వ్యాప్తంగా రూ. 3 కోట్లు ఇస్తున్నాము .. మండలానికి కూడా సరిపోయే పరిస్థితి లేదు . డ్రౌట్ ఉంది కాబట్టి జిల్లాకు రూ. 15 నుండి 20 కోట్ల వరకు ఇస్తేకానీ పరిష్కారం కాదు . ఎసిడిపి నుండి డబ్బులు తెచ్చుకోవచ్చని మంత్రులు చెబుతున్నారు . కౌన్సిల్ సమావేశాలు పూర్తికాగానే గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉంది కాబట్టి, ఎంఎల్‌సికి రూ. 1 కోటి ఇస్తామని చెప్పారు దానికి కోతపెట్టకుండా ఉంటే, కనీస సమస్యలు పరిష్కారం చేయడానికి సహకరిస్తామని తెలియజేస్తూ, ఖచ్చితంగా దీనిని జివో రూపంగా గానీ, ఏవిధంగా ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ టిజివి కృష్ణారెడ్డి ః అధ్యక్షా, వారు అధికారులు ఎవరూ పనికిరారని చెబుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః కృష్ణారెడ్డిగారూ, కూర్చోండి, మీరు మీరు మాట్లాడుకుంటే ఎట్లా ? మినిస్టరుగారు చెబుతారు కదా ? ప్రతిదానికీ ఆడిట్ అబ్జక్షన్ లాగా అవసరం లేదు .

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) ః అధ్యక్షా, ఏజెన్సీప్రాంతాలలో ఈ బోరుబావుల విషయంలో సరిగా ఖర్చు కావడంలేదు . మనం ఇచ్చే డబ్బులు సరిపోకపోవడం వలన ఎవరూ ముందుకు రావడంలేదు. ప్లేయిన్ ఏరియాలలో బోర్‌వెల్స్ త్రవ్వే కార్యక్రమం జరుగుతున్నది తప్ప హిల్‌టాప్ ఏరియాలలో ఈ కార్యక్రమం జరగక, పేదలు, వెనుకబడిన వారు ఇబ్బందిపడుతున్నారు . అందువలన బోరుబావులు తవ్వేప్పుడు ప్లేయిన్ ఏరియాలలో ఒకధర, ఏజెన్సీ ఏరియాలలో ఒకధర ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలి . పాఠశాలలకు సంబంధించి విద్యార్థి

విద్యార్థినులకు మంచినీటి కరవు లేకుండా ప్రత్యేకంగా ఆర్‌డబ్ల్యుఎస్ పథకం క్రింద బోర్లు వేయాలి. బాలికలు, మహిళలు ఎక్కువగా పాఠశాలల్లో ఉంటున్నారు. వారికి నీళ్లు లేకపోతే టాయిలెట్స్‌లో అసౌకర్యం ఏర్పడుతున్నది కాబట్టి దీనిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, అనంతపూర్ జిల్లాలో పుట్టపర్తి సాయిబాబా పుణ్యమా అని మంచినీటి కొరత లేకుండా ఉంది.

MR. CHAIRMAN: Please come to the subject.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, యుద్ధ ప్రాతిపదికన నిధులు విడుదల చేయాలి. మంచినీటికోసం బాగా ఎక్కువగా ఖర్చుచేయాలని కోరుతున్నాను. విద్యుత్ సరఫరాలో కూడా అంతరాయం లేకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాలలో బండ్లు కట్టుకుని బిందెలు తీసుకుని వ్యవసాయ బావుల నుండి తెచ్చుకుంటున్న విషయాల్ని మనం టివిల ద్వారా చూస్తున్నాము. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం కల్పించి, నీళ్లు సక్రమంగా సరఫరా అయ్యేవిధంగా చేయాలి. ఇది క్రిందిస్థాయికి వెళ్లని పరిస్థితి ఉంది కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మొన్న ఈ క్వశ్చన్ వచ్చినపుడు మీ ద్వారా మంత్రిగారిని కోరడం జరిగింది. వరంగల్ జిల్లాలోని 50 మండలాల్లో మంచినీటి కరవు ఉంది. వాటిని కరువు మండలాలుగా డిక్లేర్ చేశారు. అర్బన్‌లో కూడా కరవు డిక్లేర్ చేశారు. జిల్లా పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గత మూడునాలుగు మాసాల నుండి ప్రభుత్వపరంగా ఎలాంటిచర్యలు చేపట్టకపోవడం వలన, ఇప్పటికే వేసవి వచ్చింది. ప్రతి హరిజన, గిరిజన వాడలలో నీళ్లలేక కిలోమీటర్ల కొద్దీ వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉంది. రక్షిత మంచినీటి సరఫరా పథకం పనులు జరిగాయి తప్ప ఇంకా తుదిరూపుదాల్చలేదు. ఆర్‌డబ్ల్యుఎస్ కు ఏ అధికారి రావడంలేదు. పక్కనే ఎన్‌ఆర్‌ఇజిపి స్కీము వచ్చింది. కోట్ల రూపాయల ఫండ్స్ దానికి వస్తున్నాయి. అక్కడ శ్రద్ధ చూపిస్తున్నారు తప్ప రక్షిత మంచినీటి పథకానికి ఏ అధికారి శ్రద్ధ చూపించడంలేదు. ఇదంతా ఒక ఎత్తయితే కరంటు సమస్య ఉంది. 7 గంటలు అంటున్నారు. దాన్ని కంటిన్యూగా ఇచ్చిన దాఖలాలు లేవు. వరల్డ్‌బ్యాంకు నుండి నిధులు తెచ్చి చేసినవి కూడా నిరుపయోగంగా ఉన్నాయి. అందువలన ఈ రక్షిత మంచినీటి పథకం మీద ఒక ప్రణాళిక తయారు చేసి కార్యరూపం తీసుకొని రావలసిన పరిస్థితి ఉంది. జిల్లా కలక్టర్ల దగ్గరకు అవసరమయితే టీములను పంపామని చెబుతున్నారు. ఎంఆర్‌వోకు అధికారం ఇచ్చి తక్షణమే బోర్లు వేయించాలి. బోర్లకు పర్మిషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దానిపైన మంత్రిగారు ఈ సమావేశాలు అయిపోయిన తరువాత ఇన్‌స్పెక్షన్ చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడితే తప్ప ప్రభుత్వం ఈ వేసవిని ఎదుర్కోవడం చాలా కష్టదాయకమైన విషయమని తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా ఎనుగొండ గ్రామ శివారు లక్ష్మీనాయక్ తండాలో ఫిబ్రవరి మాసం నుండి నీళ్లకు ఇక్కట్లు పడుతున్నారు అనేది గమనించారా ? దానికి అనుగుణంగా మంత్రిగారి దృష్టికి తెచ్చాము. దానికి మంచినీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉందా ? గత

సంవత్సరం మీ హయాములో మంత్రిగారు స్పష్టంగా ఇస్తామని చెప్పారు . ఈ సంవత్సరం కాదు, 2009 లో చెప్పారు. ప్రాథమిక పాఠశాలలకు, ఉన్నత పాఠశాలలకు నీటి సరఫరా కల్పిస్తామనే మాట చెప్పారు . ఇంతవరకు దాని వూసు కూడా లేదు. ఇప్పటికయినా రాష్ట్రంలో ఉండే పాఠశాలలన్నింటికీ నీటి సరఫరా కల్పించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసే అవకాశం ఉందా ?

మ.12.20

విద్యా కార్పొరేషన్ అనే కార్పొరేషన్‌ను మా దగ్గర ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఏర్పాటు చేసారు. అక్కడ ఇంజనీర్లు లేరు కాబట్టి, మా కార్పొరేషనులో ఇంజనీర్లు వున్నారు కాబట్టి ఈ కార్పొరేషను ద్వారా నీటిసరఫరా కల్పించి, వర్క్సును దీని ద్వారా చేపట్టే అవకాశం వుందా?

శ్రీ గుండుమల తిప్పేస్వామి : సర్, రాష్ట్రంలోనే అనంతపురం జిల్లాలో ప్రత్యేకమైన పరిస్థితులు వున్నాయి కాబట్టి మా జిల్లాలో ఎక్కువ సంఖ్యలో బోర్లను వేయాలని కోరుతున్నాను. శ్రీరాంరెడ్డి త్రాగునీటి పథకం ద్వారా మడకశిర, హిందూపురం ప్రాంతాలలో పనులు జరుగుతున్నాయి. అవి చాలా సబ్‌స్టాండర్డ్‌గా, లో క్వాలిటీ పనులు జరుగుతున్నాయి. దాదాపు రూ.600 కోట్లతో చేపట్టిన పనులు కాబట్టి మంత్రి గారు చొరవ తీసుకుని ఈ పనులను సక్రమంగా చేయించి ప్రజలకు ఉపయోగపడేలాగ ఆ స్కీమ్‌ను తీర్చిదిద్దాలని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : సర్, రాజమండ్రి నగరం నుంచి వెళ్లే మురుగునీరు నల్లా ఛానల్ ద్వారా అప్‌స్ట్రీమ్‌లో కలుస్తూ వుంటే, డౌన్ స్ట్రీమ్‌లో వాటర్ వర్క్స్ వుంది. దానివల్ల ఏదైతే మురుగునీటిని ఇన్‌టేక్‌గా తీసుకుంటున్నామో, దానిని మంచి నీటిగా ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. అదే విధంగా తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి మంచి నీటి చెరువులు కాలుష్యమైపోయాయి. వాటినన్నిటినీ పారిశ్రామిక వ్యర్థాలనుంచి రక్షించడానికి కాని, రొయ్యల చెరువుల నుంచి వచ్చే కాలుష్యం నుంచి రక్షించడానికి కాని, డెడికేటెడ్ ఛానెల్‌ను నిర్మించాలనే ప్రతిపాదన చాలా రోజుల నుంచి వుంది. దానిని ఇతర డిపార్టుమెంట్స్‌తో కోఆర్డినేట్ చేసుకుని, ఆర్‌డబ్ల్యుఎస్ వారు ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తే, తూర్పు గోదావరి జిల్లా వారికి రక్షిత మంచి నీటిని కల్పించే అవకాశం వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై. శివరామిరెడ్డి (అనంతపూర్) : సర్, ఉరవకొండ నియోజకవర్గంలో ఇప్పటికే లెఫ్ట్ ఓవర్ విలేజెస్ చాలా వున్నాయి. ఎస్టిమేషన్లు తయారయిపోయాయి. ఎండాకాలం వచ్చేసింది, వున్న బోర్లు కూడా డ్రై అయిపోతున్నాయి. అట్లాగే ఉరవకొండ మేజర్ టౌన్. ఎలక్ట్రిసిటీ ప్రాబ్లమ్ వల్ల అక్కడ నీరు సరఫరా చేయలేని పరిస్థితి వుంది. కాబట్టి వాటికన్నిటికీ 24 గంటలు ఎలక్ట్రిసిటీ ఇచ్చి వాటర్ సప్లయ్ చేసే అవకాశం వుందా ? అట్లాగే లెఫ్ట్ ఓవర్ విలేజెస్‌కు ఈ స్కీమ్ క్రింద వాటర్ సప్లయ్ చేసే అవకాశం వుందా అని అడుగుతున్నాను. అట్లాగే బోర్లను వేసి నీటి సరఫరా చేయాలని కూడా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు (కరీంనగర్) : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు రూ.7 కోట్లు బాకీ పడింది. డ్యూస్ వుండడం వల్ల ఓహెచ్‌ఎస్‌ఆర్ లు కంప్లీట్ అయిపోయినా, పైప్‌లైన్స్ కంప్లీట్ అయిపోయి, పవర్ కనెక్షన్ లేకపోవడం వల్ల వాటర్ సప్లయ్ స్కీమ్స్ అన్నీ ఆగిపోయి వున్నాయి. కాబట్టి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు వున్న బకాయిలు రూ.7 కోట్లను ఎప్పటిలోగా చెల్లిస్తారు ? తక్షణమే బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, మంచినీటి సరఫరా 4 రకాలుగా జరుగుతుంది. ఒకటి, బోర్ విత్ హాండ్ పంప్, రెండు, డైరక్ట్ పంపింగ్, మూడు బోర్ విత్ ఒహెచ్ఎస్ఆర్, నాలుగోది ప్రాజక్టులు. హాండ్ పంప్స్ గల బోర్లు ఎండిపోవడానికి గల కారణాలు ఏమిటో తెలుసుకునేందుకు, జియలాజికల్, జియో ఫిజికల్ డిపార్టుమెంటు ద్వారా సర్వే చేయిస్తే, మంచి ఫలితాలు వస్తాయి. సిమెంటు రోడ్లు ఎక్కువగా వేసినందువల్ల రీఛార్జ్ లేక ఎక్కువ బోర్లు ఎండిపోతున్నాయి. దానికి సంబంధించి కూడా జియలాజికల్, జియో ఫిజికల్ డిపార్టుమెంటు ద్వారా సర్వే చేయిస్తే, బోర్లు ఎండిపోవడానికి అవకాశాలు లేకుండా మనం చర్యలు తీసుకోవచ్చు.

సభ్యులందరూ చెప్పారు, షార్టేజాఫ్ ఇంజనీర్లు, షార్టేజాఫ్ పంప్ మెకానిక్స్, షార్టేజాఫ్ ఫైండర్స్ అని. పంప్ మెకానిక్స్ కూడా లేని పరిస్థితులలో మనం వున్నాము. ఆర్‌డబ్ల్యుఎస్‌లో వుండే ఇంజనీర్లు మా మీద కూడా వత్తిడి చేస్తూ వుంటారు. మేము పి.ఆర్‌కు పోతామని అంటూ వుంటారు. కేంద్రం నుంచి పిఎంజిఎస్‌పై, నాబార్డ్ నుంచి వచ్చే నిధులతో కొత్త కొత్త పథకాలు వస్తూ వుంటాయి, ఆ నిధులను ఖర్చు చేయడానికి మనకు ఇంజనీర్లు లేరు. ఇంజనీర్ల కొరత చాలా వుంది. వారిని అక్కడకు తీసుకున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. వారిని డెప్యుటేషన్ పద్ధతి మీద తీసుకుని పని చేయించుకుంటున్నారు. అందువల్ల ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఇంజనీర్లను రిక్రూట్ చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో హాండ్ పంప్ మెకానిక్స్ కొరత చాలా వుంది. వారిని కూడా ఏదో ఒక రూపంలో తీసుకోవాలని కోరుతున్నాను. కాని ఆ హాండ్ పంప్స్ రిపేర్ కావు. ఎందుకంటే ఫైండింగ్ చేసే సిస్టమ్ మన దగ్గర లేదు. మన దగ్గర 28000 ఒహెచ్ఎస్ఆర్‌లు వుంటే, మెయిన్టెనెన్స్‌కు మెకానిజం లేదు. రోడ్లు వగైరా వగైరా డిపార్టుమెంట్లలో మెయిన్టెనెన్సు వుంది. కాని రాష్ట్రం మొత్తం మీద 28000 ఒహెచ్ఎస్ఆర్‌లు వున్న గ్రామీణ నీటి సరఫరా శాఖలో మెయిన్టెనెన్స్‌కు మెకానిజం లేదు కాబట్టి అక్కడ మెయిన్టెనెన్సుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ రోజు యావత్ రాష్ట్రమంతా కరవు కాటకాలతో చాలా ఇబ్బంది పడుతోంది. మనకందరికీ తెలుసు, రాష్ట్రంలో 1068 మండలాలను కరవు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లేర్ చేసింది. ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను ప్రపంచ బ్యాంకు నుంచి రూ.864 కోట్లు తీసుకువచ్చినందుకు మన రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

తరువాత, మా తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజక వర్గంలో గుడిమళ్లంక అనే ప్రాంతంలో వున్న పంపింగ్ స్కీమ్ అటు మల్కిపురం మండలానికి కాని, ఇటు సఖినేటిపల్లి మండలానికి కాని, మంచినీటి కొరతను తీరుస్తోంది. అక్కడ వున్న ప్రెజర్ సరిపోకపోవడంవల్ల టెయిల్ ఎండ్స్‌లో గ్రామాలకు నీరు వెళ్లక ప్రజలు దాహార్తితో అల్లాడుతున్నారు. తీర ప్రాంతంలో ఆ గ్రామాలలో బోరు బావులు వేయడం సాధ్యం కాదు కాబట్టి, అవన్నీ ఉప్పు నీటితో నిండి వుంటాయి కాబట్టి ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, రక్షిత మంచినీటి సరఫరా కోసం వెచ్చిస్తున్న నిధులను ఎక్కడా పిల్‌ఫ్రేజ్ లేకుండా ఖర్చు పెట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. రాజలింగం (అసెంబ్లీ) : అధ్యక్షా, రాష్ట్రంలో చేర్యాల, జనగామ ప్రాంతాలు చాలా ఎత్తయిన ప్రదేశంలో వున్నాయి కాబట్టి భూగర్భ జలాలు లోతుకు పోయి, ఫ్లోరైడు ప్రభావం పెరిగి చాలా అనర్థాలకు లోనయ్యే పరిస్థితులలో 1999 కంటే ముందు కేంద్ర ప్రభుత్వం రూ.42 కోట్లతో సిపిడబ్ల్యు స్కీమ్‌ను మంజూరు

చేయడం జరిగింది. నేను 1999లో శాసన సభ్యుడిని అయిన తరువాత ఆ కార్యక్రమాన్ని ఇంప్లిమెంటు చేయలేని పరిస్థితులలో ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురాగా, అది రూ.76.66 కోట్లకు ఎస్టిమేషన్ పెరిగింది. అది ఏమైనా ఇంప్లిమెంటు చేసే అవకాశం వుందా ?

ఈ మధ్య దేవాదుల కార్యక్రమంలో భాగంగా మీద బొమ్మకూరులో ఒక రిజర్వాయరు, అయినాపూరు తపస్సుపల్లిలో ఒక రిజర్వాయరు ఏర్పాటు చేసి, ఒక దానికి రూ.30 కోట్లు, మరొక దానికి రూ.13 కోట్లు పెట్టినట్లు తెలిసింది. దాని ద్వారా మంచినీటి సరఫరా చేస్తారని మాకు తెలుస్తోంది. ఈ రిజర్వాయరు తయారయ్యే లోపల వాటికి టెండర్లు పెట్టి పనులు కంప్లీట్ చేసే పరిస్థితి వుందా ?

శ్రీ పి. విశ్వరూప్ : సర్, గౌరవ సభ్యులు దాదాపు 17 మంది మాట్లాడారు. ఈ ప్రభుత్వం తీసుకున్న చక్కటి చర్యల గురించి తప్పనిసరిగా చెప్పిన తరువాత, గౌరవ సభ్యులు వ్యక్తిగతంగా వారి వారి ప్రాంతాలలోని సమస్యల గురించి ఏవయితే మాట్లాడారో, దానికి సమాధానం తెలియజేయడం జరుగుతుంది. 2009-10లో, అతి తక్కువ వర్షపాతం నమోదైంది. మెదక్, పశ్చిమ గోదావరి, నిజామాబాదు, అనంతపురం, కడప, చిత్తూరు, అదిలాబాదు, వరంగల్లు, ఖమ్మం, మరియు ప్రకాశం జిల్లాల్లో 20 శాతం నుంచి 50 శాతం వరకు లోటు వర్షపాతం నమోదైంది. కొన్ని జిల్లాలలో భూగర్భ జలాల స్థాయిలు 16 మీటర్ల లోపుకు పడిపోయాయి. ఇందులో 15 మీటర్లను ఆందోళన కలిగించే స్థాయిగా పరిగణించవచ్చును. 15 జిల్లాలలో పరిస్థితి చాలా తీవ్రంగా వుంది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

మ.12.30

MR.CHAIRMAN: Statement is placed before the House. You can give clarification. Mr.Changal Rayudu please take your seat.

శ్రీ పి. విశ్వరూప్: అధ్యక్షా, సభ్యులు రామిరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, టిజివి కృష్ణారెడ్డి, శర్మ, నర్సిరెడ్డి, శ్రీనివాస్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, తిప్పేస్వామి, శివరామిరెడ్డి, భాను, చెంగల్రాయుడు, పద్మరాజు, రాజలింగంగార్లు మొదలైన గౌరవసభ్యులందరూ మాట్లాడారు.

(అంతరాయం)

గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలు అన్ని సందర్భాలలో తప్పకుండా పరిగణనలోకి తీసుకొంటాము. శ్రీనివాస్‌గారు ఏజెన్సీ ప్రాంతాల్లో బోరుబావులకి అదనంగా డబ్బు కావాలన్నారు. హిల్‌టాప్ ఏరియాల్లో అదనంగా డబ్బులు కావాలని అన్నారు. ఆ విషయం మా దృష్టిలో ఉంది. బోరుబావులకి ఇంత పర్టికులర్ అమౌంట్‌అని లేదు. అదనంగా డబ్బు అవసరం అయితే, కలెక్టర్‌గారు శాంక్షన్ ఇస్తే, డబ్బు తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. పాఠశాలల విద్యార్థులకు నీరు గురించి అడిగారు. ఆ విషయాలు వివరంగా చెబుతాను. సుబ్బారెడ్డిగారు యుద్ధప్రాతిపదికన నిధులు ఇవ్వాలని, ఎలక్ట్రికల్ సమస్యలు లేకుండా చేయాలని అన్నారు. తప్పకుండా త్రాగు నీటి కోసం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులను విడుదల చేస్తాము. ఇప్పటికే కలెక్టర్‌గారు రూ.39 కోట్లు ఏజెన్సీ ప్రాంతాలలో నిధులు విడుదల చేశారు. రూ.84 కోట్లు వివిధ జిల్లాలలో రిలీజు చేశాము. అది సరిపోదని

మరొక రూ.84 కోట్లు 22 జిల్లాలకు జిల్లాకు రూ.4 కోట్లు చొప్పున త్వరలో విడుదల చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము.

వేసవిలో శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాల్లోకి వెళతారు కాబట్టి వారి వారి నియోజకవర్గాలలో ఉన్న బోరుబావుల గురించి అడిగారు. వాటికి ఇబ్బంది రాకుండా రూ.1 కోటిలో రూ.25 లక్షలు బోరుబావులకి తీసుకొనే విధంగా ప్లాన్‌లో ప్రపోజల్ చేయడం జరిగింది. ఆ దిశగా చర్యలు తీసుకొంటున్నాము. రూ.25 లక్షలకన్నా ఎక్కువ కావాలంటే సదరు ఇన్‌ఛార్జ్ మంత్రివద్ద అనుమతి తీసుకొని రూ.50 లక్షలో, రూ.75 లక్షలో ఎంత కావాలంటే అంత ఏసిడిపి నిధుల నుండి వినియోగించుకొనే అవకాశం ఉంది.

సుధాకరరెడ్డిగారు మహబూబ్‌నగర్ జిల్లా గురించి చెప్పారు. అక్కడ తండాలలో త్రాగునీటి గురించి చర్య తీసుకోవడం జరిగింది. మహబూబ్‌నగర్ వరల్డ్ బ్యాంక్ నిధుల కింద కవర్ అవుతుంది. కాబట్టి వరల్డ్ బ్యాంక్ నిధుల ద్వారా గౌరవ సభ్యులు చెప్పిన పనులు టేకప్ చేస్తాము. తిప్పేస్వామిగారు అనంతపురం జిల్లా గురించి చెప్పారు. గత ఐదు సంవత్సరాల నుండి చూస్తే, ఆ జిల్లాకు అత్యంత నిధులు వినియోగించడం జరిగింది. ఒక్కో స్కీమ్‌ని రూ.500 కోట్లు, రూ.600 కోట్లతో చేయడం జరిగింది. నాగిరెడ్డి ప్రాజెక్ట్ , శ్రీరాంరెడ్డి ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. శివరామిరెడ్డిగారు ఉరవకొండ గురించి చెప్పారు. అక్కడ మిగిలి పోయిన పనులను ఈ స్కీమ్‌లో తీసుకొని పూర్తి చేయడం జరుగుతుంది. భానుగారు రూ.7 కోట్లు బాలెన్స్ ఉందని చెప్పారు. సదరు ఫైల్ ప్రాసెస్‌లో ఉంది. వచ్చే 10 రోజుల్లో రూ.7 కోట్లు క్లియర్ చేస్తాము. ఎండిన బోరుబావుల గురించి చంగల్‌రాయుడుగారు మాట్లాడారు. వాటిని సర్వే చేయించి ఎక్కడ బోరు బావులు అనుకూలంగా ఉన్నాయో అక్కడ వాటిని వేయిడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు నర్సిరెడ్డిగారు నిజామాబాద్ జిల్లాలో ఏ.ఇ.,ల గురించి చెప్పారు. ఐదుగురు పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు డెప్యుటేషన్ మీద వెళ్లారని చెప్పారు. 190 ఏ.ఇ.,పోస్టులకు సంబంధించి ఇప్పుడే క్లియర్ చేశాము. ఉత్తర్వులు ఇస్తున్నాము. అయితే ఏ.ఇ.ఇ., పోస్టులకు సంబంధించి సమస్య ఉంది. 190 ఏ.ఇ. పోస్టులకు ట్రైనింగ్ ఇచ్చి త్వరలో విధులకు పంపిస్తాము. పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్‌కి ఎవరైతే ఏ.ఇలు వెళ్లారో వారి స్థానాలలో డెప్యూటేషన్ మీద ఏఇ.,లకు ట్రైనింగ్ ఇచ్చి పోస్ట్ చేయడం జరుగుతుంది. మండలానికి ఒక జె.ఇ., చొప్పున చూస్తారు. ఎక్కడయితే త్రాగు నీటి సమస్య ఉందో ఆ సమస్యను పరిష్కరించడానికి మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశాము. ప్రతి రోజు త్రాగునీటి మీద రెవ్యూ చేస్తున్నాము. కలెక్టర్ వద్ద తగిన నిధులు ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కలెక్టర్ వద్ద ఉన్న నిధులను చెప్పవలసిన పని లేకుండానే వెంటనే ఇవ్వడం జరుగుతుంది, ఆ మేరకు కలెక్టర్లకు ఆదేశాలు కూడా జారీ చేయడమైనది.

ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ప్రాంతాలకు రెండవ ఫేజ్ క్రింద డబ్బులు అడిగారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే సంవత్సరం 2011 మార్చి నెలాఖరుకల్లా మొత్తం ఫ్లోరైడ్ ఏరియాలను కవర్ చేస్తాము. రెండవ ఫేజ్‌కి నిధుల కొరత లేదు. ఇప్పటికే ఎన్‌ఆర్‌ఇజిపి., కింద డబ్బులు రూ.800 కోట్లు రిలీజు చేయడం జరిగింది. ఈ శాసనసభ సమావేశాల్లో మరొక ఉత్తర్వును రిలీజు చేస్తాము. ఏ విధమైన నిధుల కొరత లేకుండా ఉండేటట్లుగా చర్యలు తీసుకొని ప్రజలంద రికి నీరు అందిస్తాము. టి.జి.వి. కృష్ణారెడ్డి గుంటూరులో ఏ.ఇ. పోస్టు గురించి మాట్లాడారు.

ఏఆర్‌డబ్లుఎస్., క్రింద 300 పనులు చేపట్టారు. పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. తప్పకుండా వాటి మీద చర్యలు తీసుకొంటాము. శర్మ గారు విశాఖపట్టణంలో త్రాగు నీటి సమస్య గురించి చెప్పారు. రెండు నెలల క్రితమే టెండర్ ద్వారా సర్వే పూర్తయి పనులు ప్రారంభమయినాయి. విశాఖపట్టణంలో ఉన్న సమస్యల దృష్ట్యా విశాఖపట్టణాన్ని వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్ట్ క్రింద చేర్చడం జరిగింది. రూ.150 కోట్ల పనులు రాబోయే మొదటి వారంలో ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తాము.

జ లీ విల్సన్‌గారు కృష్ణా నీటి స్కీమ్ గురించి చెప్పారు. ఎస్.సి., ఎస్.టి ఫండ్స్ నిరుపయోగంగా లేవు. అవన్నీ ఎప్పటికప్పుడు సర్వే చేసి ఎక్కడయితే నిరుపయోగంగా ఫండ్స్ ఉన్నాయో వాటన్నింటిని మరలించి త్రాగునీటికి కేటాయించడం జరిగింది. రక్షిత మంచి నీటి సరఫరాకి సంబంధించి సెపరేట్ లైన్ వేయాలన్నారు. తప్పకుండా వారి సూచనను పరిగణనలోనికి తీసుకొని చేస్తాము. తోటల ద్వారా వెళ్లే పైప్ లైన్లకు ఎప్పుడయినా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే, త్రాగునీటికి సమస్య ఏర్పడుతుందని, విడిగా లైన్ వేస్తే బాగుంటుందని అన్నారు. తప్పకుండా ఆ విషయం ఆలోచిస్తాము. అదే విధంగా పనివారికి మినిమం వేజెస్ ఇవ్వడం లేదన్నారు. మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో చర్చించాము. త్వరలో ఒక నిర్ణయం తీసుకొంటాము. దుర్గేష్‌గారు ఒక విషయం చెప్పారు. తప్పకుండా ఆ విషయంలో చర్య తీసుకుంటాము. అది ప్రాసెస్‌లొ ఉంది. సుబ్బారెడ్డిగారు రాయచోటికి సంబంధించి నీటి వ్యాపారం జరుగుతోందని చెప్పారు. నీరు అమ్ముకుంటున్నారని ఆవేదనను వ్యక్తపరచారు. అక్కడ ఒక మాఫియా తయారయి ఉందని మా దృష్టికి వచ్చింది. దానిని అరికట్టడానికి ఆర్‌డబ్ల్యుఎస్., ద్వారా చర్యలు చేపడతాము. మేము ట్యాంకర్లను పంపించి నీరు అందచేయడం జరుగుతుంది. జవాబులో ఇవ్వడం జరిగింది.

త్రాగునీటి కొరకు ఎప్పుడూ లేనంతగా ఈ సంవత్సరం నిధులు రిలీజు చేశాము. ప్రత్యేక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని నిరుపయోగంగా ఉన్న డబ్బును త్రాగు నీటి కొరకు కేటాయించి తక్షణ చర్యలు చేపడతాము. సభ్యులు ఆవేదన పడవలసిన అవసరం లేదు. తప్పకుండా నీటి సరఫరాకి సంబంధించి అత్యంత జాగ్రత్తలు తీసుకుంటాము. ఏ విధంగానూ ఆటంకాలు వేసవిలో లేకుండా చేస్తాము. త్రాగునీటికి సంబంధించి ఎక్కడ ట్రాన్స్‌పోర్టేషన్ కావాలో వెంటనే సంబంధించిన ఎండిఓ.లకు తెలపవలసిందిగా కోరుతున్నాను.

మ.12.40

తప్పనిసరిగా మీరు చెప్పిన ప్రకారం ఎక్కడెక్కడ ఏ గ్రామంలో ఎన్ని ట్యాంకర్సు ద్వారా సరఫరా చేయాలో చెబితే ఎండివో గారు అమలు చేస్తారు. దానికి మాత్రం ఏ విధమైన నిధుల కొరతా లేదు. కేవలం కంటెంజెన్సీ ప్లాను కింద రూ.39 కోట్లు అయినప్పటికి, రూ.50 కోట్లు అయిప్పటికీ సిఆర్ఎఫ్ ద్వారా మేము చేస్తాము. నిధుల కొరత లేదు. సిఆర్ఎఫ్ నార్మ్సు ప్రకారం వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా నార్మ్సుకి సూట్ కావాలి. ట్రాన్సుపోర్టేషనుకి వందు కోట్లు అయినా ఫరవాలేదు. కాబట్టి గౌరవ సభ్యులు తమ తమ నియోజకవర్గాలకు వెళ్లినపుడు ఎక్కడైనా ట్రాన్స్‌పోర్టేషను కావాల్సి వస్తే, ఇమీడియెట్‌గా ఎండివోలు, ఆర్‌డివోలతో మాట్లాడి ఆ సమస్యల్ని సార్టవుట్ చేసుకోండి. నీటి సరఫరాకి ఏ విధమైన నిధుల కొరతా లేదని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : మంత్రి గారిని ఒక క్లారిఫికేషను అడుగుతున్నాను. బోర్ల మెకానిక్‌ల కొరత ఉన్నందున నిరుద్యోగ యువకులకి ప్రత్యేక శిక్షణ నిచ్చి, బోర్ మెకానిక్‌ల కొరత తీర్చడానికి ప్రభుత్వం చర్యలు

తీసుకుంటుందా? ప్రతి గ్రామంలో ఉమ్మడి చెరువులుండేవి. కాలవలు వచ్చేక చెరువుల్ని ఆక్రమించారు. ఆ చెరువులను మళ్లీ స్వాధీనం చేసుకుని, ఆ చెరువుల్ని మళ్లీ పునరుద్ధరిస్తారా?

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, ఎన్ఆర్ఇజిపి ద్వారా గ్రామాలలో గ్రౌండ్ వాటర్‌ను రీచార్జి చేయడానికి అనేక చర్యలు చేపట్టాము. దానిలో చెరువులు కూడా తవ్వుతున్నాము. గతంలో వుండేవి. తర్వాత వాటిని ఆక్ర మించారు. అవి పూడుకుపోయాయి. మళ్లీ ఈవేళ గ్రౌండు వాటరు రీచార్జికి వచ్చిన సజెషన్సులో అది కూడా వుంది. మేము ఎన్ఆర్ఇజిపి ద్వారా చెరువుల్ని తవ్వుతున్నాము. గ్రామాలలో చెరువుల రీచార్జి విషయంలో తప్ప నిసరిగా ఏమేమి చర్యలు తీసుకోవాలో మా డిపార్టుమెంటు ద్వారా సెపరేటు ట్రైనింగు కూడా ఇచ్చి, తీసు కుంటాము అధ్యక్షా.

శ్రీ అరికెల నరసారెడ్డి : గ్రామ పంచాయతీలకు ఈ బోర్లను అప్పజెప్పేరు. మీరు రిపేర్లు చేసుకుని తర్వాత బిల్లు పెట్టమన్నారు. దాని వల్ల ప్రాబ్లెం సాల్వ్ కాదు. కాబట్టి డిపార్టుమెంటు వారు టేకప్ చేసి చేయాలి అధ్యక్షా.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : మంత్రి గారు పవర్ విషయం చెప్పలేదు. పవర్ లేకపోవడం వల్లనే కంటిన్యూస్‌గా ఓహెచ్ఎస్ఆర్‌లకు నీళ్లు ఎక్కించకుండా ఇబ్బంది కలుగుతోంది కాబట్టి, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటును రిక్వెస్టు చేసి, కనీసం వాటర్ సప్లయి స్కీమ్సుకైనా పవర్ ఇచ్చేట్లు చేయాలని చెబుతున్నాను అధ్యక్షా.

శ్రీ పి. విశ్వరూప్ : గౌరవ సభ్యులు చెప్పింది చాలా ఇంపార్టెంటు ఇష్యూ. డ్రింకింగ్ వాటర్ స్కీమ్సుకు 24 గంటలూ కరెంటు ఇవ్వాలన్నది ఆల్‌రెడీ ప్రభుత్వ ఆలోచన. ఆల్‌రెడీ గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుతో డిస్కస్ చేసి, తప్పనిసరిగా ఆ సూచనను పరిగణనలోకి తీసు కుంటాము.

శ్రీ ఎన్. రాజలింగం : జనగాం-చేర్యాల స్కీము గురించి చెప్పండి. అది అడుగంటిపోయింది.

శ్రీ పి. విశ్వరూప్ : జనగాం-చేర్యాల స్కీము ఆన్‌గోయింగ్ స్కీము. ఆల్‌రెడీ సెకండ్ ఫేజ్ దేవాదులలో తీసుకోవడం జరిగింది. తప్పనిసరిగా దానిలో కంప్లీట్ చేస్తాము.

MR. CHAIRMAN: Now, we will take up Bills.

<u>ప్రభుత్వ బిల్లులు</u>

**<u>i)2009, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు</u>**

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

SRI R. VENKAT REDDY (MINISTER FOR CO-OPERATION, LABOUR, EMPLOYMENT, FACTORIES & BOILERS): Chairman Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 (L.A.Bill No.22 of 2009) (As passed by the A.P. Legislative Assembly) be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved. The question is

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 (L.A.Bill No.22 of 2009) (As passed by the A.P. Legislative Assembly) be taken into consideration."

Minister garu! Can you explain the salient features of the Bill?

శ్రీ ఆర్. వెంకట రెడ్డి : అధ్యక్షా, పారిశ్రామిక వివాదాల చట్టం, 1947 లోని 2 (ఎన్) (vi) వ పరిచ్ఛేదం ప్రకారం మొదటి అనుసూచిలో నిర్దిష్టపరచబడిన ఏదేని పరిశ్రమను ప్రజోపయోగ సర్వీసుగా ప్రఖ్యానింపవచ్చునని సముచిత ప్రభుత్వము సంతృప్తి చెందినట్లయితే, దానిని అత్యయిక పరిస్థితి లేదా ప్రజాహితము దృష్ట్యా అట్లు అవసరమని భావించి అధిసూచన జారీ చేయడం ద్వారా ప్రఖ్యానించవచ్చును. సదరు అంశము (vi) లోని మినహాయింపు, అధిసూచనలో పేర్కొనబడిన కాలావధి మొదటి విడతలో ఆరు నెలలకు మించరాదని, అయితే ఆయా సమయములందు ఆ కాలావధిని ఆరు నెలలకు మించని ఏదేని కాలావధికి అదే మాదిరి అధిసూచన ద్వారా పొడిగించవచ్చునని నిర్దేశిస్తుంది.

ఒకే తడవ ఆరు నెలల వరకు దానిని ప్రజోపయోగ సర్వీసుగా ప్రఖ్యానించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి వీలు కల్పిస్తూ 26.10.1995వ తేదీ గల కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల (కార్మిక. 1) శాఖ వారి జిఓఎంఎస్ నెం.41 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 100% ఎగుమతికై ఉద్దేశించిన యూనిట్ల సేవలను రాష్ట్ర ప్రభుత్వము ఇదివరకే పారిశ్రామిక వివాదముల చట్టము యొక్క మొదటి అనుసూచిలో చేర్చింది.

అధిసూచనలను ప్రతి ఆరు నెలల కొకసారి జారీ చేయవలసి వస్తున్నందున, అది అనేక పరిపాలనాపరమైన సమస్యలకు మరియు ఆలస్యములకు కారణమౌతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 12.4.2000 తేదీ గల కార్మిక, ఉపాధి మరియు ఫ్యాక్టరీల (కార్మిక. 1) శాఖ వారి లేఖ నెం. 429/ కార్మిక-1/ఎ1/2000 లో, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లోని 2 (ఎన్) పరిచ్ఛేదమును తగు విధంగా సవరించడం ద్వారా నోటీసును ఈయకుండా సమ్మెలను మరియు లాకౌట్లను నిరోధించడానికి 100% ఎగుమతికి ఉద్దేశించిన యూనిటు మరియు ఎగుమతి ప్రాసెసింగు జోన్లలో ఉన్నటువంటి యూనిట్లలోని సర్వీసులను, శాశ్వత ప్రాతిపదికపై ప్రజోపయోగ సర్వీసులుగా ప్రఖ్యానించుటకైన ప్రతిపాదిత శాసనముపై తమ అభిప్రాయములను తెలియజేయవలసిందిగా క్రొత్త ఢిల్లీలోని భారత ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ, వారిని కోరింది. భారత ప్రభుత్వ ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి 23.4.2001 తేదీ గల లేఖలో పారిశ్రామిక వివాదముల చట్టము (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2000 ను రాష్ట్ర శాసన మండలిలో ప్రవేశపెట్టడానికి తమకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేసింది.

తదనుసారంగా మరియు దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ హితముల దృష్ట్యా, పారిశ్రామిక వివాదముల చట్టం, 1947 లోని 2 (ఎన్) పరిచ్ఛేదము క్రింద తగు విధముగా మరొక వినాయింపును చేర్చుట ద్వారా ఏక కాలంలో

మూడు సంవత్సరముల కాలావధికి 100% ఎగుమతికి ఉద్దేశించిన యూనిటును మరియు ఎగుమతి ప్రాసెసింగు జోన్లలో / ప్రత్యేక ఆర్థిక జోన్లలో నున్న యూనిట్లను ప్రజోపయోగ సర్వీసులుగా ప్రఖ్యానించుట అవసరమని భావించింది.

ఐదు రోజుల క్రితమే శాసన సభ దీనిని ఆమోదించింది కాబట్టి, ఈ బిల్లును ఇక్కడ కూడా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చేక ఎస్ఇజడ్‌లు, ఇపిజడ్‌ల పేరుతో పెద్ద ఎత్తున రైతుల భూములను తీసుకుని ఉపాధి కల్పించకపోవడం ఇప్పటికి ఇంకా మిగిలి వున్న సమస్య. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ చర్య కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఈ చట్టానికి సవరణలు తీసుకువస్తున్నారు అధ్యక్షా. ఆరు మాసాల నుంచి మూడు సంవత్సరాల వరకూ సమ్మెను నిషేధించడం అంటే కార్మికుల హక్కును నిషేధించడమేనని తమ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా చట్ట సవరణ జరిగితే మీరిచ్చిన ఎస్ఇజడ్‌లు, ఇపిజడ్‌ల లో పెద్ద ఎత్తున విదేశాల నుంచి వచ్చిన పెట్టుబడిదారులకు మీరు రక్షణ కల్పించినట్లు అవుతుంది దీని ద్వారా. అదే కాకుండా స్వదేశంలో బతుకుతున్న కార్మికులకు సమ్మెను నిషేధించి, పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ కింద ఎస్ఇజడ్‌లలో ఉన్న అన్ని పరిశ్రమలకు, ఇపిజడ్‌లలో ఉన్న అన్ని పరిశ్రమలకు దీనిని వర్తింపజేయడం ద్వారా, పరిశ్రమలన్నీ కూడా ఎస్ఇజడ్‌లలోకి పోవడం కోసం మీరు ఎంకరేజ్ చేసినట్లు అవుతుంది అధ్యక్షా.

మ.12.50

పరిశ్రమలు ఇప్పటికి ఇ.పి.జడ్.లు ఉన్నాయి. ఇ.పి.జడ్.లలో పనికి రాని పరిశ్రమలు కూడా నడుస్తున్నాయి. వాటన్నిటినీ కూడా పబ్లిక్ యుటిలిటీ క్రింద ప్రభుత్వం చేస్తే, కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి, గుత్తా పెట్టుబడి దారుల ఆధిపత్యం క్రింద భారతదేశంలో ఉన్న కార్మికులు ఊడిగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఆరు మాసాల నుండి మూడు సంవత్సరాలకు పెట్టుకోవాలని అనుకోవడం అంటే బ్రిటీష్ చట్టం లాంటి వాటిని మళ్లీ భారతదేశంలో తీసుకురావడమే అవుతుంది. దీన్ని తీసుకురావడం భారతదేశంలో ఉన్న కార్మికులకు శ్రేయస్కరం కాదు. వారి శ్రేయస్సుని మీరు కాలరాస్తున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు : అధ్యక్షా, ఈ బిల్‌కి పూర్తి స్థాయిలో నా మద్దతు తెలియజేస్తున్నాను. 'సెజ్' లలో కానీయండి, వంద శాతం ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ యూనిట్స్ ఏవైతే ఉన్నాయో, ఈ రాష్ట్రంలో వచ్చే ఈ పరిశ్రమలు, ప్రపంచ స్థాయిలో ఉన్న కంపటీషన్‌ని తట్టుకొని నిలబడాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న ఈ ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ యూనిట్స్, వచ్చే ఒక సంవత్సర కాలంలో ప్రపంచ స్థాయిలో వారికి కమిట్‌మెంట్స్ ఇచ్చి ఉంటాయి. కాబట్టి, వారు చేసిన ఆర్డర్స్ బుకింగ్‌ని బట్టి, వీరు కమిట్‌మెంట్ ఇచ్చి ఉంటే, ఆ కమిట్‌మెంట్స్‌కి స్టాండ్ కావడానికి ఇది ఉపయోగపడుతుంది. కార్మికులు ఏ రోజు పడితే ఆ రోజు, ఏవిధమైన నోటీసులు ఇవ్వకుండా సమ్మెలకు దిగడం వల్ల, ఆ పర్టిక్యులర్ పరిశ్రమ, పూర్తిస్థాయిలో నష్టపోయి ఇండస్ట్రియలైజేషన్ కుంటుబడడానికి అవకాశాలు ఉంటాయి. కాబట్టి, ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ని అభివృద్ధి సాధించడానికి, తప్పనిసరిగా ఈ చట్టంలో సవరణ చేయాల్సిన అవసరం ఉంది. అయితే, కార్మికులు వారి నిరసన తెలియజేయడానికి అనేక విధానాలు, పద్ధతులు ఉన్నాయి. చైనా, జపాన్ దేశాల్లో వారు పనిచేస్తూనే

నిరసనలు తెలియజేస్తారు. ఆ విధంగా కార్మికులు నిరసనలు తెలియజేయడానికి అవకాశం కల్పిస్తుంది. వారు నిరసనలు తెలియజేయడానికి, వారి హక్కులను కాలరాయకుండా కాపాడాల్సిన అవసరం కూడా ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తూ, ఈ బిల్‌కి మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఈ బిల్‌ని ప్రోగ్రెసీవ్ డెమొక్రెటిక్ ఫ్రంట్ తరఫున పూర్తిగా నేను వ్యతిరేకిస్తున్నాను. స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఉన్న పరిశ్రమలను అత్యవసర సర్వీసుల క్రింద పరిగణించాలనేది దీంట్లో ఉన్న ప్రధానమైన సూచన. అత్యవసర సర్వీసులనే వాటికి ఒక కొలబద్ద ఉంది. ఆ సర్వీసులు దెబ్బతినడం వల్ల వెంటనే ప్రజల అవసరాలకు ఇబ్బంది కలిగితేనే అప్పుడు అవి అత్యవసర సర్వీసులు అవుతాయి. విద్యుత్ రంగం, రవాణా, వైద్య తదితర రంగాలు అత్యవసర సర్వీసులు అవుతాయి. బ్యాంకింగ్‌రంగం కూడా అత్యవసర సర్వీసుల రం గం క్రిందకు రాదు. అంతకంటే స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో అత్యవసర సర్వీసులుగా ప్రకటించాల్సినవి ఏమి ఉన్నాయి? దీనికి సంబంధించి ఏ రకమైన వివరణ లేదు. రెండవ విషయం, రాష్ట్రంలో మొట్ట మొదటగా ప్రత్యేక ఆర్థిక జోన్ విశాఖపట్టణంలో ఏర్పాటైంది. అప్పడే దాదాపు 13 సంవత్సరాలైంది. అక్కడ కార్మికులు ఎటువంటి హక్కులకు నోచుకోలేదు. ప్రభుత్వం పరిశ్రమలు ఎలా నడపాలి అని ఆలోచించిన విధంగానే, కార్మికుల ప్రయోజనాలను ఎట్లాకాపాడాలి అని ఆలోచించాలి. కానీ అలా ఆలోచించడం లేదు. దానికి ఉదాహరణే ఈ విశాఖ పట్టణం ఆర్థిక జోన్. అక్కడ 2001 సంవత్సరంలో వరల్డ్‌వైడ్ డైమండ్ ఇతర పరిశ్రమల్లో సమ్మె జరిగింది. సమ్మె జరగడానికి కారణం, కార్మికులను ఉద్యోగాల్లోంచి తీసివేయడమే. వీరిని ఉద్యోగాల్లో నుండి తీసేయడానికి కారణం వారు యూనియన్స్‌ని ఏర్పాటు చేసుకోవడమే. ఒక్క డిమాండ్ కూడా లేదు. అక్కడ ఉన్న మేనేజ్‌మెంట్ ఆఫీసు ముందు ఒక డబ్బా పెట్టింది. మీకేమైనా సమస్యలు ఉంటే వ్రాసి ఆడబ్బాలో వేయమన్నారు. కొంతమంది వ్రాసి వేశారు. అలా వ్రాసి వేసిన వారిని ఉద్యోగాల్లోంచి తీసేశారు. అంత దుర్మార్గంగా ఉంది. కాబట్టి వారు యూనియన్ పెట్టుకొన్నారు. యూనియన్ పెట్టుకొన్నందుకు వారిని ఉద్యోగాల్లోంచి తీసేశారు. వారికి యూనియన్ పెట్టుకొనే హక్కు ఉంది. దీని విషయంలో పోరాటం జరిగితే, ఆ పోరాటం ఎంతవరకు వెళ్లిందంటే ఐ.ఎల్.ఓ. వరకు వెళ్లింది. ఆ అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ ఇచ్చిన సిఫార్సులు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రక్కన పెట్టింది. అక్కడ కార్మిక చట్టం అమలు చేయాలని, అక్కడ కార్మిక శాఖ ఇన్స్‌పెక్షన్‌కి అనుమతించాలని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఫార్సు చేశారు. ఈ సిఫార్సులు 2002వ సంవత్సరంలో చేశారు. నేటికి 8 సంవత్సరాలైనా ఇంతవరకు అవి అమలు కాలేదు. విచిత్రమేమంటే, ఒక స్ట్రేంజ్ ఐక్యత కనిపించేదేమంటే, ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కార్మికుల దగ్గరకు వస్తే రెండు ప్రభుత్వాలు ఒకే రకమైన ఇంటెన్సిటీతో వారిని అణగదొక్కాలనే ఉంది. ఇందులో విశాఖపట్టణం స్పెషల్ ఎకనామిక్ జోన్ ఎక్స్‌పీరియన్స్ తీసుకొంటే, అక్కడ కార్మికుల హక్కులను కాపాడడంలో ఘోరంగా వైఫల్యం చెందింది.ఈ ప్రభుత్వానికి కార్మికుల హక్కులను కాపాడే సత్తా లేనప్పుడు, వారు సమ్మె చేసే హక్కుని కాలరాచే హక్కు ఈ ప్రభుత్వానికీ లేదు. ఈ సవరణ చేయడం అంటే, కార్మికుల నోళ్లను నొక్కడమే అవుతుంది. కాబట్టి మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. ఈ చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ బిల్‌ని నేను వ్యతిరేకిస్తున్నాను. వరల్డ్ బ్యాంకు మాట విని గత ప్రభుత్వం కూడా ఇలానే ప్రయత్నాలు చేసింది. ఇప్పుడు మీరు కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఇది ఈ ప్రభుత్వాన్ని సేవ్ చేయదు. ఒబామాను కూడా సేవ్ చేయదు. జనరల్ మోటార్స్‌లో 60వేల మందిని తీసివేశారు. అమెరికా వారు ఏమీ రక్షణను ఇవ్వలేకపోతున్నారు. వరల్డ్ బ్యాంకుని నమ్ముకొన్న వారు

మునిగిపోవడం తప్ప బయటకు వస్తారని లేదు. ఇండియన్ ఎకానమీ ఈ మాత్రమైనా బ్రతికి బట్ట కట్టడానికి కారణం It is our Public Sector. It is our Life Insurance. It is our Bank Nationalization. అక్కడ ఏ పరిణామాలు కుప్ప కూలడానికి వచ్చాయో, దానికంటే రెట్టింపు కుప్పకూలిపోయేది. ఎందుకంటే, వారిని నమ్ముతున్నారు. వారి రికమండేషన్స్ ఉన్నాయి. It is a continuous process. ప్రభుత్వ కంటిన్యుటీలో ఈ బిల్‌ని తీసుకువచ్చారు. మేము వ్యతిరేకిస్తున్నాము. అసాధారణమైన అధికారాలు వద్దు. అసలు వారు 2000 సంవత్సరంలో ఏమి అధికారాలు అడిగారండి? ఈ ప్రభుత్వం కూడా మళ్లీ అదే అడుగుతోంది. Ministry of Home Affairs, Government of India in their Letter Dated 15-12-2000 have stated that Ministry of Labour is of the view that the State Government may instead of extending the validity period of public utility service on a permanent basis. అడిగింది ఏమిటండి. పర్మనెంట్ బేసిస్‌లోఅక్కడేమీ ఉండడానికి వీల్లేదు. Essential services from time to time రెన్యూవ్యాలు కూడా కాదు. ఉన్నటువంటిది ఆరు నెలలు కాదు, మూడు సంవత్సరాలకు, అసలు పర్మనెంట్‌కే లేకుండా చేయాలని అడిగారు. అది అంత మరీ బాగాలేదులే అని, చూడ్డానికి ఎబ్బెట్టుగా కనిపించి ఉంటుందని, అందుకని మూడేళ్లు పెట్టుకోమని చెప్పారు. ఇది న్యాయ సమ్మతం కాదు. ఏ ప్రభుత్వమైనా సరే ఉద్యోగస్థులను, కార్మికులను మంచిగా చూస్తుంటే శ్రేయస్సుతో ఉంటాయి. Detrimental to their interest గా ఉన్నాయనుకోండి, తప్పకుండా వారి యొక్క శాక మీకు తప్పకుండా తగులుతుంది. ఇది న్యాయసమ్మతం కాదు. కార్మికుల హక్కు ఆనాడు వి.వి. గిరి లాంటి వారు, లేకపోతే మీరు మేము అందరం కలిసి జాతీయోద్యమం నడిపించినప్పుడు ఆ హక్కులను హరించే విధంగా మీరు ఈ ప్రయత్నం చేస్తున్నారు. నేను రాంరెడ్డి వెంకట్‌రెడ్డి గార్ని కోరుతున్నాను, దయచేసి దీనికి మీరు పాత్రధారులు కావద్దని, దీన్ని ఉపసంహరిరచుకోవాలని కోరుతున్నాను. అవసరమైతే మరోమారు వెనక్కు వెళ్లి రివైజ్డ్ ఫారంలో రావడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట రావు (నామినేటెడ్) : అధ్యక్షా, Industrial Dispute Act 1947 ఫస్ట్ షెడ్యూల్‌లో దీని గురించి ప్రస్తావించడం జరిగింది. Section 2(n) లో కొన్ని అత్యవసర సర్వీసెస్‌ల గురించి మెన్షన్ చేయడం జరిగింది. ఉదావారణకు, రైల్వేస్, పోర్ట్స్ అండ్ డాక్, పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్, ఎలక్ట్రిసిటీ, వాటర్ సప్లై. మన రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటు చేయబడిన వంద శాతం ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ యూనిట్స్‌ని, దీంట్లో పనిచేసే కార్మికులు సమ్మె నోటీసులు ఇవ్వకుండా సమ్మె చేయడానికి వీల్లేదన్న ఉద్దేశ్యంతో జి.ఓ.ఎమ్.ఎస్.41, తేదీ 26.10.1995 లో షెడ్యూల్ వన్ లో ఆనాడే చేర్చడం జరిగింది.

మ.1.00

ఇప్పుడు ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట్ షెడ్యూల్ (1) సెక్షన్ (2) క్లాజ్ (ఎన్) సబ్–క్లాజ్ (6)లో పీరియడ్ మెన్షన్ చేయడం జరిగింది. "The appropriate Government may, if feel necessary, can declare any Industry mentioned in Schedule No.1 as Public Utility Service" ఆ రకంగా డిక్లేర్ చేస్తే ఇప్పుడున్న దాని ప్రకారం 6 మాసాల వరకు ఎస్‌ఈజడ్‌లలో పని చేసే కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వకుండా సమ్మె చేయడానికి వీలులేదు. ఈ బిల్లులో తీసుకువచ్చిన సవరణ ప్రకారం 6 నెలలకు బదులుగా మూడు సంవత్సరాలకు పొడిగించమని నిర్దేశించడం జరిగింది. మూడు సంవత్సరాలు అని సవరణ జరిగితే దీని మూలానా కార్మికులకు కొంత ఇబ్బంది ఉన్న మాట నిజం. కొన్ని యాజమాన్యాలు కార్మికుల హక్కులను గుర్తించకుండా కాలరాచే పరిస్థితి ఉంది. అయినా సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేసే హక్కు కార్మికులకు ఉంది. కార్మికుల సమస్యల మీద సరైన దృష్టిపెట్టి వారి న్యాయమైన సమస్యలను యాజమాన్యం తీర్చే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఉదాహరణకు, కనీస వేతనాలు, బోనస్, పీఎఫ్, సాధారణ సెలవులు, సిక్

లీవులు, ఆసుపత్రులలో చికిత్స పొందే సౌకర్యం వంటివి అమలు జరిగేటట్లు సరైన దృష్టి పెట్టి కార్మికులకు అన్యాయం జరగకుండా సరైన చర్య రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే ఈ సవరణతో పెద్దగా నష్టం లేదని భావిస్తున్నాను. దానికి కారణం సమ్మె నోటీసు ఇచ్చి ఎప్పుడైనా సమ్మె చేసే అధికారం కార్మికులకు ఉంది. కాబట్టి ఎస్‌ఈజడ్‌లలో పనిచేసే కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కార్మికుల హక్కులను కాపాడుతూ, వారికి ఇవ్వవలసిన సౌకర్యాలన్నింటిని యాజమాన్యం చేత ఇప్పించే చర్యను ప్రభుత్వం తీసుకుంటే పర్వాలేదని చెబుతూ ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

MR. CHAIRMAN: Now reply to the debate by the Minister.

శ్రీ ఆర్. వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు పొట్ల నాగేశ్వర్ రావు గారు, భాను ప్రసాదరావు గారు, పువ్వాడ నాగేశ్వరరావు గారు, శర్మ గారు, బి. వెంకట రావు గారు మాట్లాడారు. ఇప్పుడు రాష్ట్రంలో 103 స్పెషల్ ఎకనామిక్ జోన్లున్నాయి. ప్రస్తుతం భారత ప్రభుత్వం ఆమోదించిన 10 ఎస్‌ఈజడ్‌లు ఆపరేషన్‌లో ఉన్నాయి. వాటిల్లో చాలా యూనిట్లు పని చేస్తున్నాయి. మొత్తం 323 ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ ఇనిస్టిట్యూషన్లు రాష్ట్రంలో పని చేస్తున్నాయి. ఈ యూనిట్ల ద్వారా ప్రభుత్వానికి ఎంతో విదేశీ మారక ద్రవ్యం వస్తోంది. అలాగే, వాటి ద్వారా కొన్ని లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్నాం. ఈ ప్రభుత్వం కార్మికులకు ఎటువంటి నష్టాన్ని కలుగచేయదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. కార్మిక చట్టాలను అమలుచేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలోనే ఉంటుందనే విషయాన్ని తెలియచేస్తున్నాను. ఈ బిల్లు శాశ్వత పద్ధతిపై కాకుండా, ప్రస్తుతమున్న ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్ట్ ప్రకారం **పబ్లిక్ యుటిలిటీ** కేంద్ర ప్రభుత్వంలో ఆరు నెలలు కాదంటే మూడు సంవత్సరాలకు పొడిగించడానికి నిర్దేశించబడింది. దాని కోసం ప్రత్యేకంగా పెద్దలు చెప్పినట్లు, అప్పటికప్పుడు సమ్మె నోటీసు ఇవ్వడానికి కాని, ఆరు నెలల సమయమంటే పరిపాలన పరంగా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి మూడు సంవత్సరాలుగా చేయడం జరిగింది కాని కార్మికులకు వ్యతిరేకం కాదని మరొకసారి తెలియచేస్తున్నాను. అదే విధంగా ఈ బిల్లు కార్మికుల హక్కులను హరించడానికి ఉద్దేశించబడింది కాదనీ, దీని వల్ల కార్మికుల హక్కులకు ఎటువంటి భంగం కలగదనీ సభకు మనవి చేస్తున్నాను. ఈ బిల్లు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కూడా తోడ్పడుతుందని మనవి చేస్తున్నాను. Hundred percent Export Oriented యూనిట్ల వల్ల రాష్ట్రంలో ఉత్పత్తి అయిన వస్తువులు మరియు సర్వీసుల ద్వారా వచ్చే విదేశీ మారక ద్రవ్యం వల్ల రాష్ట్రం యొక్క ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో ప్రస్తుతం 103 ఎస్‌ఈజడ్‌లుంటే, వాటిలో 10 ఎస్‌ఈజడ్‌లు ఆపరేషన్‌లో ఉన్నాయి. అవి బాగా పని చేస్తున్నాయని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అదే విధంగా, ఈ బిల్లు Hundred percent Export Oriented Units కు సంబంధించింది కాబట్టి ఇది ఎస్‌ఈజడ్‌లకు ఏ మాత్రం వర్తించదు కనుక ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును ఏక గ్రీవంగా ఆమోదించమని మంత్రి గారు అడిగిన దానికి మేము సుముఖంగా లేము. ప్రభుత్వం అప్పటికీ ఏకగ్రీవంగా ఆమోదించాలని భావిస్తే.. మేము వాకౌట్ చేస్తాం.

(ఆ దశలో సర్వశ్రీ ఎం.వి.యస్. శర్మ, కె. జార్జి విక్టర్, విటపు బాలసుబ్రహ్మణ్యం, కె. నాగేశ్వర్ సభ నుండి బయటకు వెళ్లి పోయారు.)

MR. CHAIRMAN: The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

" That Clause 2, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI RAMREDDY VENKAT REDDY (HON'BLE MINISTER FOR CO-OPERATION, LABOUR & EMPLOYMENT, FACTORIES AND BOILERS): Chairman Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009" be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2009 (L.A. Bill No.22 of 2009) (As passed by the A.P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, మా మంచితనాన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాం. ఛైర్మన్ గారు మా మీద కోపాన్ని ప్రదర్శించకూడదు. మేము 25 రోజుల క్రితం మైనింగ్ మీద ఉన్న సీరియస్‌నెస్‌తో చర్చకు అనుమతించమని నోటీస్ ఇచ్చాం.

Mr. Chairman ః You allow me. I will take it up today. Now L.A Bill No.6. Minister for IT.

**ii) 2010 ఆంధ్రప్రదేశ్ క్రీడల అథారిటీల (సవరణల) బిల్లు**

(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI KOMATIREDDY VENKAT REDDY, (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, COMMUNICATIONS, YOUTH SERVICES AND SPORTS): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 (L.A.Bill No.6 of 2010) (as passed by the A.P. Legislative Assembly)."

MR. CHAIRMAN: May explain the salient features of the Bill.The Motion is "That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill 2010 (L.A. Bill No. 6 of 2010) (as passed by the A.P. Legislative Assembly) between into consideration.

శ్రీ ముండ్ల వెంకట శివా రెడ్డి : అధ్యక్షా, Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 లో కొన్ని సవరణలు చేశారు. దీని మీద ఒక క్రీడాకారునిగా, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా 20 సంవత్సరాలు చేసిన అనుభవం ఉంది కాబట్టి కొన్ని సవరణలను సూచిస్తాను. ఎందుకంటే, స్పోర్ట్స్ కోటా క్రింద ఉద్యోగాలలో చేరిన వారు నైపుణ్యం కలిగిన వ్యక్తులుంటారు కాబట్టి వారి సర్వీసులను మండల, జిల్లా , రాష్ట్ర స్థాయిలలోనూ ఉపయోగించుకోవాలి. స్పోర్ట్స్ కోటాలో వచ్చే క్రీడాకారులు ఎక్స్-అఫిషియోగా కాని, ప్రభుత్వ ఉద్యోగం కాని ఇచ్చేటప్పుడు తమ జిల్లాలోనే పోస్టింగ్ కావాలని అడుగుతున్నారు. ఏ జిల్లాకు రిప్రజెంట్ చేస్తారో ఆ జిల్లాలోనే పోస్టింగ్ ఇవ్వమని ఆ క్రీడాకారులు అడుగుతున్నారు. దాని వల్ల ప్రాబ్లమ్ వస్తుంది. క్రికెట్ అసోసియేషన్ ప్రభుత్వానికి సంబంధించింది కాదు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌లో నేను పని చేసినప్పుడు జిల్లా సభ్యులను జిల్లాలోనే వేసుకుంటే జిల్లాలో జరిగే సమావేశాలకు ఏ ఒక్క రోజు కూడా హాజరయ్యే వారు కారు. ఎందుకంటే, వాళ్లు ఎక్కడో బయట ఉద్యోగాలు చేస్తుంటారు. పది సమావేశాలు జరిగినా ఒక్క సమావేశానికి కూడా హాజరు కాని వారి సర్వీసులను ఏ విధంగా యుటిలైజ్ చేసుకోగలమనే అంశాన్ని పరిశీలించాలి. వారు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రైల్వేలలోనో, సెంట్రల్ ఎక్సైజ్‌లోనో ఎక్కడెక్కడో స్పోర్ట్స్ కోటా క్రింద పనిచేస్తుంటారు. The preference will be for their own Districts. ఇటువంటి పరిస్థితిలో వారిని నియమించినప్పుడు వారి యొక్క సర్వీసులను మనం తీసుకోవడంలో కొంత ఇబ్బంది కలుగుతోంది కాబట్టి దీని మీద ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే, ఇప్పటికే ఎక్కడా ఉద్యోగం చేయకుండా రాష్ట్రానికి రిప్రజెంట్ చేసిన వాళ్లు రంజీ ట్రోఫీలో గాని, దేశ స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను పార్టిసిపేట్ చేసిన వాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు ఉద్యోగాలు చేయకుండా జిల్లాకే పరిమితమై ఉన్నారు కాబట్టి వీరిని స్పోర్ట్స్ అథారిటీలో కాని, క్రీడలకు సంబంధించిన చోట్ల నియమించినట్లయితే వారు తమ సర్వీసులను పూర్తి కాలం అందించగలరు. కోచ్‌లుగా కూడా పని చేస్తారు. వారి సర్వీసులను మనం పూర్తిగా వినియోగించుకొనే అవకాశం ఉంది కాబట్టి ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే, ఈ ప్రభుత్వం ట్రిబుల్ ఐటీలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మూడు సంవత్సరాలుగా పోస్టులను ఫిలప్ చేస్తున్నారు. ట్రిబుల్ ఐటీలలో కూడా స్పోర్ట్స్ కోటా కావాలని ఇంతకుముందు కూడా రెండు, మూడు సార్లు రిప్రజెంట్ చేశాం. ఇంటర్మీడియట్‌లోను, ఇంజనీరింగ్‌లోను చేరే వారిలో కూడా స్పోర్ట్స్ కోటా కావాలని అడిగాం. 6 వేల మందికి అవకాశం ఇచ్చే చోట 10 వ తరగతి స్థాయిలో అండర్ 13, 15 గా రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను ఆడిన వాళ్లున్నారు కాబట్టి వారిని తీసుకోవాలి. ట్రిబుల్ ఐటీలలో స్పోర్ట్స్ కోటా లేకపోవడం చాలా బాధాకరమైన విషయం.

మ. 1.10

రాజశేఖర రెడ్డి గారు కూడా ఖచ్చితంగా వచ్చే సంవత్సరం నుండి ఇక్కడ కూడా స్పోర్ట్స్ కోటా కింద తీసుకుంటామని చెప్పడం జరిగింది. అయినప్పటికీ కూడా ఇంతవరకూ ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా కింద తీసుకోలేదని మనవి చేస్తూ, ఆ దిశగా మంత్రిగారిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ క్రీడల సాధికార చట్టం 1988 లో ఉన్నటువంటి 3వ, 7వ 10వ పరిచ్ఛేదములను సవరిస్తూ తీసుకున్నటువంటి ఈ బిల్లుకు సంపూర్ణమైనటువంటి ఆమోదాన్ని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా ఉద్యోగాలలోకి నియమించబడిన వారియొక్క క్రీడా ప్రతిభను ఆధారంగా

తీసుకొని ఎవరికైతే ఉద్యోగాలు వస్తున్నాయో, వారు ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా వారి యొక్క క్రీడా ప్రతిభ భావి తరాలవారికి కూడా అందించడానికి చేసినటువంటి బిల్లు ఎంతో సమర్థనీయమైనది. ముఖ్యంగా ఇంతకుముందు గౌరవ సభ్యులు శివారెడ్డి గారు చెప్పినట్లు సవరణ ముందు జరిగితే ఆ తరువాత ఏ రకమైన మార్పులు చేర్పులు చేయాలనే దానిపై ఆలోచించవచ్చు. ఈ సవరణను మనందరం ఆమోదించవలసిన అవసరమున్నది. ఇందులో జెండర్ ఈక్విటీని మెయింటెన్ చెయ్యవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను. ఏ రకంగా పురుష క్రీడాకారులకు ప్రాతినిధ్యాన్ని కల్పిస్తామో, అదే స్థాయిలో మహిళలకు కూడా కల్పించాలి. మహిళలలో కూడా మాణిక్యాలలాంటి క్రీడాకారిణులున్నారు. వారి సేవలను కూడా ఉపయోగించుకున్నట్లైతే క్రీడా రంగానికి మరింత సేవ చేసినవారమవుతామని మనవిచేస్తూ, మరింతమంది మహిళా క్రీడాకారిణులను తయారు చేయడానికి ఈ బిల్లు ఉపయోగపడాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. అయితే, రాజకీయాలు చొరబడడం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. ముఖ్యంగా ఒలంపిక్‌కు సెలక్ట్ కాలేదని బాధపడతాము గానీ, మొదటినుండి ట్రైనింగ్ మాత్రం లోపిస్తున్నది. బాలబాలికలకు స్కూల్ లెవల్‌లోనే మంచి శిక్షణనిస్తే ఒలంపిక్‌లలో ప్రైజ్‌లు వస్తాయి. ఈ బిల్లును నేను పరిపూర్ణంగా సమర్థిస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి : ఆంధ్రప్రదేశ్ క్రీడా సాధికార చట్టం 3వ, 7వ, 10వ సెక్షన్స్‌ని మంచి ఉద్దేశ్యంతో సవరించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ సంబంధించినంతవరకూ సెంట్రల్ కార్పొరేషన్లకు సంబంధించిన క్రీడాకారులు ఉద్యోగాలలో ఉన్నారు. 1988 స్పోర్ట్స్ యాక్టు ప్రకారం వాళ్లను తీసుకోవడానికి అవకాశం లేదు కాబట్టి , దీనిని సవరించి వారిని స్టేట్ లెవల్‌లో, డిస్ట్రిక్ట్ లెవల్‌లో అలాగే మండల లెవల్‌లో వాళ్ల వాళ్ల స్థాయిని బట్టి తీసుకున్నట్లైతే, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, అవసరమైతే వారి సలహాలను తీసుకోవడానికి ఈవెంట్స్‌లో వారిని తీసుకోవడానికి వీలు కల్గించే సవరణ ఇది. దీనికి సంబంధించి ఈ సవరణ గతంలోకూడా తీసుకురావడం జరిగింది. కానీ, అప్పుడు కౌన్సిల్ లేనందున అది అప్రూవ్ కాలేదు. అందుకని గౌరవ సభ్యులు చెప్పిన సలహాలను పరిగణనలోకి తీసుకుంటాము. ఇప్పటికే ఎంతోమంది మహిళా క్రీడాకారిణులు మన రాష్ట్రంలో ఉన్నారు. తప్పకుండా వారిని కూడా సమాన స్థాయిలో ప్రోత్సహిస్తాము. ఒక మంచి ఉద్దేశంతో దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. ఇప్పటివరకు స్పోర్ట్స్ మెన్ కమిటీలలో లేరు కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : ఈ సంస్థలో మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో సభ్యులను తగ్గించవచ్చు, పెంచవచ్చు అని చెప్పారు, కానీ నిర్దిష్టంగా ఇంతమంది సభ్యులు ఉండాలని చెప్పలేదు. ఆ సంఖ్య పరిమితిని స్పష్టంగా చెబుతారా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి : బోర్డులో ఎక్స్ అఫీషియో డిపార్టుమెంటుకు సంబంధించిన వారు కొందరు మరియు స్టేట్ లెవల్‌లో శాప్‌లో ఇంతమంది ఉండాలని సంఖ్య నిర్ణయించబడింది. దాని ప్రకారమే తీసుకోవడం జరుగుతుంది. శాప్ కి సంబంధించి స్పోర్ట్స్ అథారిటీలో నిర్ణయిస్తారు, జిల్లా స్థాయిలో , మండల స్థాయిలో అక్కడ ఉన్నవాళ్లు నిర్ణయిస్తారు కాబట్టి ప్రభుత్వ పరంగా ఈ అమెండ్‌మెంట్ అయిన తరువాత మేమే నిర్ణయించడం జరుగుతుంది.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

" That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KOMATIREDDY VENKAT REDDY, (HON'BLE MINISTER FOR INFORMATION TECHNOLOGY, COMMUNICATIONS, YOUTH SERVICES AND SPORTS): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Sports Authorities (Amendment) Bill, 2010 (L.A.Bill No.6 of 2010) (as passed by the A.P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గతంలో మంత్రిగారు శాసన మండలి సభ్యులకు కూడా ఇందులో స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మరి ప్రస్తుతం మంత్రిగారు ఏం చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాము.

(అంతరాయం)

MR. CHAIRMAN : Now, short discussion on Mining policy.

"ఓబులాపురం, బయ్యారం గనుల ప్రత్యేక నిర్దేశంతో ప్రభుత్వ మైనింగ్ విధానం " పై స్వల్ప చర్చకు గనులు, భూగర్భ, చేనేత, జౌళి, స్పిన్నింగ్ మిల్లుల శాఖా మంత్రి శ్రీ బి. శ్రీనివాసరెడ్డి వివరణః

<u>లఘు చర్చ</u>

<u>ఓబులాపురం, బయ్యారం గనుల నిర్దేశంతో ప్రభుత్వ మైనింగ్ విధానం – గురించి</u>

## "ఓబులాపురం, బయ్యారం గనుల ప్రత్యేక నిర్దేశంతో ప్రభుత్వ మైనింగ్ విధానం" పై స్వల్ప చర్చకు వివరణ

1. **మైనింగ్ విధానం :**

ఖనిజాలను స్థూలంగా పెద్దతరహా, చిన్నతరహా ఖనిజాలుగా వర్గీకరించడమయింది.

పెద్దతరహా ఖనిజాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన 1957, గనులు, ఖనిజాలు (అభివృద్ధి, క్రమబద్ధీకరణ) చట్టం మొత్తం వ్యవస్థనంతటిని నియంత్రిస్తుంది. ఈ చట్టానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం 1960, ఖనిజాల రాయితీ నియమావళిని రూపొందించింది. చిన్నతరహా ఖనిజాలకు సంబంధించి చిన్నతరహా ఖనిజాల కౌలు మంజూరు, ఇతర సంబంధిత అంశాలను క్రమబద్ధీకరించడానికి 1966, ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా ఖనిజ రాయితీ నియమావళిని రూపొందించడమయింది.

సదరు చట్టం, నియమావళి ప్రకారం ఏదేని ఖనిజం కోసం హక్కును భూ పరిశీలన పర్మిట్/ఖనిజాన్వేషణ లైసెన్సుకు దరఖాస్తును దాఖలు చేయడం ద్వారా పొందగలుగుతారు. ఖనిజ లభ్యత నిరూపణ అయిన వెంటనే, వారు సంబంధిత జిల్లా గనులు, భూగర్భ శాఖ అసిస్టెంటు డైరెక్టరు సమక్షంలో గనుల త్రవ్వకం కోసం దరఖాస్తును దాఖలు చేయవచ్చు.

సదరు అసిస్టెంటు డైరెక్టరు ప్రభుత్వ భూమి విషయంలో సంబంధిత రెవిన్యూ అధికారినుండి ఆమోదాన్ని పొందిన తరువాత, ప్రతిపాదనలను గనులు, భూగర్భ శాఖ జోనల్ జాయింట్ డైరెక్టరు ద్వారా గనులు, భూగర్భ శాఖ డైరెక్టరుకు సమర్పిస్తారు. ప్రతిపాదనలను డైరెక్టరు పరిశీలించి, వాటిని రాష్ట్రప్రభుత్వానికి పంపుతారు. రాష్ట్రప్రభుత్వం ఐరన్ ఓర్, బాక్సైట్, బీచ్‌సాండ్ వంటి ఖనిజాలు, మెటాలిక్ మినరల్స్, అన్ని అటామిక్ మినరల్స్, బొగ్గుకు సంబంధించి, చట్టంలోని 5వ విభాగం క్రింద అవసరమయిన విధంగా కేంద్రప్రభుత్వం నుండి ఆమోదం పొందినతరువాత, సూత్రప్రాయ అంగీకార ఉత్తరువులను జారీ చేసి, ఆమోదించిన మైనింగ్ ప్లానును సమర్పించవలసిందిగా దరఖాస్తుదారున్ని ఆదేశిస్తుంది. దరఖాస్తుదారుడు ఆమోదించిన మైన్ ప్లానును అర్హతగల

వ్యక్తి ద్వారా తయారు చేయించవలసి వుంది. ఆమోదించిన మైనింగ్ ప్లానును సమర్పించిన తరువాత, మైనింగు లీజును 20 నుండి 30 సంవత్సరాల గడువు కాలానికి మంజూరు చేయడమవుతుంది. అంతేగాక, దరఖాస్తుదారుడు గనుల త్రవ్వకం కార్యకలాపాలను చేపట్టడానికి కేంద్రప్రభుత్వ పర్యావరణ, అడువుల మంత్రిత్వశాఖ నుండి ఆమోదాన్ని పొందాలి.

ఒకసారి కౌలును మంజూరు చేసిన మీదట, కౌలుదార్లు ఖనిజాలను త్రవ్వి, గని నుండి రవాణా చేసే పరిమాణాలకు తగురీతిగా రాయిల్టీని చెల్లిస్తూ వాటి డిమాండును బట్టి విక్రయించుకోవడానికి హక్కు కలిగివుంటారు.

అటవీ భూమి పరిధి క్రిందకు వచ్చే ప్రాంతం విషయంలో 1980, అటవీ సంరక్షణ చట్టం క్రింద అటవీశాఖ నుండి నిర్ధిష్ట ఆమోదం అవసరం.

ఒకసారి కౌలును మంజూరు చేసిన మీదట, రాయల్టీని వసూలు చేస్తూ, ఖనిజాలను రవాణా చేయడానికి పర్మిట్ల జారీ, పర్యవేక్షణ అంశాలకు సంబంధిత గనులు, భూగర్భ శాఖ అసిస్టెంటు డైరెక్టరు సమర్ధ అధికారిగా వుంటారు. కౌలుదారు ఖనిజాలను వాటి గమ్యస్థానం వరకు రవాణా చేయడం కోసం అసిస్టెంట్ డైరెక్టరుచే జారీ చేయబడిన స్థిరమయిన ట్రాన్సిట్ పర్మిట్లను కలిగివుండాలి. కౌలుదారు వివిధ నియమావళులను, నిబంధనావళులను కౌలు ఒప్పందంలోని నియమ నిబంధనలను అనుసరిస్తారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణాపరమయిన అంశాల విషయానికి సంబంధించి గనుల కార్యకలాపాలను కేంద్రప్రభుత్వ మైన్స్ సేఫ్టీ డైరెక్టరు పర్యవేక్షిస్తారు. భారతీయ గనుల సంస్థ, కేంద్రప్రభుత్వం మంజూరుకు ముందు ఆమోదించిన సముచితమైన గని ప్లాను ప్రకారం గనులను నిర్వహించేలా చూస్తుంది.

-3-

-3-

**నియమావళిలోని ఇతర ముఖ్యమైన నిబంధనలు :-**

**1. రాయల్టీ రేట్లు :** అన్ని ప్రధాన ఖనిజాలకు రాయల్టీ రేట్లను నిర్ణయించడానికి కేంద్రప్రభుత్వం సమర్ధ అధారిటీగా వుంది. రేట్లను 3 సంవత్సరాలలో ఒకసారి మాత్రమే సవరించవలసి వుంటుంది. ప్రస్తుత సవరించిన రేట్లు 13-8-2009 నుండి అమలులో ఉన్నాయి.

**2. డెడ్ రెంట్ విధింపు :-** పెద్ద ప్రాంతాల దిగ్బంధాన్ని నివారించడానికి వీలుగా, ఏడాదికి ఒక్కో హెక్టారుకు డెడ్ రెంట్‌ను కేంద్రప్రభుత్వం నిర్ధారిస్తుంది.

**కొంతమంది వ్యక్తుల ప్రాధాన్యతా హక్కులు:-** సాధారణంగా, చట్టంలోని 11 (2) విభాగం క్రింద మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికపై కౌలు మంజూరు ఇవ్వడం అనేది ప్రస్తుత విధానంగా వుంది. అయితే, 11 (5) విభాగం క్రింద, రాష్ట్రప్రభుత్వం, ఇంతకు మునుపే అందిన దరఖాస్తుదారుని ధరఖాస్తుకు ప్రాధాన్యతగా దరిమిలా అందిన దరఖాస్తుదారునికి వ్రాత పూర్వకంగా ప్రత్యేక కారణాలను నమోదు చేస్తూ ఆయా సందర్భాన్ని బట్టి పిఎల్, ఎంఎల్ లేదా ఆర్‌పిలను మంజూరు చేయవచ్చును. అయితే, మొదటి షెడ్యూలులో నిర్ధి ష్టపర్చిన ఖనిజాల విషయంలో ఈ ఉప విభాగం క్రింద ఏదేని ఉత్తరువులను జారీ చేయడానికి ముందుగా కేంద్రప్రభుత్వ ముందస్తు ఆమోదాన్ని పొందాలి.

**గిరిజన ప్రాంతాలలో లీజుల మంజూరు :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సవరణ చట్టం ప్రకారం, షెడ్యూలు తెగలకు చెందిన సభ్యుడు కాని ఏ వ్య క్తికి గిరిజన ప్రాంతాలలో పిఎల్ లేదా ఎంఎల్‌ను మంజూరు చేయరాదు. అయితే, ఈ ఉప విభాగం, రాష్ట్ర లేదా కేంద్రప్రభుత్వాలు, సొంత లేదా నియంత్రణలో గల సంస్థ లేదా షెడ్యూలు తెగల సభ్యులు మాత్రమే వున్నట్టి రిజిస్టరు అయిన సొసైటీకి 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం క్రింద వర్తింప చేయకూడదు.

-4-

-4-

**పరిరక్షణ ఉద్దేశం కోసం ప్రాంతాల రిజర్వేషన్ :** ఖనిజాల పరిరక్షణ కోసం లేదా ప్రభుత్వ రంగ సంస్థలచే అన్వేషణ కోసం ఏదేని ప్రాంతాన్ని కేంద్రప్రభుత్వంగాని లేదా రాష్ట్రప్రభుత్వంగాని రిజర్వ్ చేయవచ్చును. ఏదేని ప్రాంతాన్ని రిజర్వ్ చేయాలనే నిర్ణయం తీసుకోవటానికి కేంద్రప్రభుత్వం ఆమోదం రాష్ట్రప్రభుత్వానికి అవసరం.

**అక్రమ గనుల త్రవ్వకం :-** అక్రమ మైనింగుకు పాల్పడిన వారి వాహనం, పరికరాలు, ఖనిజాలను స్వాధీనం చేసుకోవచ్చును. ఆ విధంగా స్వాధీనం చేసుకొన్న ఖనిజాలను వేలంపాట ద్వారా విక్రయించవచ్చును. నేరస్థుడు ఒకవేళ నేర రాజీకి ముందుకు వచ్చినట్లయితే, ఖనిజం ధరను, రాయిల్టీని వసూలు చేయడం ద్వారా శాఖ జరిమానాను విధించవచ్చును. సంబంధిత ఎడి ఎం జి చే న్యాయస్థానంలో ఫిర్యాదును దాఖలు చేయడం ద్వారా నేరస్థులను ప్రాసిక్యూషన్ కూడ చేయవచ్చును.

ఇసుకకు సంబంధించినంతవరకు, లీజులను బహిరంగ వేలంపాటల ద్వారాను, ఇతర ఖనిజాలకు సంబంధించి, లీజులను 5-20 సంవత్సరాల గడువుకాలానికి మంజూరు చేస్తున్నారు. చిన్నతరహా ఖనిజాలపై ఆంధ్రప్రదేశ్ విధానం అత్యుత్తమ విధానంగా పరిగణించడమయింది. గత నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో భారీ, చిన్నతరహా ఖనిజాలపై రాబడి మొదటి స్థానంలో ఉంది.

**II. ఓబులాపురం గనులకు సంబంధించి విధానం :**

బళ్లారి రిజర్వ్ అటవీ ప్రాంతంలోని భాగం వర్తింపుతో అనంతపురం జిల్లాలోని ఓబుళాపురం, హెచ్-సిద్దాపురం, మలపనగుడి గ్రామాలలో ఆరు మైనింగ్ లీజులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

మెసర్స్ ఓఎంసి ప్రయివేటు లిమిటెడు పేరిట మైనింగు లీజులను మంజూరు చేసేటప్పుడు దరఖాస్తుదారులందరి తులనాత్మక యోగ్యతలను పరిగణనలోనికి తీసుకోవడం జరిగింది. అట్టి యోగ్యతలను కేంద్రప్రభుత్వానికి కూడా నివేదించడం జరిగింది.

-5-

-5-

మెసర్స్ ఓఎంసి ప్రయివేటు లిమిటెడు పేరిట మైనింగ్ లీజుల మంజూరులను అనేక రిట్ పిటీషన్లలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సవాలు చేయడం జరిగింది.

మెసర్స్ బిఐఓపి నుండి ఆక్రమణల ఫిర్యాదులకు సంబంధించి, అడవులు, గనులు, సర్వే, లాండు రికార్డుల శాఖలకు చెందిన సీనియర్ అధికారులతో ప్రభుత్వం నియమించిన రాష్ట్ర ఉన్నత స్థాయి కమిటీ, ఆ ప్రాంతాన్ని రెండు నెలల పాటు సర్వే చేసి, ఓఎంసి, బిఐఓపి ల మధ్య సరిహద్దులను నిర్ణయించింది. సర్వే చేసిన తరువాత, ఓఎంసి కి చెందిన 2.74 హెక్టార్ల ప్రాంతాన్ని బిఐఓపి ఆక్రమించిందని వారు నివేదించారు. వాస్తవంగా ఏదైనా అసంబద్ధతలను నివారించాలనే దృష్టితో ఆ ప్రాంతంలో వున్న ప్రస్తుత జిటిఎస్ స్టేషన్‌ను రీఫిక్స్ చేసేందుకు సర్వే ఆఫ్ ఇండియా సహాయాన్ని కూడా తీసుకుంటున్నది. 17-3-2008 తేదీన కమిటీ తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సమక్షంలో వుంచడం జరిగింది. ఏదైనా పార్టీ ఆక్రమణ చేసిందా, లేదా అనే విషయాన్ని కనుగొనడానికి గాను సమర్థ సివిల్ కోర్టును ఆశ్రయించవలసిందిగా 15-12-2008 తేదీగల ఉత్తరువులలో గౌరవ హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఉత్తరువులను అనుసరించి, శాశ్వతంగా వివాదాలను పరిష్కరించడానికి గాను తదనుసారంగా తక్షణ అవసర చర్యను తీసుకోవలసిందిగా హైదరాబాదులోని ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్టుకు సూచనలను జారీ చేయడం జరిగింది.

తదుపరి, లీజు ప్రాంతాలను సర్వే చేసి, హద్దులను నిర్ణయించడం కోసం ఆదేశాలను కోరుతూ మెసర్స్ బిఐఓపి గౌరవ భారత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ కేసులో, సాధికారిత కమిటీ ఈ విషయంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, గౌరవ సుప్రీంకోర్టు సత్వర ఆదేశాల జారీకి లోబడి మల్టీ డిసిప్లీనరీ డిపార్టుమెంట్స్‌తో కూడిన సర్వేకు అంగీకరించిందని ప్రభుత్వం తెలియజేసింది.

అంతేగాక, అటవీ శాఖ అధికారులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ 20-11-2009 తేదీన తన నివేదికను సమర్పించింది. అనంతపురంలోని అటవీ సంరక్షణాధికారి అధ్యక్షతన 14-2-2008 తేదీన పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ నిర్వహించిన హెచ్.సిద్ధాపురం, ఓబులాపురం గ్రామాల మధ్య అంతర్ గ్రామ సరిహద్దుల

-6-

-6-

గుర్తింపులో అనేక అసంబద్ధతలను నివేదించింది. చేసిన ఆ అసంబద్ధ సర్వే అంతర్ గ్రామ సరిహద్దును తప్పుడుగా గుర్తించిన ఫలితంగా, ఆ ప్రాంతంలోని వివిధ మైనింగు లీజుల ప్రదేశాలు క్రమానుగుణంగా లేనివిగా వున్నాయి.

డబ్ల్యుపి (సి) నెం. 201/2009 లో ఐ.ఎ.నెంబరు 2/2009 పై గౌరవ సుప్రీంకోర్టుకు కేంద్ర సాధికారత కమిటీ తన నివేదికను సమర్పిస్తూ, సిఇసి నివేదికలో పేర్కొనబడిన ఆరు గనులలో ఇప్పటికే తవ్విన మెటీరియల్‌ను రవాణా చేయడంతో సహా మైనింగ్ కార్యకలాపాలను నిలిపి వేయడానికి తక్షణ చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చింది.

ఒకసారి ఐరన్ ఓర్‌ను త్రవ్వడం, లేదా రవాణా చేయడం జరిగితే దానిని తిరిగి భర్తీ చేయ లేం కనుక సిఇసి నివేదికలో పేర్కొనబడిన ఆరు గనుల మైనింగు నిర్వహణలను రద్దు పర్చడమే మిగిలివున్నందున, రెండు నివేదికల విషయాంశాలను సవివర పరిశీలన తరువాత, సిఇసి నివేదికపై గౌరవ సుప్రీంకోర్టు నుండి సముచితమైన ఉత్తరువులు పెండింగులోవుండగా ఆరు గనుల నుండి ఇప్పటికే త్రవ్విన మెటీరియల్‌ను వివిధ ప్రదేశాలలోని సంబంధిత స్టాకు యార్డుల నుండి రవాణా చేయడంతో సహా నిర్వహణలను రద్దు పరుస్తూ 25-11-2009 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.3) శాఖ జి.ఓ.ఆర్‌టి.నెం. 723 లో ఉత్తరువులను జారీ చేసింది.

పై ఉత్తరువుల ద్వారా నష్టపోయిన మెసర్స్ ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ప్రైవేటు) లిమిటెడు ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు సమక్షంలో రిట్ పిటిషన్ నెం. 25910/2009ని దాఖలు చేసింది. కొన్ని నిబంధనలకు లోబడి 25-11-2009 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.III) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం. 723 ను ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు 11-12-2009 తేదీగల తన ఉత్తరువుల ద్వారా రద్దు చేసింది. హైకోర్టు ఉత్తరువుల పై రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ సుప్రీం కోర్టు సమక్షంలో ఒక స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. హైకోర్టు ఉత్తరువులను అత్యున్నత న్యాయస్థానం నిలిపివేస్తూ, తుది పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తిరిగి రిమాండ్ చేసింది. 26-02-2010 తేదీగల తన ఉత్తరువులలో గౌరవ హైకోర్టు ప్రభుత్వ

-7-

-7-

ఆదేశాలను రద్దు చేసింది. ప్రభుత్వం, సదరు ఉత్తరువుల పై 2010 సంవత్సరంలో ఎస్ ఎల్ పి ( సి ) నెం. 7366 - 7367ను గౌరవ సుప్రీంకోర్టు సమక్షంలో దాఖలు చేసింది. గౌరవ సుప్రీంకోర్టు 11-3-2010 తేదీగల తన ఉత్తరువులో యధాస్థితిని ఆదేశిస్తూ కేసును 22-3-2010 తేదీకి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఉత్తరువులను పురస్కరించుకొని అవసరమయిన చర్యను తీసుకోవలసిందిగా హైదరాబాదులోని గనులు, భూగర్భ శాఖ డైరెక్టరును ఆదేశించడమయింది.

ఈలోగా, 19-11-09 తేదీగల సిఇసి సమర్పించిన నివేదిక ఆధారంగా, వెంటనే ఆరు గనులలోని గనుల త్రవ్వకం ప్రాంతాల నుండి ఇదివరకే వెలికి తీసిన ఖనిజం / మెటీరియల్‌ను రవాణా చేయడం పై నిషేధించడంతోపాటు, హద్దులను నిర్ణయించడం పూర్తి అయ్యేంత వరకు గనుల త్రవ్వకాన్ని అనుమతించరాదని, గనుల త్రవ్వకానికి సంబంధించిన కార్యకలాపాలను నిలిపివేయాలని, ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఇఎఫ్ ఎస్ & టి శాఖను, 30-11-2009 తేదీగల కేంద్రప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ తమ ఉత్తరాల ( రెండు ఉత్తరాలు) ద్వారా ఆదేశించింది. నిర్ణీత కాల వ్యవధిలో సర్వేను పూర్తి చేయాలని సర్వే ఆఫ్ ఇండియాను కూడా కోరడం జరిగింది. మెసర్స్ ఓబులాపురం మైనింగ్ కంపెనీ ప్రయివేటు లిమిటెడు పై ఉత్తరువులను సవాలు చేసింది. పై ఉత్తరువుల పై ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు స్టేను ఇచ్చింది. కేసు ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు సమక్షంలో పెండింగులో ఉన్నది.

దరిమిలా, 30-11-2009 తేదీన గనులు, భూగర్భ శాఖ అధికారులతో ఏర్పాటైన త్రిసభ్య కమిటీ నుండి ప్రభుత్వానికి నివేదిక కూడా అందింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధనను అనుసరించి, సరిహద్దుల వివాదాలు, అక్రమ మైనింగ్ కార్యకలాపాలు, ఓఎంసి మెసర్స్ బిఐఒపికి సంబంధించి ఇతర సంబంధిత నేరాల గురించి విచారణ / దర్యాప్తు చేసేందుకోసం కేసును సిబిఐకి అప్పగిస్తూ, 1-12-2009 తేదీగల ఒక ప్రకటనను కేంద్రప్రభుత్వం జారీ చేసింది. 7-12-2009 తేదీగల ఇఎఫ్ఎస్ & టి శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 122 ద్వారా సిబిఐకి సహాయపడడానికి ప్రభుత్వం ఒక మల్టీ డిసిప్లినరీ

-8-

-8-

సర్వే బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. సిబిఐ విచారణకు వ్యతిరేకంగా మెసర్స్ ఒబులాపురం మైనింగ్ కంపెనీ ( ప్రయివేటు ) లిమిటెడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సమక్షంలో డబ్ల్యుపి నెం. 27120/2009ని దాఖలు చేసింది. 14-12-2009 తేదీన గౌరవ హైకోర్టు ఒక మధ్యంతర స్టే ఉత్తరువులను ఇచ్చింది.

ఆరోపిత అక్రమ మైనింగ్ కార్యకలాపాలను నియంత్రించే దృష్టితో ప్రభుత్వం, తన అధికారాలు, అధికార పరిధిలో సాధ్యమయ్యే అన్ని చర్యలను తీసుకుంది. అంతేకాకుండా, న్యాయస్థానాలు జారీ చేసిన ఆదేశాలు / ఉత్తరువులను అనుసరించి, సిబిఐ విచారణలో కనుగొన్న అంశాలను కూడా అనుసరించి అవసరమైన చర్యలను కూడా తీసుకుంటుంది.

## III. బయ్యారం ఐరన్ ఓర్ నిక్షేపాలకు సంబంధించిన విధానం :

ఖమ్మం జిల్లా బయ్యారం, గార్ల, నేలకొండపల్లి మండలాలు, వరంగల్ జిల్లా గుడూరు మండలంలోని ఇనుప ఖనిజం కోసం 25 ఖనిజా అన్వేషణ లైసెన్సు, 3 మైనింగ్ లీజు దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ దాఖలు చేసింది. ఈ నిక్షేపాలు పాక్షికంగా రిజర్వ్ అడువులలో, ప్రకటిత గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయి.

పైన పేర్కొన్న ప్రాంతాలు ప్రకటిత గిరిజన ప్రాంతాలు / షెడ్యూల్ ప్రాంతాలలో ఉన్నాయి. 1957 గనులు, ఖనిజాల ( అభివృద్ధి , క్రమబద్ధీకరణ) చట్టం, 11 (5) విభాగం ప్రకారం, గిరిజనులు లేదా ప్రభుత్వ రంగ సంస్థలు లేదా 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సొసైటీల చట్టం క్రింద రిజిస్టరయిన సొసైటీలలోని షెడ్యూల్ తెగల సభ్యులకు మాత్రమే మైనింగ్ లీజులను మంజూరు చేయవచ్చు. విలువైన ఖనిజాలను పరిరక్షించే విస్తృత ప్రయోజనాల దృష్ట్యా, బినామిలను నివారించి, మైనింగ్ నిర్వహణను వ్యవస్థీకృతంగా, శాస్త్రీయ పద్ధతిలో చేపట్టడానికి, మైనింగ్ నిర్వహణను చేపట్టబోయే ఎపిఎండిసి లిమిటెడ్ పేరిట 14 / 22-05-2007 తేదీలలో లేఖ నెం. 4299/ఎం.III (2) / 2006-10 ద్వారా ఈ ప్రాంతాలను రిజర్వ్ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఖమ్మం జిల్లాలోని 3

-9-

-9-

మండలాలలో ఇనుము నిక్షేపాల రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రప్రభుత్వం 25-09-2009 తేదీగల తమ లేఖ నెం. 4/4/2006 - ఎం.VI ద్వారా ఆమోదించింది.

లభ్యంగా వున్న సమచారం ప్రకారం, 0.2 నుండి 0.3 ఎంటిపిఎ సామర్థ్యంతో ఏకీకృత స్టీలు ప్లాంటును ఏర్పాటు చేయడం కోసం పైన పేర్కొన్న ప్రాంతాలలో ఐరన్ ఓర్ నిక్షేపాలు కావలసినంత ఉన్నాయని కనుగొనడమయింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ( జిఎస్ఐ) , ఖనిజ అన్వేషణ సంస్థ లిమిటెడ్ ( ఎంఇసిఎల్) నివేదికల ప్రకారం నిక్షేపాలు మీడియం గ్రేడులో ఉన్నాయని నివేదించడమయింది. అందుచేత, జాయింట్ వెంచర్ క్రింద పైన పేర్కొన్న ఐరన్ ఓర్ నిక్షేపాల వినియోగం ద్వారా ప్రయోజనంతోపాటు ఏకీకృత స్టీలు ప్లాంట్లను ఏర్పాటు చేయడం కోసం ఒక పెట్టుబడిదారుని ఎంపిక చేయవలసిందిగా ఎపిఎండిసి ప్రతిపాదించింది.

తదనుసారంగా, 3-01-09 తేదీగల లేఖ నెం. 15502 / ఎం ( III ) (2) / 2008-1 ద్వారా అర్హులైన దరఖాస్తుదారుల నుండి ఆసక్తి వ్యక్తీకరణను కోరడం కోసం ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. 6-1-2009 తేదీన ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ దిన వార్తా పత్రికలలో సదరు ప్రకటనను ప్రచురించడమయింది. ఆసక్తి వ్యక్తీకరణను సమర్పించడానికి 19-1-09 తేదీ సాయంత్రం 3 గంటలు చివరి తేదీగా వుంది.

అంతేగాక ఎపిఎండిసి అభ్యర్థన మేరకు, ప్రభుత్వానికి అందిన ఆసక్తి వ్యక్తీకరణల మదింపు కోసం, అనుకూలమైన జాయింట్ వెంచర్ ఔత్సాహిక పారిశ్రామికవేత్తను ఎంపిక చేయడానికి 31-01-09 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య ( ఎం. III ) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం. 28 ద్వారా ఈ క్రింది అధికారులతో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

-10-

-10-

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రభుత్వ కార్యదర్శి,<br>పరిశ్రమలు, వాణిజ్య శాఖ | ------ | ఛైర్మను |
| 2. | ప్రభుత్వ కార్యదర్శి / ముఖ్య కార్యదర్శి<br>ఆర్థికశాఖ ( విషయాన్ని నిర్వహిస్తున్నవారు) | ----- | సభ్యుడు |
| 3. | వైస్ - ఛైర్మను, మేనేజింగ్ డైరెక్టరు,<br>ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల<br>కల్పనా సంస్థ లిమిటెడు ( ఎపిఐఐసి) | ----- | సభ్యుడు |
| 4. | గనులు, భూగర్భ శాఖ డైరెక్టరు,<br>హైదరాబాదు. | ----- | సభ్యుడు |
| 5. | వైస్- ఛైర్మన్, మేనేజింగు డైరెక్టరు,<br>ఎపిఎండిసి లిమిటెడు | ----- | సభ్య కన్వీనరు |

జారీ చేసిన ప్రకటనకు గాను ఈ క్రింది పార్టీల నుండి సంస్థకు రెండు ఆసక్తి వ్యక్తీకరణలు అందాయి.

1. మెసర్స్ పయనీర్ టార్ స్టీల్ మిల్స్ ప్రయివేటు లిమిటెడు.
2. మెసర్స్ రక్షణ స్టీల్స్ లిమిటెడు, దాని కన్సార్టియం.

మెసర్స్ పయనీర్ టార్ స్టీలు మిల్స్ ప్రయివేటు లిమిటెడు టెండరు షరతు ప్రకారం ఇఎండిని బ్యాంక్ డ్రాఫ్ట్/పే ఆర్డర్/బ్యాంకర్ల చెక్ రూపంలో సమర్పించవలసి వుండగా, చెక్ రూపంలో సమర్పించింది. టెండర్ డాక్యుమెంటులో నిర్ధిష్ట పరచిన సగటు టర్నోవరు కంటే వారి టర్నోవరు తక్కువగా వుంది.

-11-

మెసర్స్ రక్షణ స్టీల్స్ లిమిటెడు, దాని కన్సార్టియం భాగస్వాములుగా ఈ క్రిందివి ఉన్నాయి.

ఎ) మెసర్స్ ఇస్పాత్ పరిశ్రమల లిమిటెడ్, కోల్‌కత్తా.

బి) మెసర్స్ ఆమోడా ఐరన్ అండ్ స్టీల్ ప్రయివేటు లిమిటెడు, కృష్ణా జిల్లా.

హైదరాబాదులోని మెసర్స్ రక్షణ స్టీల్స్ లిమిటెడు డిమాండు డ్రాఫ్ట్ రూపంలో రూ.50.00 లక్షల ఇఎండి మొత్తాన్ని సమర్పించింది. ఆసక్తి వ్యక్తీకరణలో నిర్దిష్టపరచిన వార్షిక టర్నోవరు, నికర విలువల కంటే వారి వార్షిక టర్నోవరు నికర విలువలు ఎక్కువగా వున్నాయి.

7-2-2009 తేదీన ఉన్నత అధికారిక కమిటీ సమావేశమయింది. ప్రభుత్వానికి సమావేశపు అంశాలను సమర్పించింది. ఖమ్మం జిల్లా వెనుకబడిన ప్రాంతంలో భారీ పారిశ్రామిక ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి మెసర్స్ రక్షణ స్టీల్స్ లిమిటెడు, కన్సార్టియం చేసిన ప్రతిపాదనలను పరిశీలించవలసిందిగా కమిటీ సిఫారసు చేసింది.

ఈ విషయాన్ని ప్రభుత్వం సవివరంగా పరిశీలించింది. జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, 24-2-2009 తేదీగల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.3) శాఖ ఎంఎస్.నెం. 69 జి.ఓ.లో ఉన్నత అధికారిక కమిటీ సిఫారసులను యధాతథంగా అంగీకరించి, ఆమోదించింది. మెసర్స్ రక్షణ స్టీల్స్ లిమిటెడు, కన్సార్టియంతో జాయింట్ వెంచర్ క్రింద ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన ఏకీకృత స్టీలు ప్లాంటుకు ఎపిఎండిసి చే ఐరన్ ఓర్ సరఫరా చేసేందుకోసం ముసాయిదా ఒప్పందాన్ని కూడా ఆమోదించింది. తదనుసారంగా, 25-2-2009 తేదీన మెసర్స్ రక్షణ స్టీల్స్ లిమిటెడుతో ఐరన్ ఓర్ సరఫరా ఒప్పందాన్ని కార్పొరేషను కుదుర్చుకొంది. ఒప్పందం ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

- జాయింటు వెంచర్ కంపెనీ ఐదు సంవత్సరాల లోపు ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మంలోను/ఖమ్మం జిల్లా చుట్టు పక్కల గల జిల్లాలలో రూ.500 కోట్లకు తక్కువ కాని పెట్టుబడితో లాభాదాయక ప్లాంటుతో సహా ఏర్పాటు చేసి, ప్రారంభించాలి.

-12-

- మైనింగ్ ప్లానులను తయారు చేయడం, అటవీ అనుమతులు, పర్యావరణ అనుమతులు, స్థానిక ప్రాంత అభివృద్ధి, ఆర్ఆర్ ప్యాకేజి వంటి వాటితో సహా మైనింగ్ లీజులను పొందడానికి అయ్యే పూర్తి ఖర్చును జాయింటు వెంచర్ కంపెనీ భరించాలి.

- 2.5 కోట్ల గరిష్ఠ మొత్తానికి లోబడి, ఏకీకృత స్టీల్ ప్లాంటులో 1.5 శాతం ఈక్విటీని జాయింట్ వెంచర్ కంపెనీ ఇవ్వాలి.

- జాయింటు వెంచర్ కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డులో ఒకరిని ఎపిఎండిసి నామినేటు చేయాలి.

- వివిధ ప్రభుత్వ ఏజన్సీలకు ఎపిఎండిసి చెల్లించదగు అన్ని చట్టబద్ధ పన్నులను వసూలు చేయడంతో పాటు జాయింట్ వెంచర్ కంపెనీ పిట్‌హెడ్ వద్ద ఉత్పత్తికి అయ్యే వ్యయంపై 16 శాతాన్ని ఎపిఎండిసి కి చెల్లించాలి.

- జాయింట్ వెంచర్ కంపెనీ ప్రతీ సంవత్సరం ఎపిఎండిసి కి చెల్లించదగు ప్రతిఫలంలో5 శాతానికి సమాన మొత్తాన్ని డిపాజిటు చేయాలి. దానిని గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఖర్చు పెట్టడం జరుగుతుంది.

అంతేగాక, మెసర్స్ ఎపిఎండిసి పేరిట బయ్యారం ప్రాంతంలో మైనింగ్ లీజులను మంజూరు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. పర్యావరణ, కాలుష్య నివారణ అనుమతులు పొందిన తరువాత అవసరమైన ఉత్తరువులను జారీ చేయడం జరుగుతుంది.

బి. శ్రీనివాసరెడ్డి,
గనులు, భూగర్భ, చేనేత, జౌళి,
స్పిన్నింగ్ మిల్లుల శాఖ మంత్రి.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : సార్, మైనింగ్ పాలసీ గురించి చర్చకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఖనిజ సంపద జాతీయ సంపద అనే విషయం మనందరకూ తెలిసినదే. అటువంటి ఈ ఖనిజ సంపద జాతి ప్రయోజనాలకు ఉపయోగపడి తద్వారా దేశాభివృద్ధికిగానీ, రాష్ట్రాభివృద్ధికి గానీ ఉపయోగపడితే చాలా మంచిదని మనమందరమూ ఆశిస్తున్నాము. అలా కాకుండా ఇది కేవలం కొంతమంది పెత్తందార్ల, గుత్తేదారుల చేతుల్లోకి వెళ్లకూడదు. అక్రమంగా సంపాదించిన అర్థ బలంతోబాటు అంగ బలాన్ని సంపాదించుకొని తిరిగి అక్రమాలు చేస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా సంపదను కొంతమంది దోచివేస్తున్నారనే మాట వాస్తవం .

మ. 1.20

ఈ సంపదను ఆర్థికంగా, బలంగా ఎదిగిన వారు ఎవరన్నా ప్రశ్నిస్తే ఇటువంటి పరిస్థితిని, వారిని ఎదిరిస్తున్నారు, కోర్టులను కూడా ధిక్కరిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో రాజకీయాలను, ప్రభుత్వాలను కూడా శాసించే దిశగా, ఈరోజున మైనింగ్ పాలసీ వల్ల కొంతమంది ముందుకు పోతున్న మాట వాస్తవమన్నది మనమందరం గ్రహించాలి. ఎందుకంటే, ఈ పరిస్థితికి కారణాలు ఏవైనా కావచ్చు. అడ్మినిస్ట్రేషన్ లాప్సెస్ కావచ్చు, మైనింగ్ విధి, విధానాలు కావచ్చు, అవినీతి అధికారాలు కావచ్చు, లీగల్ లూప్ హోల్స్ కావచ్చు, లేకపోతే రాజకీయ ఒత్తిడులు కావచ్చు. ఏదైనా కానీ అవినీతి అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో, మనందరికీ తెలిసిన విషయమేనని మరొకసారి గుర్తు చేస్తున్నాను. కేవలం ఇదేదో తెలుగుదేశం పార్టీ వాళ్లు చేస్తున్నారని కాకుండా, ఒక్కసారి మీరే ఆలోచించండి. సాక్షాత్తు కేంద్ర హెల్త్ మినిస్టర్ గారు శ్రీ గులాం నబీ ఆజాద్ ఒక స్టేట్ మెంట్ ఇచ్చారు – ప్రజాస్వామ్యానికి గాలి సోదరుల వ్యవహారం పెను ముప్పు అని. ఇది నేను చెప్పేది కాదు, ఆయన ఒక ప్రెస్ ఇంటర్వ్యూలో చెప్పడం జరిగింది. అలాగే మల్టీ పార్టీ సిస్టం దేశానికి మేలు చేయాలి కానీ, వ్యక్తులకు కాదు అనే విషయాన్ని పెద్దలు ఆజాద్ గారు చెప్పడం జరిగింది. ఇది ఏదో చాలా చిన్న విషయం కాదు. ఎందుకంటే ఆయన దృష్టిలో, ఆయన పరిధిలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయనే దానికి ఇది నిదర్శనం. దాని తరువాత మనము ముగ్గురు సభ్యులతో కూడిన ఒక కమిటీ వేశాము. ఆ కమిటీలో కూడా ఎన్నో అవకతవకలు జరిగాయి. ప్రతి ఒక్క సంఘటనలోనూ, ఇచ్చిన ప్రతి మైన్‌లోనూ, అనేక అవకతవకలు జరిగాయని త్రీ మెంబర్స్ కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రభుత్వం కూడా దీనిని గ్రహించి సిబిఐ ఎంక్వైరీ చేయడం జరిగింది. నిన్న, మొన్న మనము చూశాము, సుప్రీం కోర్టు కూడా 6 గనులకు సంబంధించిన లీజును రద్దు చేయకపోయినప్పటికీ, సస్పెన్షన్‌లో పెట్టడం జరిగింది. అలాగే అక్కడ 6.5 ఎకరాలకు సంబంధించి మొదట్లో సర్వే చేపడతామని చెప్పారు. అందుకు సంబంధించి టెంపరరీ రిపోర్టు కూడా వెంటనే ఇవ్వాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వం కూడా ఎం.డి గారిని లీవ్‌లో వెళ్ళమనడము, తరువాత రామ్ నాయక్ గారిని వెంటనే సస్పెండ్ చేయడం కూడా జరిగింది. ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ కూడా, ఇన్ని రోజులు మైనింగ్ మనము ఎప్పుడు ఇస్తున్నాము, ఒకవేళ ఇచ్చినప్పుడు ప్రభుత్వం కానీ, సుప్రీం కోర్టు కానీ ఏవైనా చర్యలు చేపట్టిందా? ఈ నాలుగు సంవత్సరాలలో ప్రజా ధనం ఎంత దుర్వినియోగమైపోయింది? ఎన్ని కోట్ల రూపాయలు ఎంతమంది చేతులు మారింది? దీనివల్ల ఆర్థిక అసమానతలు ఎంతగా ఎదిగాయో? అంతే కాదు, ప్రాంతీయ అసమానతలు పెరగడానికి ఆస్కారం పెరుగుతుందనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ పాలసీలో అడాప్ట్ చేసేటప్పుడే, కట్టుదిట్టంగా చేస్తే ఈ అసమానతలకు దారి తియ్యదు. Prevention is better than cure అని మనం ఎప్పుడో అన్నాము. Aim before you fined and plan before you act ఆ ప్రాపర్ ప్లానింగ్ అనేది లేకపోవడం వల్లనే, ఈ రోజు ఈ పరిస్థితికి మైనింగ్ వచ్చిందని

గ్రహించాలి. ఇటువంటి జాతీయ సంపద దుర్వినియోగం అవుతున్నది కాబట్టే, దానిమీద పూర్తి స్థాయిలో జాతీయం చేసే దానికి తిరిగి ఆలోచించవలసిన పరిస్థితి ఈ రోజు కనపడుతున్నదని మీకు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మైనింగ్ విషయంలో స్పెసిమెన్‌గా కొన్ని మైన్స్ గురించి మాట్లాడవలసిన పని ఉన్నది. ఓబులాపురం మైనింగ్, బయ్యారం మైనింగ్, విశాఖపట్టణంలో బాక్సైట్ అయితేనేమి, చీమకుర్తిలో గ్రానైట్, ఈ రోజున మనం చూస్తున్న అంశాలు మొదలైన వాటికి సంబంధించి ఎందుకు ఇలా మైనింగ్‌లో పూర్తి స్థాయిలో దుర్వినియోగం జరుగుతున్నదని ఒకసారి ఆలోచించాలి. ఓబులాపురం మైనింగ్ విషయానికి వస్తే, 151, 152 క్రింద ఈ మైనింగ్‌ని ఇవ్వడం జరిగింది. శ్రీ పి.వి. నరసింహారావు గారి హయాంలో లిబరలైజేషన్ పాలసీ వచ్చిన తరువాత ఫారెన్ ఈక్విటీ పెట్టచ్చు, కంట్రోల్స్ లిఫ్ట్ చేయడం జరిగింది. దాని తరువాత captive policyకి సంబంధించి ఎవరైనా సరే ఇండస్ట్రీస్ పెట్టేటప్పుడు మైనింగ్ ఎక్కడున్నా, లీజ్ చూసుకుని, ఫైండ్ చేసి, స్టడీ చేసి క్యాపిటివ్ పాలసీ క్రింద ఇండస్ట్రీస్‌కు పర్మిషన్ ఇస్తున్నారు. అదే ఉద్దేశ్యంతో ఓబులాపురం రూ.4,500 కోట్లతో, సుమారు 20 లక్షల టన్నుల బ్రాహ్మిణీ స్టీల్ ప్లాంటును పెట్టేదాని కోసం ఈ ఓఎంసి సంస్థకు మైనింగ్ ఇవ్వడం జరిగిన మాట మనందరికీ తెలిసిన విషయం. కానీ ఈ పాలసీని మొదట్లోనే ఈ ఓఎంసి వాళ్లు అధిగమించారు అనే దానికి ఎన్నో నిదర్శనాలను మనం చూస్తున్నాము. ఈ స్టీల్ ప్లాంట్ కోసం గనులు ఇవ్వడం జరిగింది. మామూలుగా ఈ పాలసీల క్రింద ఒక ఇండస్ట్రీని పెట్టినప్పుడు దానికి రా మెటీరియల్ క్రింద ఈ ఖనిజ సంస్థను ఇచ్చాము. రా మెటీరియల్‌ను తీసుకుని, ప్రొడక్ట్స్ డెవలప్ చేసి, ఇండస్ట్రీని డెవలప్ చేసి, ఆ లోకల్ ఏరియాలలో ఎంప్లాయ్‌మెంట్‌ని జనరేషన్ చేసి, తరువాత ఆ ప్రొడక్ట్స్ వస్తే, ఆ ప్రొడక్ట్స్ ఐరన్ అండ్ స్టీల్ సామాన్యులకు ఉపయోగపడేవిధంగా తక్కువ రేట్లకు ప్రజలకు అందించడం కోసం ఒక ఇండస్ట్రీని పెడతాము. కానీ ఇక్కడ ఏమి జరిగింది? ఎప్పుడైతే ఓబులాపురం మైనింగ్‌కు మైన్ ఇచ్చామో, మైనింగ్ జరిగిన దానిలో 50 శాతం, దానికి కేవలం 5 శాతం జత చేసి, M/s Redfold Enterprises అని వీళ్ళ సంస్థకు సంబంధించిన వాళ్ళకే ఇవ్వడం జరిగింది. ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. దానివలన టోటల్‌గా మైనింగ్ అంతా అక్రమంగా ఎక్స్‌పోర్ట్‌కు వెళ్ళిపోతోంది. ఇండస్ట్రీలో రామెటీరియల్స్ ఇక్కడ ప్రారంభం కాకముందే, అక్కడ ఖచ్చితంగా రెడ్‌ఫోల్డ్ ఎంటర్‌ప్రైజెస్ కేవలం 5 శాతంతోనే అక్రమానికి పాల్పడిందని మనము గ్రహించాలి. గత నాలుగు సంవత్సరాలలో ఈ ఓఎంసీ కానీ, అనంతపూర్ మైనింగ్ కార్పొరేషన్ వాళ్ళ అఫిలియేటెడ్ గానీ, రెడ్‌ఫోల్డ్ ఎంటర్ ప్రైజెస్ వాళ్లు this is also affiliated to Anantapur Mining Corporation మున్నగు డూప్లికేటెడ్ ఆర్గనైజేషన్స్ తయారు చేయడం జరుగుతోంది. ఇటువంటి ఆర్గనైజేషన్స్ గత నాలుగు సంవత్సరాలలో చేసిన ఎగుమతులు, అమ్మకాలు, లావాదేవీలు వీటన్నింటిని పోల్చి చూసి, రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించిన సుంకాలు, రాయితీలతో పోల్చి చూస్తే, ఎంత భారీ కుంభకోణం జరిగిందో ఒక సారి మనందరికీ పూర్తి స్థాయిలో అర్థమవుతుంది. ఎందుకంటే త్రీ మెన్ కమిటీ స్పష్టంగా తన నివేదికలో చెప్పడం జరిగింది. పెద్ద స్థాయిలో ఓఎంసీలో సుంకులమ్మ గుడి అయితేనేమి, జిటిఎస్ స్టేషన్ అయితేనేమి అక్కడ త్రవ్వకాలు జరిగాయి. సరిహద్దులు, స్టేట్ బౌండరీస్‌ను కూడా నాశనం చేసిన విషయం మనకు తెలుసు. శాశ్వతంగా సరిహద్దు నెం.8ను సుమారు towards Hyderabad, 40 Metre towards Karnataka లో మైనింగ్ చేశారు. ఎందుకంటే, కర్ణాటకలో హైగ్రేడ్ మైనింగ్ ఉంది కాబట్టి, అక్కడ కూడా మైనింగ్ చేసి, మన పర్మిట్లతో అది కూడా అమ్ముకోవడం జరిగింది. అలాగే ఓఎంసీకి 25.98 హెక్టార్సు లీజు ఇచ్చారు. అందులో 3,4 హెక్టార్సు ప్రొటెక్టెడ్ ఫారెస్ట్ ఏరియా. వాళ్ళకు ఇచ్చిన మైనింగ్ వచ్చి పర్మిషన్ 698, 699 కంపార్టుమెంట్‌లో ఇస్తే, 695లో త్రవ్వకాలు మొదలుపెట్టారు. ముందు ఇచ్చినవి చేసుకోమంటే, మావి ఎప్పుడైనా చేసుకోవచ్చు ఎందుకంటే ఇవి మా చేతులలోనే ఉండేవి, ముందు బయటవి చేసుకుంటామనే ఉద్దేశ్యంతో ఈ రోజు ఓఎంసీ పాల్పడుతోంది. అలాగే 25.98 హెక్టార్సులో ఇచ్చిన భూములలో దాని ప్రక్కనే సరిహద్దుల్లో బళ్ళారి ఐరన్ ఓర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఉంది, వాళ్ళదానిలో కూడా ఈ

రోజు 7 మీటర్ల వరకూ చొచ్చుకుపోయి, మైనింగ్ చేసి, అక్రమంగా తీసుకుపోయిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే లీజింగ్ ఇచ్చారు, సుప్రీంకోర్టు కూడా 68.95 ఎకరాలు దీనిమీద రీ సర్వే పెడతామంటున్నారు. ఇప్పటికే, సుమారు 20 లక్షల టన్నుల మైనింగ్ జరిగింది. దీంట్లో కర్ణాటకలోని హైగ్రేడ్ ఐరన్ ఓర్‌ను తీసుకుని, మన రాష్ట్రానికి తీసుకురావడానికి మార్గం లేకపోతే, పర్మిషన్ లేకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో రోడ్డు వేసిన ఘనత కూడా దీనికి దక్కింది. దీనిని అరికట్టలేని చేతకాని తనం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలలో ఉన్నదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అంటే ఆ ప్రాంతాలలో ఇంత అన్యాయం జరుగుతున్నా దానిని నివారించలేని పరిస్థితులలో మనం ఎందుకు ఉన్నామో ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఎంతమటుకు అక్కడ అవినీతి అధికారులు ఉన్నారో, ఒకసారి ఆలోచించండి. అనంతపురం మైనింగ్ కార్పొరేషన్ లీజు క్రింద 6.5 ఎకరాలు మైనింగ్ లీజుకు ఇచ్చారు. ఇది కూడా డూప్లికేట్ ఆర్గనేజేషనే. ఇది కూడా ఒక పేరుతో తీసుకుంటే కష్టమని, 10 మంది పేర్లు పెట్టి తీసుకున్నారు. దీంట్లో పర్యావరణ శాఖ, రాష్ట్ర అటవీ శాఖల నుంచి పర్మిషన్లు తీసుకోలేదు. దీన్ని క్లియర్‌గా త్రీ మెన్ కమిటీ నివేదిక ఇచ్చింది. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా సుమారు 12 లక్షల టన్నులు అక్రమంగా తరలించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఓఎంసీది చాలా ఉంది. అటువంటి ఓఎంసీ మీద కేవలం మనం రాయల్టీ ఒక్కటే వేస్తున్నాం, ఎందుకు సాఫ్ట్ కార్నర్ ఉండవలసిన అవసరం వచ్చింది? నిన్ననో, మొన్ననో టన్నుకు రూ.100 చొప్పున వెయ్యాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ముందు పాలసీ పెట్టినప్పుడు ఈ ఆలోచనలు ఉండవా? వీటిమీద కోర్టులో అబ్జక్షన్స్ వేశారు. కానీ టన్నుకు 100 రూపాయల చొప్పున వేసినా కూడా, మనము సంవత్సరానికి సుమారు రూ.900 కోట్లు ఖచ్చితంగా తీసుకునే అవకాశం ఉంది. ప్రతి రోజూ దాదాపు 5,000 లారీలు వెడుతున్నాయి కాబట్టి టన్నుకు నూరు రూపాయలు వేసినా, అక్కడ సుమారుగా 30 టన్నుల లోడుతో లారీలు వెడుతున్నాయి. ఖచ్చితంగా ఒక్కొక్క వాహనానికి రూ. 3,000 చొప్పున అటువంటి 5,000 వాహనాలు ప్రతి రోజూ వెడుతున్నాయి, అంటే సుమారుగా ఒకటిన్నర కోట్ల రూపాయలు వస్తుంది. దగ్గర దగ్గర నెలకి సుమారు 45 కోట్లు x 12 నెలలు వేసుకుంటే మినిమం రూ.540 కోట్లు కేవలం ఓఎంసీ దగ్గర నుండే వస్తుంది. ఇటువంటివి ఎన్ని మైన్స్ ఉన్నాయి? వీటికి పొల్యూషన్ టాక్స్ మనము ఎందుకు వేయలేకపోతున్నాము? ఈ మైనింగ్ వల్ల కేవలం ఈ ఓఎంసీలోనే కాకుండా, సిమెంట్ ఫ్యాక్టరీలు ఇంకా ఇతర చోట్ల కూడా పొల్యూషన్ వస్తోంది. పొల్యూషన్ మిషన్లను పెట్టమంటున్నాము, ఇన్‌స్పెక్షన్‌కు వెళ్ళినప్పుడు పొల్యూషన్‌కి బయ్యర్స్ ఉంటే, మరుసటి రోజుకి పొల్యూషన్ ఉండదు. కడప జిల్లాలోని ఎర్రగుంటలో ఎంతమంది పొల్యూషన్ ద్వారా అనారోగ్యానికి పాల్పడుతున్నారో, మీ అందరికీ తెలిసిన విషయమే. ఆ పొల్యూషన్‌కు టాక్స్ వేసి, సంబంధిత పంచాయితీలకు కానీ, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌కు కాని ఇచ్చి, వాళ్ళ ద్వారా పొల్యూషన్ బయ్యర్స్ తీసుకోవలసిన బాధ్యత కూడా మైనింగ్ పాలసీలో తీసుకువస్తే బాగుంటుందని నా ఆలోచన. అలాగే పొల్యూషన్‌తోపాటు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా ప్రొటెక్షన్ కూడా చాలా ముఖ్యమైనది. అది కూడా నిర్లక్ష్యానికి గురవుతున్నది కాబట్టి దానిని కూడా కాపాడవలసిన అవసరం ఉన్నది. లోకల్ ఏరియా డెవలప్‌మెంట్‌ని కూడా మైనింగ్ మీద ఖచ్చితంగా చేయించవలసిన అవసరం ఉన్నది. ఇంత ఆదాయాలు వస్తున్నప్పుడు, ఆ ఊరికి సంబంధించి పాఠశాలలు ఏర్పాటు చేయడం, ఆసుపత్రులు నిర్మించడం, ఆ ప్రాంతంలోని ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వడం కాని చేయడం లేదు. అంతేకాక ఆ ఊళ్ళల్లో రోడ్లను కూడా వేయడం లేదు. ఎంత దౌర్భాగ్య పరిస్థితి అంటే, రోడ్లు బావుండక, కడప జిల్లాలోనే 24 మంది చనిపోయే పరిస్థితి వచ్చింది. ఈ 440 KM from OMC to Nellore బోర్డర్ వరకు వెడితే, మన రాష్ట్రంలో 440 కి.మీ. వెడుతుంది. ఎంత రోడ్లు డామేజ్ అయినా తిరిగి వీటికోసమే తిరిగి రూ.3, 4,000 కోట్లు ఈ రోడ్ల మీద ఖర్చు పెట్టవలసి వస్తుంది. వీళ్ళ బెనిఫిట్ కోసం అనంతపురం జిల్లాలో ఒక రోడ్డు దగ్గర కొండ మిట్ట ఉంటే, లారీలు వెళ్లే పరిస్థితి లేదని వాళ్లు కంప్లైంట్ చేస్తే, ఆ కొండను కొట్టి వాళ్ళ కోసం రాజ

మార్గం ఏర్పరచిన పరిస్థితికి ప్రభుత్వం రావడం సిగ్గు చేటని మాత్రం మీకు తెలియజేసుకుంటున్నాను. సభలో పెద్దలు అందరూ ఉన్నారు కావున, ఇటువంటి దానిని తిరిగి జాతీయ సంపదను నేషనలైజ్ చేసి, తిరిగి పబ్లిక్ సెక్టార్‌లోకి తీసుకువస్తే, అది రైల్వేలు, పోస్టల్ ఆరోగ్యం, విద్య మొదలైన సర్వీసులు ఏదైనా ఇవన్నీ చాలా అవసరం. అలాగే మైనింగ్ పాలసీని కూడా నేషనలైజ్ చేసుకుంటే, పబ్లిక్ సెక్టార్‌లోకి తీసుకుని వస్తే, ఎంతోమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ జాతీయ సంపదను సక్రమంగా ఉపయోగించుకుంటే, ప్రజా జీవన పరిణామాలు పూర్తి స్థాయిలో పెరుగుతాయని మీకు తెలియజేసుకుంటున్నాను. ఓఎంసి మైనింగు తరువాత బయ్యారం. ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో సెంట్రల్ గవర్నమెంట్ ఆంధ్రప్రదేశ్ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఆ మైనింగ్‌ని కేటాయించలేదనే మాట మీ అందరికీ తెలిసిన విషయం. అయినప్పటికీ కూడా 2009, ఫిబ్రవరి 24న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.69ని పాస్ చేసి, ఏపిఎండిసికి ఈ బయ్యారం మైన్స్‌ని ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తక్షణమే రక్షణ స్టీల్స్, ఇది కూడా రాజకీయ నాయకులదే. ఈ రక్షణ స్టీల్స్ ఏపిఎండిసితో ఒప్పందం కుదుర్చుకున్నారు. అది గిరిజన ప్రాంతం. అక్కడ న్యాయంగా అయితే దానికి గిరిజనులు అప్లై చేసుకున్నారు.

మ. 1.30

గవర్నమెంట్ జివో 149 ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు ఇచ్చిన జివో. సుమారు 14 మంది అప్లయి చేశారు. 25 పైసల వడ్డీతో రూ. 5 కోట్ల రూపాయలు అన్‌కండిషనల్‌గా ఇవ్వాలని ప్రభుత్వం ఈ జివో ద్వారా చెబుతున్నది . అయినా కూడా, 14 మంది గిరిజనులు అప్లయి చేసివుంటే కూడా ఈ రక్షణ స్టీల్స్‌కు ఇచ్చారు . వారికి ఇవ్వాల్సిన అవసరం ఏముంది? ఆ వెంటనే రక్షణ స్టీల్స్ వారు ఆమోద గ్రూప్‌వారితో టైఅప్ అయ్యారు . బయ్యారం మైన్స్ నుండి తీసుకుని వచ్చి జగ్గయ్యపేటలోని ఆమోద గ్రూప్ స్టీల్స్‌కు రోజూ సరఫరా చేస్తున్నారు. అక్కడ కూడా దుర్వినియోగం జరుగుతున్నది . క్యాపిటివ్ ఇండస్ట్రీస్ పెడతామని చెప్పడం, తీసుకుని వచ్చి దీనిని ఇంకొకచోట అమ్ముకోవడం తప్పితే వేరే జరగడంలేదనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. చీమకుర్తి, గెలాక్సీ మైన్స్ గ్రానైట్స్ మైన్స్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాతి చెందిన మైన్స్ , పశువుల క్షేత్రంల్యాండ్స్‌ను ఇక్కడ తీసుకున్నారు . ఇది తెలుగుదేశం కాలంలో కూడా చూస్తే గ్లోబల్ టెండర్లు పిలిచారు. ఇప్పుడూ జరిగాయి, అప్పుడూ జరిగాయి, కాదని అనడంలేదు. అయితే తెలుగుదేశం పీరియడ్‌లో రూ. 44,500 ఒక క్యూబిక్‌మీటరుకు చార్జ్‌చేస్తే , తెలుగుదేశం ప్రభుత్వం అని కాదు, ఇంకొక ప్రభుత్వం అని కాదు, ఒక ప్రభుత్వం రూ. 44,500 క్యూబిక్‌మీటరుకు చార్జిచేసిన తరువాత ఈరోజు వచ్చిన ప్రభుత్వం అదే మైన్స్‌ను మిడ్‌వెస్ట్ కంపెనీ రాఘవ రెడ్డిగారికి ఇస్తూ, రూ. 4,500 క్యూబిక్‌మీటరుకు చార్జిచేశారు . దీనివలన ఒక క్యూబిక్‌మీటరుకు రూ. 40 వేలు ప్రభుత్వానికి లాస్ వస్తున్నది . ఈవిధంగా చరిత్రలో ఎక్కడా జరగలేదు . క్యూబిక్‌మీటరుకు రూ. 40 వేలు దోచుకోమని రాఘవరెడ్డిగారికి లైసెన్సు ఇచ్చారు . ఆయనను తెలుగుదేశం పీరియడ్‌లో బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు . అటువంటి వ్యక్తికి చీమకుర్తిలో 80 ఎకరాలు అనవసరంగా అన్యాక్రాంతంగా, ఇతరులను టెండరుకు రానివ్వకుండా వచ్చిన టెండర్లను కూడా – నేను వేరే వ్యక్తులతో పోల్చడంలేదు . ఇది అన్యాయమనే మాట చెబుతున్నాను . ఇంకొకరెవరో చేశారనే పాయింట్ కాదు . వాళ్లు చేశారు, మేము చేస్తామనే డిస్కషన్ చేయడంలేదు. 40 వేల రూపాయలు ఒక క్యూబిక్‌మీటరుకు పోయినపుడు ఎన్ని లక్షల క్యూబిక్‌మీటర్లు పోయే పరిస్థితి ఉందో, ఎంత దుర్వినియోగం జరిగిందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. వాళ్లకు "Process to refine and export" కోసం ఇచ్చారు . దీనికోసం కట్టింగ్ మిషన్స్, గ్యాంగ్‌సా యూనిట్లు ఎంతో అవసరం . అవి లేవు . ఎవరన్నా

పోతే రాఘవరెడ్డిగారు ఏమంటారు ? ఎవరన్నా మైనింగ్ చేస్తారా ? సబ్ లీజుకు ఇస్తాను, నాకు ఇంత ఇచ్చి చేసుకోండి అనే పరిస్థితి ఉంది . ఒకసారి ఆలోచన చేయాలి . మళ్లీ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ తగ్గింది, డబ్బులు తగ్గుతున్నాయని గవర్నమెంట్ 40 శాతం సబ్సిడీ ఇస్తారు. కొన్ని వేల కోట్లు రూ.లు దోచుకునే ప్రక్రియ కనిపిస్తోంది. బాక్సైట్ విషయం చూస్తే, వైజాగ్‌లో ఎపిఎండిసి వాళ్లు ఓపెన్ టెండర్లు పిలిచారు. జిందాల్ సౌత్ వెస్ట్ హోల్డింగ్స్ లిమిటెడ్ వారితో ఓపెన్ టెండర్లు లేకుండా 2005 లో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఓపెన్ టెండర్లు పిలిచి ఉంటే రాష్ట్రప్రభుత్వానికి గణనీయంగా లాభం జరిగి ఉండేది . ఏమి కండిషన్స్ పెట్టుకున్నారో కాని, జిందాల్ వాళ్లకు ఇచ్చారు, అలాగే జిందాల్‌తో పాటు మూడు వేల మంది గిరిజనుల భూమి అక్కడ దుబాయి కంపెనీ ఒకటుంది, అది అల్‌ఖైమా అట. వాళ్లు ఆల్‌ఖైమా చేయడానికి వచ్చారో ఎందుకు వచ్చారో తెలియదు గానీ గిరిజనులకు చెందిన మూడు వేల ఎకరాలను వాళ్లకు ఇవ్వడం జరిగింది. పక్కనే ఉన్న విశాఖస్టీల్స్ (పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైస్) లో ఎంతోమంది ఉద్యోగాలు చేసుకుంటుంటే, ఐరన్ ఓర్ వాళ్లకు ఇవ్వమంటే, ఇవ్వలేదుగానీ, దుబాయి కంపెనీకి, జిందాల్ కంపెనీకి బలవంతంగా టెండర్లు లేకుండా ఇవ్వాల్సిన దుస్థితికి ఈ ప్రభుత్వ విధానం ఎందుకు పోతుందో ఒకసారి పెద్దలంతా ఆలోచన చేయాలని మాత్రమే మనవి చేసుకుంటున్నాను. మొన్న సింగరేణి కాలరీస్ విషయం చూశాము. రోశయ్యగారు తొందరపడి ఖమ్మంజిల్లాకు సింగరేణి కాలరీస్‌ను ఇవ్వడం జరిగింది. ఆయనకుధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇదికూడా అన్యాక్రాంతం, ప్రైవేటైజేషన్ అయ్యే పరిస్థితి వచ్చింది. సుమారు 14, 15 వేల కోట్లు సంవత్సరానికి పోయే పరిస్థితి ఉంటే ఆయన అడ్డుపడి సింగరేణి కాలరీస్‌ను పబ్లిక్ సెక్టారుకు అప్పగించినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు, ఎంతో పకడ్బందీగా రూపకల్పన జరిగినదానికి సంబంధించి తెలంగాణాలో అందరికీ తెలుసు. దీనికి మైన్స్ ఇవ్వడంవలన ఇంకా అది అభివృద్ధి చెందుతుంది ఇంకా కొంతమందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. మంచి పనికి తొందరపడ్డారు దానివలన మేలుచేశారు, ఆలస్యం చేసి ఇంటే టెండరుకు పోయేది అనేమాట తెలియజేస్తున్నాను . పెద్దలను కించపరచాలని కాదు . యాక్షన్‌లో తొందరపడి రాష్ట్రానికి మేలుచేశారని తెలియజేస్తున్నాను . ఇవన్నీ పెద్దలు దోచుకుంటుంటే, మాకెక్కడ దోచుకునేదానికి అవకాశం ఉండదో అనిచెప్పి చిన్న లెవెల్ నాయకులు, కార్యకర్తలు అడుగుతుంటే శ్యాండ్ పాలసీ చేశారు . మీరు క్రింద లెవెల్లో దోచుకోండి, మేము పై లెవెల్లో దోచుకుంటాము అనేవిధంగా శ్యాండ్‌పాలసీ ఉంది. శాండ్ అనేది ప్రజలకు ఎన్నిరకాలుగా ఉపయోగపడుతుందనే విషయం మీ అందరికీ తెలుసు. శాండ్ పాలసీలో ఒక సిస్టం లేదు. ఏ గ్రామంలో చూచినా పంచాయితీ ప్రెసిడెంట్ ఆయనకు కెపాసిటీ ఉంటే చేసుకుంటున్నారు. ఎవరి బిడ్స్ ఎక్కడున్నా గానీ, ఎవరు దౌర్జన్యం చేస్తే వారే దోచుకుంటున్నారు . ఒక పద్ధతి లేదు . ఒక లెవెల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్, లేక రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్స్‌ను పెట్టి చేస్తే తప్ప శాండ్ మిగలకుండా పోతుంది, భావితరాలకు శాండ్ అనేది ఒక వింత వస్తువుగా కనపడే పరిస్థితి రావచ్చని తెలియజేస్తున్నాను. సిమెంట్ ఫ్యాక్టరీలకు లైమ్‌స్టోన్ రామెటీరియల్ ఇవ్వాలనేది మంచి పద్ధతే . ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కు రా మెటీరియల్ అవసరం . ఈరోజు కర్నూలు జిల్లాకు సంబంధించి క్వశ్చన్ కూడా అడిగారు, ఎడ్జర్నమెంట్ మోషన్ కూడా ఇవ్వడం జరిగింది . కర్నూలు జిల్లాలో 11,089 ఎకరాల భూమిని ఎందుకు కేటాయించవలసి వచ్చిందో ఒకసారి ఆలోచించండి . 462 ఎకరాలు పట్టాభూమి రైతులవి . గవర్నమెంట్‌ది కాదు . వారికి కనీసం సమాచారం లేదు యాక్ట్‌లో లూప్‌హోల్స్ ఉండవచ్చు . వారితో మాట్లాడి ఒప్పించుకోవలసిన అవసరం ఉంది . అది చేయకుండా పూర్తిస్థాయిలో ఇచ్చారు . 2004 లో మైనింగ్ కోసం విజయలక్ష్మీ ఇండస్ట్రీస్ పెట్టడం జరిగింది . 2005 లో రిజిస్ట్రేషన్ అయింది .

(సర్వశ్రీ పాటూరి సుధాకర రెడ్డి తదితరుల నుండి అభ్యంతరం )

This debate relates to mining policy of the Government with special reference to Bayyaram and Obulapuram Mining Corporation Limited. బయ్యారం, ఓఎంసి గురించి మాట్లాడాలి కానీ మిగతావి మాట్లాడకూడదని లేదు .

MR. CHAIRMAN: Please take your seat. It is for the Government to respond.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అవి జరుగుతున్నాయి . ఈ రోజు జరిగిన పరిస్థితులు కూడా తెలియజేయాల్సిన బాధ్యత ఉంది కాబట్టి చెబుతున్నాను . ఇది 2005 లో రిజిస్టరయింది . 2004 లో మైనింగ్ లీజుకు ఇచ్చిన తరువాత 2008 వరకు కనీసం దరిదాపులలోకి వెళ్లలేని పరిస్థితి ఉండేది . వాళ్లు ఫాం చేసి 1996 లో రిజిస్ట్రార్ ఆఫ్ ఇండస్ట్రీస్ దగ్గర దీనిని రిజిస్టర్ చేశారు . గవర్నమెంట్ 2004 లో వచ్చిన తరువాత మాత్రమే దీనిని 2005 లో రిజిస్టర్ చేసుకోవడం జరిగింది . ఇప్పుడు కూడా పెన్నా ఇండస్ట్రీ అనే మరొక సంస్థతో టై అప్ చేసుకున్నామని చెబుతున్నారు . అక్కడ సుమారు 462 మంది పట్టాభూములున్న రైతులకు పూర్తిస్థాయిలో అన్యాయం జరుగుతున్నది . వాళ్లు కనీసం బ్యాంకులకు వెళ్లి లోను పెట్టుకుందామని అనుకుంటే, మీ భూములు మీవి కావు, వేరేవారికి రిజిస్టర్ కాబడి వున్నాయని రైతులను వాపసు పంపారు . ఒరిజినల్ డాక్యుమెంట్స్ లేవు, వ్యవసాయం చేసుకోడానికి గవర్నమెంట్ ఏమన్నా రాయితీలు ఇస్తే అవికూడా పొందలేని పరిస్థితి ఉంది . వీరందరి భూములు అన్యాక్రాంతమైన పరిస్థితిపైన ఖచ్చితంగా హౌస్‌కమిటీ వేయాలి . చీమకుర్తిపైన గాని, దీనిపైన గానీ హౌస్‌కమిటీ ఖచ్చితంగా వేస్తే తప్ప న్యాయం జరుగదు. కొన్ని లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నది . ఓఎంసి పైన సుప్రీంకోర్టు డెసిషన్ ఉంది, చీమకుర్తిపైన కూడా తప్పకుండా ఆలోచించండి . లీజు మహరాజులను కూడా ఇప్పుడు కనుక ఆపకపోతే ప్రివెన్షన్ ఈజ్ బెట్టర్ ద్యాన్ క్యూర్ అని ఇపుడు ఆపకపోతే తరువాత అసాధ్యమవుతుంది . మైనింగ్ పాలసీ వలన రిసోర్సెస్ మొబిలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు . మన రాష్ట్రంలో ఇది ప్రస్తుతం బడ్జెట్ మొబిలైజేషన్‌కు చాలా అవసరం. ఈ మొబిలైజేషన్ రూ. 10 వేల కోట్లు రూ. 12 వేల కోట్లు కాకుండా దీనిమీద కూడా ఆలోచన పెట్టి చేయాలని మంత్రివర్యులంతా ఉన్నారు . సంతోషం, కానీ ఈ ఇన్‌కం జనరేటింగ్ స్కీములు చేసే ముందర ఏ పాలసీ పెడితే బాగుంటుందనే దానిపై కొన్ని సజెషన్స్ ఇవ్వదలచుకున్నాను . లీజు ప్రాంతాలలో సరిహద్దులు సరిగా గుర్తించాలి . మార్కెంగ్ సిమెంట్ పిల్లర్స్‌తో ఇవ్వకపోతే ఎవరి మైన్‌లో ఎవరు దోచుకుంటున్నారో, ఏ రాష్ట్రం నుండి ఎవరు తీసుకుంటున్నారో తెలియని పరిస్థితి ఉంది. మైనింగ్ ఉమ్మడి సరిహద్దు, గనుల విధానాన్ని సమీక్షించుకోవలసిన అవసరం ఉంది. ఉమ్మడిపాలసీ చాలా సమస్యాత్మకంగా ఉంది కాబట్టి పరిశీలించాలి . అక్రమ తరలింపులు జరిగేప్పుడు రాయల్టీ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు జరపడంలేదు, వారికి పవర్స్ ఇవ్వాలి . గనుల శాఖ ఇచ్చే పర్మిట్లు కూడా తప్పకుండా చేయడంలేదు . ఒక పర్మిట్ మీద నాలుగుసార్లు బండ్లు పోతున్నాయి . ఒక ఇండస్ట్రీ పేరుమీద మరొక ఇండస్ట్రీ దోచుకునే పరిస్థితి వస్తుంది . ఈ మైనింగ్ పాలసీ క్రింద డైరెక్టరు గాని, ఎండి గానీ ప్రమోటి క్రింద వచ్చినవ్యక్తులు ఉన్నారు . ఇన్ని వేల కోట్లు ఆదాయం వచ్చే సంస్థలలో కేడర్ బేస్డ్ ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను పెట్టే అవకాశం ఎందుకు లేదు అనేది ఆలోచించాలి. క్యాడర్ బేస్డ్ టాప్ ఆఫీసర్స్ వచ్చినపుడు అవినీతిని అరికట్టేదానికి అవకాశం ఉంటుంది. క్రింద లెవెల్లో దోచుకోకుండా

విధివిధానాలకు రూపకల్పన చేసినవాళ్లం అవుతామని తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

మ.1.40

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సర్, వారు బ్రాహ్మణి స్టీల్స్ గురించి చెప్పారు కాబట్టి నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. బ్రాహ్మణి స్టీల్స్ అంశం ప్రస్తావనకు వచ్చినపుడు అసెంబ్లీలో కూడా నేను ఆన్సర్ చేసాను. దానికి సంబంధించి ఒక్క మాట చెప్పాలని నా ఆలోచన. బ్రాహ్మణి స్టీల్స్‌ను వారి మైన్స్‌కు దగ్గరగా పెట్టుకోవాలని ఆ ఇండస్ట్రియలిస్టులు చేసిన ఆలోచన. కావచ్చు. ఇప్పుడు తెలుగుదేశం వారు ఎవరో ఒకరిని టార్గెట్ చేసి మాట్లాడినట్లుగానే మాట్లాడాలంటే నేను వంద చెబుతాను. నేను కనుక అట్లా మాట్లాడితే ఇప్పుడు మాట్లాడినాయన హౌజ్‌లో లేకుండా వెళ్లిపోయే పరిస్థితి వస్తుంది. అది కాదు.

బ్రాహ్మణి స్టీల్స్‌ను అనంతపురం జిల్లాలోనే పెట్టాలని ఆయన ఆలోచన. అట్లా పెడితే, ఆయన మైన్స్‌కు 50 కిలోమీటర్ల దూరం వుంటుంది. కాని వెనుకబడిన కడప జిల్లాకు ఆ పరిశ్రమను తీసుకురావాలనే ఉద్దేశ్యంతో దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు అతనిని ఆ ఇండస్ట్రీ కడప జిల్లాలో ఏర్పాటు చేసేందుకు కన్విన్స్ చేయడం జరిగింది. నాకు తెలిసినంత వరకూ, నేను స్టడీ చేసి రెవ్యూ చేసిన మేరకు ఏ ఇండస్ట్రియలిస్టూ కూడా అంత రిస్కు తీసుకుని పరిస్థితి లేదు. ఎందుకంటే, ఒక మెట్రిక్ టన్ను స్టీలు తయారు చేయాలంటే, 1.6 మె.ట. రామెటీరియల్ అతను ట్రాన్స్‌పోర్టు చేసుకోవాలి.

అందువల్ల అది ఖర్చుతో కూడుకున్నది. 50 కి.మీ. దూరంలో పెట్టాలనుకున్న పరిశ్రమను, డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మీద వున్న గౌరవంతో, all the way he has come from 350 k.ms. distance to establish the unit. రూ.4700 కోట్ల పెట్టుబడి పెట్టి, 1.10 లక్షల మందికి ఎంప్లాయ్‌మెంట్ కల్పించే పరిశ్రమను అక్కడ స్థాపించేందుకు నిర్ణయించడం జరిగింది. సర్, మనకందరికీ తెలుసు. విశాఖ స్టీల్స్ గురించి 27 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. "విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు" అని బాగా యాజిటేట్ చేయడం జరిగింది, నేను ఆ రోజులలో ఎన్ఎస్‌యుఐ లో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేసాను. డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మీద వున్న గౌరవం తోనే ఆయన 350 కిమీ దూరం ట్రాన్స్‌పోర్టు ఖర్చును భరించేందుకు సిద్ధపడ్డాడు. వెనుకబడిన కడప జిల్లాలో పరిశ్రమను పెట్టేందుకు ముందుకు వచ్చాడు.

ఇప్పుడు అతను ఇచ్చిన క్యాప్టివ్ మైన్స్ 80 మెట్రిక్ టన్నులు మాత్రమే. అయితే అతను ఫ్యాక్టరీని నడపాలంటే, 800 మెట్రిక్ టన్నుల రామెటీరియల్ తీసుకురావాలి. కాని అతను డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మీద గౌరవంతో వెనుకబడ్డ, ఫ్యాక్షన్ జిల్లాగా పేరున్న కడప జిల్లాలో ఫ్యాక్టరీని పెట్టేందుకు ముందుకు వస్తూంటే, లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించే అవకాశాలను సైంధవుడిలాగ అడ్డుపడి, ఆ ఇండస్ట్రీని ఆపడానికి చేసే ప్రయత్నం చాలా దుర్మార్గం .

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

I am concerned for the industries only. వెనుకబడిన కడప జిల్లాలో 1.10 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించే ఫ్యాక్టరీని స్థాపిస్తామంటే, ఈ రకంగా ఒక వ్యక్తిని టార్గెట్ చేసి, అతను పారిపోయేటట్లు చేయడం చాలా దారుణం, ......

( తిరిగి అంతరాయం )

ఆయన చీమకుర్తి మైన్స్ గురించి చెప్పారు. చీమకుర్తి మైన్స్‌ను 1997లో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఎన్ఎండిసి తీసుకుంటే, మళ్లీ దానిని ప్రైవెటైజ్ చేసారు.

( తిరిగి అంతరాయం )

ఎన్ని కోట్ల రూపాయలు లంచం తీసుకోకపోతే ఆయన ప్రైవెటైజ్ చేసారో చెప్పమనండి. ఎన్ఎండిసికి ఇచ్చిన మైన్స్‌ను ఎన్ని కోట్ల రూపాయలు లంచం తీసుకోకపోతే దానిని ప్రైవెటైజ్ చేసారో చెప్పమనండి.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

ఊరికే నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడ కూడదు. మైన్స్ గురించి చంద్రబాబు నాయుడు గారు చేసిన దుర్మార్గాల గురించి మాట్లాడినట్లయితే వారు హౌజ్ లోంచి పారిపోవాలి.

( తిరిగి అంతరాయం )

నేను మైనింగ్ పాలసీ గురించి మాట్లాడడం లేదు. చీమకుర్తి మైన్స్‌ను ఎన్ఎండిసి నుంచి తీసుకుని ఎందుకు ప్రైవెటైజ్ చేసారు చంద్రబాబు నాయుడు గారు ? ఒక వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందుతూ వుంటే, ఆ ప్రాంతంలో వున్న నిరుద్యోగులైన యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తూ వుంటే, ఆ ఇండస్ట్రియలిస్టును ఈ రకంగా హర్రాస్ చేసి, పారిపోయేటట్లు చేసి, ఆ ప్రాంత ప్రజలకు మీరు ద్రోహం చేస్తున్నారు.

( తిరిగి అంతరాయం )

నేను కడప జిల్లా వారిని అడుగుతున్నాను. వెనుకబడిన కడప జిల్లా అభివృద్ధికి మీరు ఉద్యమాలు చేయాలి. అట్లా కాకుండా మీరు చెపుతున్న అభూత కల్పనలు, చెప్పే అబద్ధాల వల్ల ఈ రాష్ట్రానికి, మరీ ముఖ్యంగా కడప జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాకుండా చేయడం దురదృష్టకరం, చాలా దుర్మార్గం .

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, మైనింగ్ పాలసీ మీద నోటీసు ఇచ్చింది మేము. చాలా రోజుల నుంచి పెండింగులో వుండి ఈ రోజు చర్చకు వచ్చింది. మీ విజ్ఞతను క్వశ్చన్ చేసే వారం కాదు. కన్నా లక్ష్మీనారాయణ గారు ఇంటర్‌ఫియర్ కాదలచుకుని, ఆయన ఇంటర్‌ఫియర్ అయినా మాకు అభ్యంతరం లేదు. But the way the discussion is going on, I totally take objection to it. I do not want to accept this. మీ ద్వారా నేను మనవి చేయదలచుకున్నాను. వారు పర్మిషన్ తిసుకుని ఇంటర్‌ఫియర్ అయితే, మీరు పర్మిషన్ ఇచ్చిన తరువాత, I do not question this. జరిగిన డిస్కషన్‌కు, పరిశ్రమకు సంబంధం లేదు. ఆ రకమైన యాస్పర్షన్స్ ను ఎవరూ చేయలేదు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

అయినా, ఇంతకు ముందయితే ఇక్కడ ఇంత గట్టిగా డిస్కస్ చేసే వారం కాదు. ఈ ఐరన్ ఓర్‌లో వెనుకబడ్డ వారు ఇంతకు ముందు ఎవరూ బాగు పడలేదు. నాకు తెలిసినంత వరకు బయ్యారం గురించి ఓబుళాపురం గురించి పెట్టాలంటే ఇది కూడా పెట్టాలని చెప్పాము.

నాకు బయ్యారం గురించి తెలుసు, ఏదో రాళ్లు బరువుగా వున్నాయి, తీసుకెళదాము అనుకుంటే, తీసుకున్న వాళ్లు తమ ఆస్తులను అమ్ముకున్నారు. మేము చూడడానికి వెళితే ఆ గుట్ట మీద ఆయన కట్టిన గ్లాస్ హౌజ్ కనిపించింది. 30 సంవత్సరాల క్రితం అది. Now, the iron ore has become gold. ఎక్కడ ఫ్యాక్టరీ పెట్టారండీ ?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఇప్పుడు గ్యాస్ ఎక్స్‌ప్లోరేషన్‌ను రిలయన్స్‌కు ఇచ్చారు. ఆ రోజున కూడా ఓఎన్‌జిసి ప్రభుత్వరంగ సంస్థ కాబట్టి ఇచ్చి వుండవచ్చును కదా. ఆ రోజున కూడా గ్యాస్‌కు డిమాండ్ వుంది. ఇప్పుడు ఐరన్ ఓర్‌కు అదృష్టం బాగుండి కొద్దోగొప్పో మార్కెట్ వచ్చింది కాబట్టి ఇంత డిస్కషన్ జరుగుతోంది. ఒకప్పుడు ఓబుళాపురం మైన్స్‌ను చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిందే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కాదు. రూ.10000 కోట్ల ప్రాజక్టును రిలయన్స్ వారికి ఇచ్చాము. వెనుకకు తీసుకుంటామా ? జాతీయ సంపద కదా! డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరువాత బిడ్స్ పెడితే, 5 బిడ్స్ వచ్చాయి. ఆ రోజున మేము ఓఎన్‌జిసికి ఇచ్చి వుండవచ్చు కదా! ఈ రోజున జాతీయ సంపద క దా అని వెనుకకు తీసుకుంటామా ?

(తెలుగుదేశ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN: We will continue the discussion tomorrow. Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 1.49 p.m., to meet again at 10.00 a.m., on Friday the 26th March, 2010)